ఓం

పరబ్రహ్మణేనమః

రామరాయవిలాసము.

ఇది

శ్రీ పీఠికాపుర సంస్థానాస్థానకవీశ్వరులుగా నుండి

కీర్తిశేషులైన

బ్రహ్మశ్రీ

దేవులపల్లి సుబ్బరాయశాస్త్రులవారిచే

రచియింపఁబడినది.



కాకినాడ:

సుజనరంజనీముద్రాక్షరశాలయందుముద్రితము.

1911.



శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

రామరాయవిలాసము.

ప్రథమాశ్వాసము.



వైదేహివివాహవేళ రమణాం • ఘ్రిద్వంద్వ విన్య
స్తముల్ । గా వేగం దలఁబ్రాలు నించి త్రిప
వి • క్షల్యంచి ముత్తెమ్ములు। న్భావింపన్ మణులౌ
ట నేమగునో య • న్భ్రాంతిన్ విలోకింప న। ద్దే
వింగన్గొని నవ్వు రామవిభుఁ డా • స్థిం బ్రోచు
సూర్యప్రభున్॥

రాత్రిందినైకస్సు • రణము చేగణుతింపఁ
దనరియు పంకజా • తప్రశస్తిఁ
గాంచి నిష్కంటక • కాండమై యమఘపా
థారవిఖ్యాతిచే • తను దనర్చి
శతసహస్రాయుత • సంఖ్యాకపత్రసం
గతమై సదామోద • కలనఁ జేర్చి

రాజసమాదర • ప్రాజ్యమై విలసిల్లు
నిల్లుగద్దెనటంచు • నెలమిఁ బొంది
ప్రకట రావు వేంక • టకుమార మహీపతి
సూర్యారాయవిభుని • శుభవిభాస
మానతరవిభాస • మానసద్మ చ్ఛద్మ
పద్మమున వసించుఁ • బద్మ యెపుడు. 2

సీ. చిన్ని జాబిలితోడఁ • జెలఁగి ముచ్చటలాడు
నెన్నొసల్ గల ముద్దుఁ • జిన్నవాని
గండుఁదుమ్మెదలతోఁ • గడఁగి ముచ్చటలాడు
కురులు గల్గిన లేఁత • కొమరువాని
నేనుంగుగున్నతో • నెదిరి కయ్యములాడు
బింకంబు గల యట్టి • పిల్లవాని
సింగంపుఁగొదమతోఁ • జెలరేఁగి చెరలాడు
బీరంబు గలయట్టి • పిన్నవాని

రావుకొలమను బనఁటి నీ • ర్వామినుండు
తొగలయొకిమీనిఁ గబ్బంపు • మగువజేని
నడుగు టడిదంపుఁ బులుఁగురా • యరిది మేని
వేల్పు గావుతఁ గొదలేని • పెరిమెఁ బూని.

మ. సుకరప్రక్రియ నిష్కళంకరుచిచే • శోభిల్లు సచ్చంద్రికా
మకరందంబు చకోరభృంగములు పే్ర • మంగ్రోల నాకింతవా
డక చెన్నొందు సుమంబు నాదలను వే • డ్కం దాల్చుశర్వాణిరా
జకుమారాగ్రణిఁబ్రోచుఁగావుతఁగళా • సంపూర్తి సంధిల్లుచున్.

ఉ. నాలుగుపాయముల్గఱచి • నాల్గుతెఱంగుల సేన గొల్వఁగా
నాలుగుదిక్కులుం గెలిచి • నాల్గుపుమర్థము లుల్లసిల్లఁగా
నాలుఁగుమారులుం జిరత • రాయువు శ్రీయును గల్గునంచుఁ దా
నాలుగువాల సూర్యనర • నాథున కీవుత బ్రహ్మ దీవనల్. 5

సీ. వ్రాయనేరనినాఁడె • వ్రాసి యిచ్చెనుగదా
శాసనంబులు బ్రహ్మ • శాసనముగఁ
జదువనేరనినాఁడె • చదివి చెప్పెనుగదా
పాఠ్యముల్ గంఠస్థ • పాఠములుగ
నెఱుక చాలనినాఁడె • యెఱుఁగఁజేసెనుగదా
భావివృత్తముల న • బ్రంబు గాఁగఁ
జూపు విప్పనినాఁడె • చూచి చెప్పెనుగదా
భృత్యనైజము దివ్య • దృష్టి గాఁగ
ననుచు నెద మెచ్చి ముద మిచ్చి • ఘనత హెచ్చి
మనుచుఁ జేఁదోడు వాఁదోడు • మనసుఁ దోడుఁ
గనుల దోడును నై వాణి • కరుణ శ్రీకు
మారమహీపతి సూర్యరా • ణ్మనుజవిభుని. 6

చ. సతియును రాజపౌత్రిగని • సంతసిలన్ వెనకయ్య యయ్యు నే
యతులితుఁ డాదిపూజ్యత సు • భాగ్యత సాధుగణాధిపత్య ము
ప్రతిహతిఁ బూనె నట్టి కరి వ • క్త్రుఁడు ప్రోవుతఁ గార్యసిద్ధి స
మ్మతి నిడి రావువేంకట కు • మారమహీపతి సూర్యరాయనిన్. 7

ఉ. భావుకలీల రాజ్యపద • వర్తులు సుస్థిరకీర్తు లౌచు సు
గ్రీవవిభీషణు ల్గనిరి • శ్రీరఘురాముని ప్రాపువందు సం

భావనఁజేయ నట్టి హను • మంతుఁ డనంతజయంబుఁ గూర్చుచుం
బావనమూర్తిఁ బౌత్రుఁ డగు • మార మహీపతి సూర్యరాయనిన్.

సీ. ఎవ్వాని కావ్యంబు • లెఱిఁగించుఁ దొలుదొల్త
రామకథాభివ • ర్ణననిరూఢి
నెవ్వాని కవిత సం • భావింపఁగా నొప్పుఁ
గౌరవాంచితకథా • కథనపటిమ
నెవ్వాని కవనంబు • లేర్పరింపఁగ నొప్పు
సంభావితకుమార • సంభవమున
నెవని కవిత్వంబు • వివరింపఁగా నొప్పుఁ
బద్మనాయకనుతి • ప్రక్రమమున
నట్టి మహనీయులఁ దలంతు • నస్మదీయ
కృతియుఁ దత్కృతులట్ల స • త్కృతి వహింప
భక్తి వల్మీకభవ సత్య • వత్యపత్య
కాళిదాస మయూర స • త్కవుల మదిని. 9

చ. గురురుచిమూఁడుమూర్తులును • గూడి త్రయీమయమూర్తిఁ దోఁచిన
ట్లరుదుగ మువ్వురుం గలసి • యంచిత పంచమవేదభారత
స్ఫురణముఁ జూపినట్టి పరి • శుద్ధుల నెన్నెద నన్నయార్య భా
స్వరమతి నెఱ్ఱప్రెగ్గడను • జక్కఁగఁ దిక్కనసోమయాజినిన్.

మ. విలసన్మార్దవ కాంచనాంచలవిభా • విస్ఫారచీనాంబరా
వళిఁ గర్పూరపుఁబలుకు లుంచుగతిశుం • భద్దివ్యమత్కావ్యముం
దలఘు శ్రీనిధి రావు సూర్యవిభు నా • మాంకంబు సంధింప నె
ట్లలరుం గీటములట్లు దుర్మతులు రం • ధ్రాన్వేషముం జేయుఁగన్.

క. అని యిష్టదేవతావం
దన సుకవిజనాభినంద • న కుకవివరివ
ర్జన కుమతి నిరాకృతి గుం
భనముం బొనరించి యొక్క • వరకావ్యంబున్. 12

క. వచియించునప్పు డెల్లెడ
రుచియించునఁ బొడను రసముఁ • గ్రోలినగతిఁ జా
లిచి యించుక కాకుండఁగ
రచియించుట కింపుఁ బెంపు • రసిా వహియింపన్. 13

ఉ. ఉరుతరభక్తి నెంఁ దులసి • యున్మణులు న్విరులుం బొరింబొరిన్
సరములు గూర్చి వేల్పులకొ • సంగఁ బొసంగ నెసంగినట్లు సు
స్థిరముగ సంస్కృతాంధ్రపర • దేశ్యపదంబులఁ గూర్చి కావ్యముల్
దొరలకొసంగిన న్మదిఁ గు • తూహలపూట నటుల్ ఘటించెదన్

గీ. బిందు శకటంబు లని వేరె • పేరుగాని
రేఫయుగళంబుఁ గూర్చిరి • కృతులఁ గవులు
ఘనులు చెప్పినను భయంబుఁ • గాక యున్న
సంకరంబందు రెందు ని • ష్పత్తి లేదు. 15

గీ. ద్విత్వములయందొ దేశ్యాన్య • దేశ్యములనొ
శకటమంచు వచించుట • చనును గాని
కొన్ని యుభయంబు లంచును • గొన్ని సంక
రంబులని చెప్ప టొప్పునే • ప్రాజ్ఞులకును. 16

క. కావున రేఫద్వయికిం
గేవలతకు ననుమతించి • కృతులం గూర్పం

గా వెరవగునని తెలంచెద
వావిరి దేశ్యాన్యదేశ్య • పదములు పొలుపార్.

క. కల్యఘముల నెల్లను నై
ష్కల్యము గావింపఁ జాలు • కల్యవిభుల సా
కల్యముగఁ దీర్చికొని యొక
కల్యస్థలిహితులఁ గూడి • కల్యాణమతిన్.

క. కారణజన్ముఁడు ప్రాజ్య వ
హారాజ్యపదార్హగుణ స • మృద్ధుఁడు రామ
క్ష్మారాడ్వర సుకృత ఫలా
కారుఁడు మనవిభుఁడు పెంపుఁ • గను సూర్యేందుల్

క. అనుకొని తచ్ఛుభవాసర
మున సముచితభంగి ముహూర్త • ములలో సాయం
తనమున సమయం బారసి
ననువుగ దర్బారు కరుగు • నవ్విధ వరుసన్.

సీ. చుట్టువారియగడ్త • గుట్టేని బలుకోట
దరి వెల్లిబావుటా • బురుజు దరిసి
గడియారముడివోని • యుడియాలములవీఁక
రవళించు సింగపు • గవనిదాఁటి
పాదుశా పిరదుశా • బాసికి యిడినదో
శాకా హజారంబు • చాయనేగి
మోసలనేనుంగు • మొగసాలనిలువుటు
ప్పరిగెల నీడ చ • ప్పరముఁజొచ్చి

ప్రథమాశ్వాసము.

తమ్ముఁ గాన్పించుకొనవచ్చి • తలఁగనీని
సందడిగ మేటి దొరలున్న • సరస నరసి
నగరిముంగిటి పహరాల • జగతి దండఁ
నిలువ నంపించుకొనియందు • నిలిచియుండ.

సీ. నునుఁగుస్తుపట్టు మె • త్తని మెత్తకోకెరీ
జగజంపుఁ బల్లంపు • జిగినిగింపు
టంగువాలుజగాడి • టంపుజల్తారు ము
ప్పిరిసుట్టు ధూము చా • పెన్నొరంగు
పొన్నెలుంగులరికా • బులు బలుతోరంపు
బొబున్నల మెడపట్టె • యుదుటుచోల
మొగముస్సుసొంపుఁ బెం • పులకెంపుఁ గళ్లెంబు
చౌకట్టుఁ జికట్టని • సొగవాగె
చురుకు నిడువాలుతరటు కు • చ్చుల బెడంగు
చికిలిగరులతురాయిర • బ్బిపుమాయి
సొరుసులుటంగఁ గైసేసి • సాదులిర్వు
రచ్చటికిఁ దెచ్చి రేలిక • యాజ్ఞవడసి.

క. అంతట నంతిపురంబున
నెంతయు సంతసముగదుర • నింతులు కనుకా
ప్రాంతములగు స్వాం • తములను
వింతగఁ గైసేసి యనుప • విభునందనుఁడున్.

సీ. రతనంబులకుళాయి • జతనంబుగ జరీ బు
టా చేరుమాలుదా • టాగదించి

వెలిడాలుగలమేటి • వలిపంపు జోడంగి
లలిమేనఁ బూసిన • ట్టులవరించి
యపరంజిపూమినుకు • టాకుపచ్చషరాయి
యనువొంద గుత్తమౌ • న్నట్టుతొడిగి
యొఱపైన యొరసైని • మెఱపూన నిడుదవా
లొడికపు ఖండువా • నడుమఁ గట్టు
చుట్టి పులితోలు పాపోసు • జోడుమెట్టి
పచ్చికస్తురినామంబు • పరిమళములు
పచ్చకప్పురపుఁదములపు • వాసనలును
నలివిరిసరాలవలపుల • నలమికొనఁగ. 24

క. కరికలభసులభగతి భా
స్వరుఁడై చూపఱకుఁగనుల • పండువుగాఁ గం
బరఁగందురగంబున్నెడ
కరుదెంచె విలాసభాసి • హాసాననుఁడై. 25

మ. కెలనన్ నిల్చిన భూసురప్రతతికిం • గేల్మోడ్చి వారిచ్చు స
త్ఫలపుష్పాక్షతలర్థిమై యవితథా • ర్థప్రాభవాశీర్వచః
కలనోల్లాసము మున్నుగాఁ గొని చెలం • గన్ వాహనారోహణో
త్కలికన్ద్రెందమునందుఁ గ్రందుకొనఁగం • బాణంబునుం దాయుచోన్.

మ. సరదారుల్ పరదారుణద్యుతిసముం • చన్మూర్తులై డక్కిణీ
తరవాపాగలు బుగ్గమీసములు ని • ద్దంపుప్పరాయీలు నం
గరఖాలున్నడికట్లుచెందిరపుఁజు • క్కల్ చొక్కపుండాలుడాల్
తరవారుల్ మెఱయం జొహారులిడి శ • స్త్రస్వస్తికంబుల్గఁగన్.

గీ. అగలు బగలునఁ బాయులై ♦ యదబుతోడ
నిలువఁ జెలువంపు నడసొంపు ♦ నీటుమీఱఁ
దేజివలగొని కేలను ♦ త్తేజితారి
యతఁడు మందంబుగాఁ గంద ♦ మప్పళించి. 28

క. సుడులతెఱంగులు చొక్కపు
నడలబెడంగులును జాతి ♦ నాడెంబులు నా
ప్పెడు చిన్నెలు ప్రాయమునుం
గడుఁగొని లెక్కించి యొక్క ♦ గమకించుటయున్. 29

చ. కడువడిఁజేరి డాపలిరి ♦ కాబొకసాద కుదించిపట్టి నే
ర్పడరఁగ శాప్రశస్తమగు ♦ హస్తముఁ బల్లముఁజేర్చి యావలం
దడయక యంకవన్నెమును ♦ దక్షిణపాదముఁ జొన్పి చంగునం
దొడరు జవంబుతోఁ దమికి ♦ తోడనె వీడని ప్రౌఢిమంబుతోన్.

క. కైజామోరగ వాగెలు
కైజాలకయుండఁ గుదియఁ ♦ గాఁబట్టి మహా
రాజాత్మజుండుతనరుచి
రాజానేయంబు నడుప ♦ నల్లనఁ బనుపన్. 31

చ. తలఁగు తొలంగు మోసరిలు ♦ దవ్వులకేగుము పాయుమంచుఁబా
యలుగనదల్చి చూపఱుల ♦ నాఁపుచు వేత్రధరుల్ బరాబరుల్
సలుపఁగఁ జోపుదారులు హ ♦ సాదు పరాకని హెచ్చరింప వం
దులుసుకవీంద్రనిర్మిత కృ ♦ తుల్ పఠియించుచు వెంటనంటి రాన్.

చ. చెలువడి దేవుడీకెదుటి ♦ వీధి సమేధిత వల్గు వల్గనం
బులు బలుధావనస్ఫురణ ♦ ముల్మహితప్లుతవిభ్రమంబు లిం

పొలయఁగ ఘూర్ణితంబులు జ ♦ వోచిత రేచిత రీతు లింపు కో
నలయక చిత్రచిత్రగతి ♦ నందఱు నందరువందఁ జూపుమ.

సీ. మదికన్నమున్నఁగ ♦ మ్యముఁ జేరు వెంటఁగించు
నామెఱుఁగారు పాలు ♦ డాముతీరు
మహి యంతలోనఁ ద్రి ♦ మ్మరి క్రిమ్మఱుటఁ దెల్పు
నాఁబొల్పసంగు కా ♦ వా వెడంగు
నడఁ దనతోఁ బందె ♦ మిడఁ జేరుఁబ్రొద్దు తే
జీ నాఁబొసంగు ఝా ♦ జీపిలురంగు
సగరుతక్రమగు నాఁటి ♦ యొగురుటఁ జూపున
నంగఁ జెలంగుతు ♦ లంగురంగు
పాటమాత్రంబె గంధర్వ ♦ కోటికొదవె
నటనమును గాంచితే నందు ♦ నాఁగఁ బొందు
గదుర నింపులు నింపు బ ♦ ల్లిదముసొంపు
వెలయగతి భేదములఁ జూపె ♦ విభుహయంబు. 34

వ. మఱియు సిరియురంబునం బ్రోరయు దోరకొమరున్నోర నమరు తన
విలాసకలాసముదయంబు జనమానసముదయనంబుగ నయనంబు
ల కుల్లాసంబు పల్లవింపఁజొనుప ననుపమంబగుచున్న నచ్చెన్న
వజీరుండు చెలువార్చు తన వారువంబు బహువారంబు పేరెంబులు
మీఱం దాఱించి యంతవారించి కతిపయపరివారంబుతో వంది
మాగధవారంబు కైవారంబులు సేయ నవక్రవిక్రమారభటీ పటీ
యస్తములగు భటసత్తము లుత్తమంబుగ హేతిదీధితిస్తోమంబుల
మెఱుంగులగు రంగులు కుఱంగటం దుఱంగలింప నిభృతనిపుణతా
నిబిడనిర్వికార నిర్నిద్రనిశ్శబ్దనియమంబుగా నిరుకెలంకుల నర్గమిం

వ శుద్ధాంతనిశాంతప్రాంతదంతుర దంతస్తంభ సంభాసమానాస
మానాతిమానకాయమానాంతరంబునఁ దురంగావతరణం బొనర్చి
తనర్చిన సముచితాచారపరిజ్ఞానంబు తేటపడ నభ్యస్యమానాయు
ధసాధనవ్యాయామవ్యాపార కించిత్కర్కశంబగు పాణితలంబు
న నీషదున్నమితవదాగ్రుండై సైంధవస్కంధప్రదేశం బల్లనల్లన
నప్పళించి నిజమాతృజనదర్శనోన్ముఖుండై యుండఁ దదాత్వస
మాసన్నలగు నూడిగంపు టన్నులమిన్నలు పున్నమవెన్నెల జేని
కన్నఁ జెన్నలరు మోముల గోముల బడయంగోరి తారును
జ్యోతిర్వహననియమంబున నోములొనర్చుగతిఁ జేర్చు నిగనిగ
నెగడు మగరాలపళ్లెరంబులం గపురంపు దీపకళికలం దనహుమా
యితోడంగూడ నివాళించి పంచవర్ణాక్షతసంకుల కుంకుమాంబువు
లు దిగదుడిచి యిరుకెలంకుల శైవ వైవస్వతమను ప్రతిమను మ
నుజుల మనుపుమను పురోహితహితాశీర్వాదనాదంబులకు మున్న
భివాదంబు లొనర్చి యంతఃపుర సౌధాంతరంబున కరిగిన. 35

మ. ఇట మేముం బటుహేమకుడ్యఘటితా • నేకక్షమానాయకో
ద్భట చిత్రప్రతిమాపటంబు వలభి • ప్రాలంబమానామల
స్ఫటికోచ్చావచదీపపాత్రి ముభిత • స్వద్యుక్స్వమాస్తీర్ణ వి
స్ఫుటచిత్రావృత రత్నకంబళమునా • శుంభచ్చతుశ్శాలలోఁ.
వ. ఉండం గొంతవడికి. 37

సీ. గురుతర శేచర్ల • గోత్రప్రథితకీర్తి
రావువంశాబ్ధి రా • కావిధుండు
మహితాత్మ మంగయాం • బావధూరామరా
డగ్రిణ్యగణ్య వు • దైత్యశ ఫలము

నిజసమాశ్రితమహా • ద్విజసమాజకగృహాం
గణకల్పితానల్ప • కల్పకంబు
ప్రాజ్యసామ్రాజ్య వై • భవసమున్నతిశంసి
లసమానమహనీయ • లాంఛనుండు
ధ్రువ పరీక్షిన్మహారాజ • తులితలలిత
వర్ధమానగుణావళీ • భవ్యశుభుఁడు
బాలభాస్కరసన్నిభ • ప్రభుఁడు శ్రీకు
మారమహీపతి సూర్యరా • ణ్మనుజవిభుఁడు. 38.

వ. ఏతెంచి. 39

సీ. సరసనాటకకావ్య • చంపూప్రబంధశ్రీ
యోద్దండ కవికాండ • మొక్కదండ
మానాభిజాత్య స • న్మానాత్మసమబాంధ
వోదార హితవార • మొక్కయోర
మంజుగానవిధాన • మాధురీసాధురీ
త్యురుగాయకనికాయ • మొక్కబాలు
భయదాహి పరిణాహి • బాహాగ్రజాగ్రదా
ఁయుధఘాటభటకోట • మొక్కచోట
స్వస్వసముచిత మర్యాద • సన్నివిష్ట
మగుచుఁ దత్తద్విశిష్ట వి • ద్యావినోద
సంగతిచెలంగ శృంగార • భంగి నిలువఁ
జెలువు బలువైనకీవిచేఁ • గొలువు దీర్చి. 40

సీ. పరిపూర్ణతరసుధా • కరముధాకరకళా
ముఖవిలాసము సిరు • ల్పొదలఁజేయ

సురసాల ఫలసార ♦ సురసాలరసతుల్య
వాచారచనలేసె ♦ వానసుతియు
సితపత్రసుపత్ర ♦ సుపాత్రనేత్రాంత
వీక్షణంబులు గృప ♦ వెల్లిగొలుపఁ
గలశాంబునిధిగర్భ ♦ తలనిర్భరోర్మికా
నిర్మలస్ఫూర్తిను వె ♦ న్నెలలుగాయ
రాజసముగలుగు శృంగార ♦ రసము చిలుకు
నిరుపమానందకందళ్లో ♦ న్నిద్రహృదయ
మమరనమరాధిపతి వైభ ♦ వము దలిర్ప
నిష్టసల్లాపలీలచే ♦ నెసఁగుచుండ. 41

మ. సరసాటోపకథానురూపకవితా ♦ సంగీతసాహిత్య భా
స్వరసల్లాపము కాలయాపనమొ ♦ నర్పం గోష్ఠిఁ గావించుచో
స్థిరకీర్తిస్ఫూర్తి హేతువెద్దియని యా ♦ సీనుల్ ప్రశంసించినన్
జిరునవ్వాననచంద్రవెన్నెలయనం ♦ జెన్నొందనన్నందులోన్.

మ. హితు శ్రీరామకృపాకటాక్షజనితా ♦ నేకాపభాషాంధ్ర సం
స్కృతభాషాశతలేఖినీకవన ని ♦ ష్ణాతృత్వముఖ్యాత్రియా
ప్రతిభుం దేవులపల్లివంశభవు సు ♦ బ్బారాయసూరిం బ్రియ
న్నత వీక్షించి వచించె నిప్పగిదిఁ బూ ♦ ర్ణప్రీతి సంధిల్లఁగన్.

క. హృద్యతర సప్తసంతా
నోద్యమములయందు నెందు ♦ నొందును జిరభా
స్వద్యశము నరుఁడు దానిం
బద్యఖ్యాతితఫలితిఁ దెల్ప ♦ వలె మీరనినన్. 44

మ. వసునిక్షేప సురాలయక్షితిసుప ♦ ర్వస్థాపనారామకూ
పసరస్తటాక మొకానొకప్పుడు సమా ♦ ప్తంబైననా తారకేం
దుసహస్రాంశువుగా యశంబు గృతినుం ♦ దసరం ధాత్రీసాభోగభో
గసుఖశ్రీవిభవంబులుం గలిగెడుం ♦ గాంచుండు నేఁ బల్కినన్.

క. కృతిఁ గైకొనవలెనను స
న్మతి మనమునఁ బొడమ సరస ♦ మాధుర్యయుత
స్మితపూర్వక నుతిపూర్వక
హితభాషణభూషణముగ ♦ నిట్లని పలికెన్. 46

సీ. విఖ్యాతనాటక ♦ వ్యాఖ్యానవిరచనా
గరిమంబు వైదికా ♦ గ్రణులదండ్రు
శృంగారసారసం ♦ స్కృతభాణనిర్మాణ
యమకంబు వైష్ణవో ♦ త్తములదండ్రు
ప్రథితాంధ్రభాషాప్ర ♦ బంధ బంధురకవి
త్వప్రౌఢిమ నియోగి ♦ వరులదండ్రు
చాటుధారాపద్య ♦ సంధానవిజ్ఞాన
పటిమంబు మాగధ ♦ వరులదండ్రు
గాని యిన్నివిధంబులఁ ♦ గవితఁగూర్చ
నేరుపరి నేర్పరించుచో ♦ మీరలొకర
రరయ వరయత్నమునఁ జేర ♦ రొరులు మాకుఁ
బ్రాజ్యరాజ్యంబులో పాటి ♦ వారలగుట. 47

సీ. ఒకచోట వికచాబ్జ ♦ మకరందలహరికా
మాధుర్యరసపుష్టి ♦ మహిమ దనర

నాకవంక నకలంక ♦ సుకుమారపదగుంభ
దనవద్యవైశద్య ♦ మొనరుచుండ
నాకతావున సమర్థ ♦ సుకరార్థగుంభనో
జ్జృంభణప్రౌఢిమం ♦ బేపుమీఱ
నాకకోవిద సుభావ ♦ నికరావబోధకా
గణ్యనైపుణ్య మా ♦ ర్గము సెలంగ
లలితకవితాచమత్కార ♦ లసదనల్ప
కల్పనాకల్పచాతురి ♦ గానుపింప
నాకకఁ సరసప్రబంధంబుఁ ♦ జోకకమైన
ఫణితిఁ గావింప భావింప ♦ వలెనటంచు. 48

గీ. లోకమున లోకులెల్లను ♦ శ్లోకఫణితిఁ
బూర్వసుశ్లోక కల్యాణ ♦ ములను గృతులు
కృతులు గావించి రెయుసఁగ స ♦ తత్కృతులొనస్తు
రదియు సంపత్కరంబె యా ♦ నంతకంటె. 49

క. జననీజనక కథాశ్రుతి
యనఘంబని తోఁచుఁ గాన ♦ నస్మజ్జననీ
జనకుల వైవాహిక కథ
వినవలతుం దెలుపు మార్య ♦ విశ్రుతచర్యా. 50

చ. అన విని తొల్లి రెయొకసమ ♦ యంబున నీ వినయంబుతోడ మ
జ్జనకుని వజ్జ సజ్జనక ♦ థాశ్రవణం బొనరించుపట్లఁ దా
వనుఁడగు నస్మదీయ నర ♦ పాలుని పెండిలి చొప్పుఁ జెప్పఁడే
యన వినుపించె నప్పగిది ♦ నప్పగిదిన్ వినుపింతు నంతయున్,

గీ. అనినఁ గౌతూహలం బాత్మఁ • బెనఁగొనంగ
నంగజగురూపచార స • క్తాంతరంగ
రంగదురుతరకారుణ్య • రసము భాతి
భాతి విశదస్మితద్యుతు • ల్వెరఁగ నన్ను. 52

మ. వరధాటీచరఘోటికాపటల భా • స్వత్స్వర్ణశాటీసము
త్కరపేటీ ధనకోటికా లసదలం • కారసశ్రీమానావళీ
సరపాటీర రసాంచితైణమదగ • ర్భాపూర్వకానీకస
త్కరణశ్రీపరిపాటి వీడ్కొలుపను • త్సాహంబు సొంపిల్లఁ గన్.

మ. ఇల మర్త్యాంకకృతిన్ రచింపఁదగదం • గర్హింతు వాల్మీకి ము
ఖ్యులు నా శ్రీహరికైన మానవుఁడుగా • నుండంగఁ గాదే నుతిం
చి లసద్గౌరవులైరి మత్కృతిపుఁడౌ • శ్రీసూర్యరాడ్భూపమం
డలవర్యుండును దేవతావరజ జ • న్మశ్రీయుతుం డంచునే మదిన్.

క. ధనమొసఁగినఁ జనువొసఁగరు
చనువొసఁగిన మనమొసంగఁ • జాలరు మనసి
చ్చిన గారవింప రితరులు
గన నిన్నియు నొసఁగుచుండెఁ • గద యితఁ డనుచున్. 55

షష్ఠ్యంతములు

క. ఏవంవిధ శుభలాంఛన
భావంగమ నిత్యసత్య • వర్తనలీలా
భావుక రావుకులాఖ్య ధు
నీవరచంద్రునకు శౌర్య • నిస్తంద్రునకున్. 56

క. రేచర్లగోత్రభవ గో
త్రాచక్రప్రభవ పూర్వ ◆ రాజలలామ
శ్రీచరిత రామరాయనృ
పాచరిత తపః ఫలాయి ◆ తాభ్యుదయునకున్. 57

క. భాసుర వెల్లంకికులో
ద్భాసి జగన్నాథరాయ ◆ పార్థివ సంతా
నానమవైభవ మంగాం
బా సాధ్వీగర్భశుక్తి ◆ మౌక్తికమణికిన్. 58

క. అనుపమతర గురుభృగునం
దనమను చాణక్యముఖ్య ◆ నయపద్ధతి శీ
లనవతిజ్ఞునకు జినా
వనవిష్ణునకును శతాబ్ద ◆ వర్ధిష్ణునకున్. 59

క. కమనీయ పద్మనాయక
సముదయసంభావితాభి ◆ జాత్యాదిగుణో
త్తమ రావు వేంకటకుమా
రమహీపతి సూర్యరాయ ◆ రాజేంద్రునకున్. 60

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనరింపంబూనికొనిన రామరాయవిలాసం బను ప్రబంధమునకు మజ్జనకుండగు వేంకటకృష్ణశాస్త్రివరేణ్యోక్తక్రమంబగు కథాక్రమం బెట్టులనిన. 61

శా. శ్రీమించున్భువిఁ బీఠికాపురము ల ◆ క్ష్మీపాదమంజీర శిం
జామంజుస్వన విభ్రమ భ్రమకరా ◆ సంఖ్యార్థ సంఖ్యానము

ద్రామందోదిత ఘూర్ణగర్జ్య రవస • మ్యక్షూపితైశ్వర్య యు
క్సామంతామితదివ్యభవ్యభవనా • శ్రాంతప్రభాక్రాంతమై. 60

క. ఆనగరి సౌధయూథము
లానగరిపు నగరిదెంత • యనిన గురుచిరమై
నైన గురుత్వమున సుధా
శ్రీనగరుచి కలిమిఁ గ్రిందు • సేయును నెప్పుడున్. 61

సీ. ఎలమిచే శ్రీకుకుళ- • కేశ్వర శ్రీకుంతి
మాధవస్వాములే • మరగి చోటు
హితమూని రాజరా • జేశ్వరీ పురుహూతి
కాళహస్తు లభివృద్ధి • గాంచు టావు
గడఁగి యేలామహా • కల్లోలినిసమీపము
నెసఁగి చుట్టును బ్రిస • హింసగావు
పఱిలిన వట్టినరీతిఁ • బాద గయాక్షేత్ర
మోపి పితృగణము • లావు మాగి
మఱియు నెల్లెడ నాల్గు సీ • మలను నడుమఁ
దరిసి మున్నూఱు నలువది • దైవతములు
గృపను రాజేంద్రునకు జయం • బిచ్చు చక్ర-
విభవ శుభవృద్ధి కరము శ్రీ • పీఠపురము. 62

శా. ఆకైలాసకు భృద్విహారకలనా • వ్యాసంగ రంగత్వమున్
శ్రీకాశీపుర వాసలాలసమతి • స్థేమత్వమున్ భామతో
యేకీభావముఁ బొందఁ గుకుటఖగా • ధీశాకృతిం బూని గౌ
రీకాంతుండు వసించు పీఠపురి వ • ర్ణించఁగ సామాన్యమే. 63

శా. ఖ్యాతశ్రీఁ ద్రిజగత్ప్రభూత మహిమం • బౌ కుక్కుటేశాకృతి
జ్యోతిర్లింగము చుట్టుఁ బావనముగ • వ్యాప్తిక్షమా భాగమా
పాంతాళంబుగ నంచునంచితమతిం • బ్రాజ్ఞుల్ ప్రశంసింతురా
పూతక్షేత్రము పీఠికానగర మొ • ప్పుం యామ్యదిక్కాశిగా. 64

సీ. దుర్భిక్ష హార్యత్తు • దుర్వార శరభంబు
వైరివారివవార • మారుతంబు
నాపదంధతమసా • హరణ ప్రభాతంబు
పాపమత్తేభేంద్ర • పాకలంబు
విజ్ఞాన చంద్రికా • విలసనేందూదయం
బైశ్వర్యవనవసం • తాగమంబు
ఘనపుణ్య సస్యరా • శ్యనుపూల వర్షంబు
ముక్తికన్యోద్వాహ • ముఖ్యలగ్న
మచటి కరుదెంచు జనులకు • నఖిలసిద్ధ
ఫలము శ్రీకుంతిమాధవ • స్వామి దివ్య
మందిర విమాన దేదీప్య • మానవిపుల
ధామ ధామసుదర్శన • దర్శనంబు. 65

మ. శ్రవణానందముగాఁ దగున్మధురిపు • ప్రాగ్భార ధారాళసం
స్రవణామంద మరందబిందులహరీ • సందోహ సంక్రీడన
ప్రవణాళి ప్రవరాళి గానఘటితు • ల్ప్రచ్ఛాయశీతాతతా
మ్రవణాళిందములందుఁ గ్రిందుకొనిన • న్మ్యగ్రీతినేలాంతటిన్. 66

మ. ఉపశల్యంబుల నెల్లెడం దనరుఁ గు • ల్యాసూహ సంవర్ధితా
నుపమానేక్షువణద్విరేఫలలితా • నూనప్రసూనప్రభా

నపరీతోపవనంబులం గాంచుచు గి • నగ్రంగాను స్వాద్యజయా
గ్రపరుం డ్రైఘటియుండు నక్షయుధను • ద్దాప్యబాణ గిహంబుల్. 67

మ. సౌలపౌగంధవహార్భకంబులు సురం • గాసం సంజలస్వాంత వి
ధుల శ్రీమాధవ దేవు దేవళపుఁ బూఁ • దోఁటల గుబాళించు పూ
వులయుంబుష్కరిణీనలంబులయుఁ దా • పుష్పూని యుప్పష్పలా
వుల వెంటం భృతిఁ జేసి సైవధినీబం • బోసెంగ సన్మందమ్మను. 68

క. ఇహమిడనేలానదిగ్గొను
బహుళంబగు పరమిడంగ • భాగిరథుగ్గతు
మహిమహిత మహిమ చేఁదగు
నహహా ! మందాకినీ ము • హానదఁయురహా. 69

సీ. ఛందోనురూపతఁ • జర్చింపఁగా నీల
యరయు నందఱు విప్ర • వరులనంగ
వచన ప్రగల్భతా • రచనఁ దెల్పఁగ నీల
కనఁగ నందఱు ద్విజా • గ్రణులనంగ
యాగక్రియోద్యోగ • యోగ మెంచఁగ నీల
తెలియ నందఱు బుధా • ధిపులనంగ
జ్యోతిర్విభూతి వి • ఖ్యాతి నెన్నఁగ నీల
తలప నందఱు బాడ • బులెయనంగఁ
గానిచో నెట్లు వినతాధి • కప్రహర్ష
ణంబనంతసమాఖ్యావి • డంబనంబు
ననిశసన్మార్గ వర్తనం • బతి శుచిత్వ
మనఁగఁదనరుదు రెల్ల బ్రా • హ్మణులు వీట. 70

మ. విలసత్పూర్ణకళాప్రతాపయుతము • ల్విశ్వోల్లసల్లక్షణో
జ్జ్వలరేఖాకరరాజమానములు స • చ్ఛక్రావనప్రక్రియా
కలితస్వాంతసమంచితంబులయి వీఁ • కన్రాజమార్తాండమం
డలముల్నిండుగ నప్పురోత్తమమున • న్రాజిల్లు రేయుంబగల్. 71

సీ. ఏచాయఁ జూచిన • శ్రీచారురుచిరము
క్తాచాకచక్యప్ర • భాచయంబు
లేవైపు దిలకింప • భాస్వైక రమణీయ
భాస్వైణ లాంఛన • గ్రావసితము
లేమేరఁ గనుఁగొన్న • గోమేధికాశ్మక
స్తోమేధితోద్దామ • ధామయుతము
లేలోన వీక్షింప • నీలోపలద్యుతి
జాలోదితాతిత • మోలలితము
లౌచుఁ గనుపట్టు విడిమట్టు • లలరగట్టు
విలుతు చెలిపెంపు తమసొంపు • గలగడింపుఁ
దనమునకు సాటిఁ గనదేటిఁ • కనుచుమాటి
కెనినగును వాటపుఁ గిరాట • జనము వీట. 72

ఆ. తతసమృద్ధశాలి • తాస్ఫూర్తిచేఁ గాంచు
భూరిశూద్రరీతిఁ • బొలుపుమించి
తతసమృద్ధిశాలి • తాస్ఫూర్తిచేనొప్పు
భూరిశూద్రరీతి • పొసఁగు వీట 73

గీ. పురజయాంబుధి మథనావ • సరములందుఁ
దమ్ముఁదాల్చిన వారికృ • తమ్మెఱింగి

మఱల భరియించు నలమేరు • మందరములు
నాఁగ శివ కేశవుల స్యంద • నమ్ములలరు. 74

శా. ఏకాంగంబగుమానుషంబునను దనీ • శ్రీకాంతాభిధమాత్రన
స్తోకఖ్యాతి సుదర్శనంబునసమి • ద్వ్యాఁటు నన్నుద్యక్షగా
దేరికంబౌనఁట తాదృశాంగశతవ్య • స్థంగాంచు నస్త్రజ్ఞులు
శ్రీగిన్ మేరగలాదెయుండుఁగురిసి • త్రింనున్ శతాంగచ్ఛటన్. 75

ఉ. కొండలు సత్పురింగరుల • గోపసనాదమ్మ్యాసాగసింతగా
నుండిననుండుగండములు • నుంచినఁ బాదసులుండునుఁ గాఁటు
గ్విండదగు దానహస్తసులు • తేవగదాఁ గావి భూమిభృత్తుగే
పొండిపిసార్వభౌమకుల • భాగ్యగణముల్ బగిశలపిసాండఁ గేటా. 76

క. సతతము తన్నగరంబున
నతులితగరిచాతురంతి • కాందగసుగఁగ
పరితతు లలరారు జనస
మ్మృత కంఠాభరణరోచ • మానములగుచున్. 77

చ. పిడుగుల తునక్రలన్నగరి • వీరభటచ్ఛటలబ్బుకానిగో
బెడిదము గాక్షిజేందుశ్రశర • వృష్టినమున్నగశాసురీగోత్రముల్
పొడిపొడిగాఁగడున్వడిగ • భుల్లుభుల్లంమును గర్జితధ్వనుల్
గడలుకొనం బయింబడిజ • గద్భ్రాంతదార్ఢ్యతిసేవుఁజూపునే. 78

మ. నగరింగట్టు శిరోగృహంబులకు స్వ • ర్గశ్రీవిస్తృతంబుగా
తగుటంగాదు స్వజాలమార్గముల నం • తఃపాతిప్పుఁ గ్రొన్నట్టిశ్రీ
తగభక్తిన్ గ్రహియింపఁగాఁదలుపులం • దత్త్రిత్నిసాబాలిక
ల్పగియించంగ నతండు నిల్వనిలఁబ • ర్వెంజంగదశ్రీలాభిధల్. 79

సీ. ప్రాకారములు సుధీ • ప్రాకారములు బహి
ర్గోపురంబులతీత • గోపురములు
కాసారములు సూర్మి • కాసారములు సౌధ
జాలకంబులు రత్న - జాలకములు
చతురంగములు మహా • చ్చతురంగములు రాజ్ఞి
కేతనంబులు బద్ధ • కేతనంబు
లారామములు సత్ఫ • లారామములు తత్స
భాజనములు ధర్మ • భాజనములు
జగతినలసప్తనగరరా • జగతిమిగుల
నెన్నిపురుఁగొప్పనన్నిటి • నెన్నఁదనరు
భావనాతీత దన్యసిరి • భావనాళి
కాపురంబుజయోందిర • కాఁపురంబు.

ఉ. ఆనగరావతంసను స • మగ్రభుజోగ్రతరప్రతాపవై
శ్వానరకీలజాలశల • భాయితశాత్రవుఁడాశ్రితేష్ట సం
ధానచణుండు రావుకుల • నాథుఁడు సూర్యనృపాలుఁ డేలు ము
న్నీనవఖండమండిత మ • హీతలముం బృథుచక్రవర్తినాన్. 81

చ. చదువులఁబోడ, సాములను • జాణ, గానంబులనుప్రసిద్ధుఁ డ
భ్యుదయములందనుద్ధతుఁడు • యుక్తవచస్స్ఫురణంబునందు బ
ల్లిదుఁడు స్వకార్యసిద్ధినప • లేపవిహీనుఁడు దీనకోటిపై
సదయుఁడు రావుసూర్యనృప • సత్తముజోడగువాఁడులేఁడిలన్. 82

సీ. ప్రజలఁగన్నను గన్న • ప్రజలకన్నను మిన్న
గాఁగావఁగాఁజూచు • కారుణికుఁడు

వసుమతి నేర్పుమై • వసుమతి యగునట్లు
పరిపాలనము నర్చు • పార్థివుండు
బంధులఁ జేర్చిమాను • బంగరులఁ గావించి
మన్ననఁ బచరించు • మానఘనుఁడు
భటసమూహము నను • స్ఫుటసముత్సాహమ్ము
తనరఁ బోషించు మఱి • తాపశాలి
కలఁడె యీవృత్తసౌభాగ్య • గణ్యుఁడైన
నృపశిఖామణియందు వ • ర్ణింపనెసఁగి
రావు వేంకటనీలాద్రి • రాయవిభుని
సూర్యరాయేంద్రుఁడలఘుని • స్తులనియూహ. 83

క. నిండిన చెఱువులు మెండుగఁ
బండిన పైరులును బుష్ప • ఫలభరితములై
యుండిన తోఁటలున్నెసన
యుండిల నతఁ డేలురాష్ట్ర • మొప్పగ నెపుడున్. 84

సీ. నెలనెలమూఁడు వా • నలుగ వర్షించును
వలసినంతగ వారి • వాహచయము
కడుసమృద్ధముగ నె • ప్పుడుఁ బాఁడిమొదవులు
—పినువుఁ జూపకపాలు • పిదుకనిచ్చు
నుర్వీతలంబెల్ల • నుర్వరాసంజ్ఞచే
సర్వకాలముశోభ • పర్వియుండుఁ
బౌరజానపదాది • పూరుషనారీతతంబు
నన్యోన్య మైత్రిచే • నలరియుండు
నఖిలదేశంబు నిత్యక • ల్యాణమగుచుఁ
బచ్చతోరణముగను జూ • పట్టుచుండు

రావు కులమణి శ్రీసూర్య • రాయవిభుఁడు
పాడిమీఱంగఁ బ్రజలఁ గా • పాడునపుడు. 85

గీ. కొలుచు ప్రజలకుఁ దగినంత • కొలుచుఁ గూర్చి
కొట్టడంబులఁ బెక్కుళ్ళ • కును సమాప్తి
నొందకుండంగ నిల్వఁగా • ననుచు నతని
దేశమున క్షామమొదవునే • లేశమైన. 86

క. ఋణముల శతాంశవృద్ధిగ
వణిజులకుఁ గృషీవలులకుఁ • బ్రజలకు నిడి రా
ణ్మణియతఁడు ప్రోవఁగా బహు
గుణముగ సంపదలు ప్రాతిఁ • గొమరుతలిర్చెన్. 87

ఉ. ఆఁడఁడు ప్రల్లదంబులనొ • కప్పుడు నెవ్వరినైనఁ గూళలం
గూడఁడు కర్జమందయినఁ • గోవిదకూటముతోడి కూటమిన్
వీడఁడు సర్వకాలమును • వేఁడిన యర్థమొసంగి కాని పోఁ
జూడఁడు దీనమానవుల • సూర్యనృపాలుఁడు రాజమాత్రుఁడే. 88

శా. చాతుర్వర్ణ్యము స్వస్వధర్మనిరతిం • జెన్నొందఁగా నంగనల్
పాతివ్రత్యమునం బ్రవర్తిలఁగ దే • వబ్రాహ్మణాచార్య సే
వాతాత్పర్యమునం బ్రజల్మెలఁగ భూ • వశ్రేష్ఠుఁడాతండు వి
ఖ్యాతిం భూతలమేలె ధర్మము నిలం • గన్నాల్గు పాదంబులన్. 89

గీ. తల్లి భావయాంబ • తమ్ముఁడు శ్రీకుమా
ర మహిపతి సమాఖ్య • రాజమౌళి
యొకఁడు సదయహృదయు • డైన లక్ష్మీవెంక
యాంబ హితముఁ జూప • నతఁడెసంగె. 90

శా. ఆగోత్రేంద్రుఁడు చింతపట్లకులజుం • డైధాత్రివిఖ్యాతుఁడౌ
శ్రీగంగాధర రామరాయ విభుపు • త్రిం దేవిగాఁ గైకొనెన్
శ్రీగాంభీర్యధృతిక్షమావినయ సౌ • శీల్యాదశుంభద్గుణ
శ్రీగేయన్వర వర్తినీమణిని ల • క్ష్మీ వెంకయాంబాసతిన్. 91

చ. చెలువుఁడు దైవతంబనుచు • సానులాత్మజులందు నుత్తమా
మలు గిరిజేశులంచు విభు • మంత్రులు శాస్త్రులు నన్న నన్నద
మ్ములనుచు నెమ్మి మీఱ జను • బుద్ధిని జూచుచుఁ బ్రోచు నవ్వసూ
తిలకము సాటిపోఁటి కల • దే యిల దేశములందు నెందులన్. 92

సీ. రాచకర్జములనా • లోచించు పట్టునఁ
బ్రతిభమైనీతి మ • ర్మములఁ దెలుపు
సకలోపచారము • ల్సవరించు నప్పుడు
నడఁకువతోఁ దాసి • యలవరించుఁ
దఱివేచి యేప్రొద్దుఁ • దరిసిల్పి యోగంబు
లింపుగాఁ దానిభు • జింపఁజేయు
నొండొకర్తె వేళల • న్యాసాధికతఁ జూపఁ
దన్నుఁగాదనుచున్నాం • తశశిమహిం ను
లలిత సౌందర్యవిభ్రమం • బులను సొంపు
నెల్ల సౌఖ్యంబులను దని • యింపఁజేయు
ధరణిపద్విధకులవధూ • ధర్మములకుఁ
బుట్టినిల్లయియవ్విభు • పట్టమహిషి. 93

క. ఆపట్టమహిషియందా
భూపతిగనెసుతచతుష్క • మును సుత నొకతెన్

స్త్రీపురుషాపత్యద్వయి
రూపమహాభాగ్యభోగ • రూఢిదలిర్పన్. 94

సీ. అందగ్రసుతుఁడు స • మగ్రతేజశ్శాలి
నీలాద్రిరాయ భూ • పాలమౌళి
రెండవసుతవరే • ణ్యుండు గంగాధర
రామరాయక్ష్మా • రమణమణియు
నాతని పిదపను • ద్యత్కీర్తి విస్ఫూర్తి
వేంకటరాయ ప్ర • భువరుండు,
నతనివెనుక-సుశౌర్యుఁ • డగు సూర్యనారాయ
ణప్రకాశావనీ • నాయకుండు
నందఱకుఁ బెద్ద శ్రీభావ • యాంబికయును
సాటిగ నరాని ముద్దుము • చ్చటలఁ జూప
నమ్మహారాజ దంపతు • లెమ్మెమీఱ
ధరణి విలసిల్లి రానంద • భరితులగుచు. 95

ఉ. అందఱు ముద్దు ముచ్చటల • నాటలఁ బాటలఁ దెల్వితేటలన్
సందడిమీఱఁగాఁ జదువు • సాముల గోములఁ జూచువారికే
డెందములందు మోదము ఘ • టించుచునుండఁగఁ దల్లిదండ్రులా
నందమునొంది వర్తిలి ర • నన్యతెనాతులనాతిగస్థితిన్. 96

ఉ. స్యందనభేదయానముల • సామజభూమజవాశ్వయానమం
దందముగాఁగ నందలము • లందులఁ బొందర వొందనెక్కియు
స్పందగతిం జరించునెడ • చందమునందన నందనుల్పతిం
జెందఁగనొందెనన్నృపతి • చిత్తమునందునమంద మోదమున్. 97

క. నందనబృందంబిట్లుగ
నందనడెందమున కింపు ♦ నాటింపఁగ సం
క్రందననిభుఁడతఁడుదయ
స్యందనవిభుచందమితని ♦ దనఁదనరారెన్. 98

క. ఆవిభుపిమ్మటభూపతి
దావసియింపఁగఁ దలంచెఁ ♦ దత్సుతవర్యుం
డైవెలసి యొల్లగోనముల
ప్రోవగు నీలాద్రివిభుని ♦ భుజపీఠమునన్. 99

క. అంతటఁ దదనంతరమున
నెంతయుఁ బంటలవలంతి ♦ యింపలరఁగ శ్రీ
మంతుని సామంతుని శ్రీ
మంతున్ శ్రీరామరాయ ♦ మహిపతిగయించెన్. 100

సీ. ఆతండుపెండవ ♦ యుపహారపురుషుండని
కాఠిన్యమింద్రౌసఁ ♦ గనియెడుంగఁ
డాతండు సౌకర్య ♦ మతిశయింబుగఁ జూపుఁ
బంకసంకీర్ణ భా ♦ వంబుఁ జూపఁ
డాతండహీనుఁడై ♦ ఖ్యాతిచేఁ జెలువొందుఁ
గుటిల సంచారమె ♦ చ్చటను దాల్పఁ
డాంతగము భూభృత్కు ♦ లాగ్రణిత్వము మించు
గండమెన్నండును నా ♦ కర్తియుఁ గనఁడు
మఱియు నాతండు సార్వభౌ ♦ మత్వముఖ్య
చిహ్నముల నొప్పు మదవృత్తి ♦ చేసెనంగఁ

డట్టి నిర్దుష్టగుణుచెట్టఁ • బట్టవలదె
యనుచు వసుమతి రామరా • యనివరించె. 101

ఉ. జనుక్కల జేనిపట్టినెక • సక్కెము లాడఁగఁ జాలునట్టి బల్
చక్కఁదనంబు వాఁడతఁడు • సాహసలీలల విక్రమార్కునిన్
ధిక్కృతిఁ జేయఁజాలువర • ధీగరిమన్గురు మించనోపు న
ద్వాక్షుల వాయుభుక్కులవ • తంసము నెన్నఁగ నేర్చుఁ బొల్పుగన్.

ఉ. ఒక్కరుఁడుక్కునన్ మఱియు • నొక్కరుఁ డక్కటికంబునందు వే
రొక్కఁడు బల్మి కల్మియుగ • మొక్కని కొక్కటిగాఁగఁ గీర్తిపెం
పెక్కఁడు పక్కిజక్కిదొర • యొక్కటియైమను రామసంజ్ఞచే
నిక్కలిరామరాయ ధర • ణీశ్వరుఁడై తనరారెనన్నిటన్. 103

ఉ. పెక్కువిధంబులం దొడరి • బీదలసాదల సాదరాత్ముఁడై
జక్కఁగఁ బ్రోదిసేయఁగల • జాణతనంబున నిట్టిధార్మికుం
డెక్కడఁ గానరాఁడనుచు • నెల్లజనంబులు నుల్లసిల్లఁగా
మిక్కిలి చేర్చె నాతడొఁగి • మేదిని మోదినియై చెలంగఁగన్.

క. తన తమ్ముఁడొకఁడు బొబ్బిలి
యను ఘనమగు రాజధాని • కధిపతిగాఁ గై
కొనఁబడుట నితరసహజుం
డును దానును గలసితగు జ • నుల్గొనియాడన్. 105

క. తనతమ్ముని వేంకటరా
యనిఁ దనపినతండ్రితనయు • లగు సూర్యారా
యని ధర్మరాయనిఁ గడు
ననురాగము దనరఁ దనుపు • ననవరతంబున్. 106

ఉ. తమ్మునితాంతముం దనదు • తమ్మునిచేతల రాముఁ బోలెఁ జి
త్తమ్మున నమ్మదమ్మునను • తమ్ముగఁ గ్రమ్మఁగఁ జూడ బంధుజా
తమ్ములు సంతసింప సత • తమ్మును ధర్మనృపానుజన్ముపే
తమ్ముగ సూర్యనీతివిధి • తమ్ముగ భక్తి భజించు నవ్విభున్. 107

సీ. దేశదేశాగత • ద్విజవరేణ్యుల కెల్ల
వినయంబుఁ దొలుకఁగ • దానమొసంగి
తత్తదభ్యస్తవి • ద్యాప్రసంగంబుల
వినువేడ్కఁ దనరఁగా • వింపఁజేసి
ప్రతిభావిశేష సం • పదసొంపు పాటింపఁ
గలయానందవి సార • ముల గ్రహించి
యేరీతిననరి న • త్కృతులఁ దన్పఁగ నొప్పు
నారీతి వారల • గారవించి
పుడమి సాటేఁడు నవకళా • భోజుఁ డనుచు
దిక్కుల యశంబు పొంగఁగ • నెక్కొనంగ
వెలసి విలసిల్లె శ్రీరాము • సలపయోధి
తోయజాతారి శ్రీరామ • రాయశౌరి. 108


క. శ్రీకరుణారసపూర్ణా
లోకనసంవర్ధితార్థి • లోకస్తవనా
ధీకనదాత్తశౌర
స్వీకృత బహుకవికృతవర • సిద్ధసుకవనా! 109

మ. లలితప్రాభవ రాజరాజనికర • శ్లాఘ్యక్రియాకల్పక
ల్పలతా వాక్కలధౌత ధౌతకిరణ • స్ఫాయద్యశస్స్ఫారసా

రలసద్రావు కులీన లీన రిపు భూ • రాడ్గర్వ సర్వస్వవ
న్వలఘుశ్రీయుత ధామధామజిత సూ • ర్యాసూర్యరాయాధిపా.

స్రగ్విణీవృత్తము. దీనరక్షావ్రతా • ధీనధీరాజితా
దాన కేళీహితా • ధర్మకర్మోచ్ఛ్రితా
మానవౌఘస్తుతా • మాధవార్చారతా
మానితార్య శ్రితా • మంగయాంబాసుతా. 111

గద్య. ఇది శ్రీరామచంద్ర కృపాసాంద్ర కటాక్ష నిరీక్షణ సంలబ్ధ
శతావధానాది సరసతరకవితావిచక్షణ శ్రీమత్కౌండిన్యగోత్ర
పవిత్ర దేవులపల్లి కులవసుధాపయోనిధి కళానిధి సీతారామ
శాస్త్రి పౌత్త్ర వేంకటకృష్ణశాస్త్రి పుత్త్ర తమ్మనాభి
ధానాంతర వేంకటకృష్ణశాస్త్రి నామాగ్రజన్మ
త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బరాయ
నామధేయ ప్రణీతంబైన రామరాయ
విలాసంబను ప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.





శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

రామరాయ విలాసము.

ద్వితీయాశ్వాసము.



పద్మనాయకాన్వయ
దీపక రేచర్లగోత్ర • నృపరాజకుల
శ్రీపద్మవనవిభాన
ప్రాపణ కృతి సూర్యరామ • రాయనిసూర్యా.

గీ. అవధరింపు మహారాజ • సావధాన
వృత్తిఁ జిత్త మిగురొత్త • నిత్తెఱఁగున
గహిభవజ్జనుఁడు రామ • రాయవిభుఁడు
లలిత యౌవన సౌందర్య • కళ నెసంగ. 2

క. అతనికిఁ గులవృద్ధుల స
మ్మతిని బితృవ్యుఁడు కుమార • మహిపతిరాయ
క్షితిపతియుఁ బితామహియును
బితృభగినియుఁ బెండ్లిసేయ • వేడుకతోడన్. 3

మ. ఒకసౌధాంగణసీమ నాకలితకేళిం బం • పూర్ణాసనముల్ గొల్వ ను
త్సుకతం గాంచనరత్నపీఠికల నిం • పుగ్రీవనగ్రీవ ని
ష్టకథాగోష్ఠుల ముచ్చటించుకొనుచుం • సంతుష్టమానసన్నతో
స్వసుల స్త్రీపురుష ప్రకాండముల యుం • ద్వారప్రసంగంబు గాన్.

చ. మనయవతారమూర్తి యిత • డంచు మహీర్ద్విజ గిర్వాణులు వ
ర్తన మహనీయ సంపదకు • రామరమంగనుతేయు లక్ష్మణుం
గన విభవంగడంబుల నుఁ • గ్రొన్నన ప్రన్నయుఁ జద్యునిన్నయుం
బనుపడఁ గూర్పఁగాఁ దగిన • పాత్రయు మేయను కొంచునుండఁ గాన్.

సీ. క్రొత్తపెంపునకు నూఁ • గొనుచున్న మీసకట్టు
దిరమూర్తి నేర్పఁ • దనరఁగ నిలుప
సొబగారు నూనూఁగు • సోఁగమీసపుఁగానం-
చెనర్పఁగ మిసమిస • ... నెప్పోనువ
గాంభీర్య సారంబు • కానుపుఁ బూనంబు
దెలితట్టు ... • న్నలను దోఁప
నడలందు నుడులందు • నడవడి నందంబు
నెఱజాణతనపుఁ బోం • డికను జూప
నిండుజవ్వనపుంగ్రొత్త • నివ్వటిల్లఁ
జెలఁగు నలరామరాయేంద్ర • శేఖరుండు
వృద్ధజనముల దర్శించు • బుద్ధి నుడిని
పరిజనము గొల్వ నచ్చోటి • కరుగుదెంచె. 6

ఉ. వచ్చుచునున్న రాకొమరు • ద్వారసమీపమునందె కాంచి ము
న్నచ్చట నున్న బంధుజను • లందఱు గ్రక్కున లేచి నిల్వఁగా

మచ్చికదోఁచు చూపులను ♦ మన్ననఁ దెల్పుచు నిల్పి వృద్ధులం
జెచ్చెరడాసి చెంగటను ♦ జేతులు మోడ్చి వసింపనింపుతోన్. 7

గీ. తండ్రి! రావోయి! మాయవ ♦ తారమూర్తి
యనుచు మనుమని కేల్సాఁపి ♦ ననుచుకూర్మి
గదుర ముదుసలి యవ్వ డ ♦ గ్గఱగఁ బిలిచి
శిరము మూర్కొని తగుపీఠి ♦ నిరవుకొల్పి. 8

గీ. వేయి సంవత్సరములు నీ ♦ కాయువయ్య!
యిప్పుడిదె నీదు మాటలె ♦ చెప్పికొనుచు
నుండఁగా వచ్చితివి తన్ను ♦ నొరులు తలఁచు
నంతటనె వచ్చునతఁడు దీ ♦ ర్ఘాయువగద! 9

క. అనవిని యతండు మీరలు
ననుఁగూరిచి ముచ్చటించి ♦ న ప్రసంగంబుల్
వినఁదగినవేని నేను
న్వినువేడుక నానతీయ ♦ వేఁడెద మిమ్మున్. 10

మ. అనినన్మువ్వగు నవ్వికొంచు వినుమ ♦ న్నా! యెన్న మాకెన్నఁడై
ననునీవిన్నదె మాటగానివినకుం ♦ డంబలుకం బలుకన్నదే
వినుమన్నన్వినకుండు వేవినియు నీ ♦ వేదాని వేచేయువే
నినుమేమియ్యకొనంగఁజేయక ప్రయ ♦ త్నింపన్ స్వతంత్రింతుమే.

ఋ. వినునేఁడేమనచుట్టపుంగమిమము ♦ స్వీకృతింపనెంచియుం
డి నిజాపత్యవివాహముస్నెఱపు గో ♦ ష్ఠిందెచ్చి యందందుఁజ
కఁగని కన్నెల్మఱచిపోకఁ పున్వయులు లో ♦ కశ్లాఘ్యవంశస్థులా
రనుకొంచుండఁగ వచ్చె నీదయిన క ♦ ళ్యాణప్రసంగోక్తి యున్

ఉ. ఓయికుమార ! నీదగు స • మున్నతి దక్షిణ భాగసీమయం
నీయుచు నీవనూటి వసి • యింపకయున్నాళక ఛత్రలక్షణ
శ్రీయగుకన్య ధన్యగతి • చేకొని పేరెలుగొప్పనంద నగ్గరు
ప్రాయపువాడ నైతివను • పలుకులంగులుకు నున్నతసూక్తుడౌదన్.

క. అనినన్ మునిముని సనగప్పుల
నెనసిన యఖిలావసలజ్జ • నింపుమిగిలంగం
గనుపట్టఁ గలన మెలపున
ననుచరుఁడిడు నాకు మపుపు • లందికొనుగతిన్. 1[illegible]

చ. తనముఖమందుఁదోఁచు ప్రమ • దంబున గొల్చియు సన్నుతిరం
గనుపడకుండఁగా నటు మొ • గంబయి యుల్లన నాని యవ్విటుడా
యునరఁగ ముచ్చటల్ దలుపు • చున్నటులుండఁగ నెందునుండియో
యనుగులు దోడరా ననుఁగు • లా సహజన్ములు సంగతించినన్.

ఉ. తమ్ములనెమ్మి గ్రిమ్మదవు • దవ్వులఁ గన్గొని సన్నఁజేసి వా
ర్వమ్ములఁగూర్పఁ బంచితి పెద • వచ్చిరె సాదులు స్వారిలేగ నె
య్యమ్మున మమ్ము రమ్మనుట • కా యిటువచ్చితిరింపనుండ మో
దమ్మునఁ జిన్నితమ్ములను • దండకురండని యవ్వ నవ్వుచున్.

గీ. కౌఁగిటను జేర్చి శిరము లా • ఘ్రాణములను
జేసి యంకంబులను గొంత • సేపునిల్పఁ
జేసి తగు పీఠికల నిల్పి • చిన్నితనయు
లార ! యిచ్చటికిపుడు మీ • స్వారియనిన. 17

క. ఆరాయఁడు కుమారమహీపతి
రాయేంద్రుని చిఱుతపట్టి • గ్రక్కున ధర్మా

రాయేంద్రుఁడు మే మీయెడ
నేయెడకును స్వారి వెడలు • టెఱుఁగ మటన్నన్. 18

క. ఏమిర ? చిన్నకుమారా !
యీ మువ్వురు సేగఁదలఁచి • రే స్వారికి ? నీ
కేమైనఁ దెలుపలేదే ?
నీ మాటయె తలఁపరైరె • నెయ్యపుటన్నల్. 19

ఉ. నావుడు దంభహీనముగ • నల్వుర మీయెడ నింతవట్టు వి
ద్యావసథమ్మునన్ గురుజ • నానుమతిం జదువుల్గ్రహించి మీ
సేవ యొనర్ప నంతిపురిఁ • జేరుటకై నియమించుకొన్న మా
త్రోవల నిట్లు వచ్చితిమి • యూషెగ నించుక వెనక్కు ముందుగాన్.

సీ. స్వారికై విచ్చేయు • సన్నాహమున్న చో
మొగసాలకడ రథం • బులును గరులు
వారువంబులు భటుల్ • వందిమాగధులును
బంధుసందోహము • ల్పటహముఖ్య
పాణివాదకులును • వేణుప్రముఖముఖ
వాదిత్రకరులాత • పత్రకేతు
చామరగ్రాహులు • సౌవిదుల్మొదలుగాఁ
గల పరివారంబు • గలయకున్న

యన్న యీయన్నలకుఁ గను • సన్నఁ జేసె
నన్నుఁ గాదని యేలొకో ! • యెన్నఁజాల
నన్న నద్దేవి నవ్వి నా • కన్నతండ్రి !
గ్రన్నన వచింపు మఱల నీ • యన్న తెఱఁగు. 21

మ. అనుచో నెయ్యపుఁగినుక వీడి దనను నో • ప్రేమ సూడ నప్పావనిం
గని యా రామనృపాలుఁ డిట్లనియెను దేఁ • గన్నెగాఁ గానించినా
నని బాం కేటికి నాకుఁ దెమ్మనుఁడ నినుం • బాయంగ రమ్మంచుఁ జే
సిన యా సన్నకు నిన్ను వచ్చితివి నీ • చెయ్యి ల్గడుం జిత్రముల్.

క. అనినన్ నను రమ్మని చే
సినదో మఱి లేక వారు • చేరట్టి చే
సినదో కాని యెఱుఁగ నేఁ
జనఘా! సైగ యొనరించి • నది నిజము గదా! 23

క. గుఱ్ఱంపుసవ్వరి పడలఁగ
నుఱ్ఱూటల నూఁగు నాకు • నాకె యుయ్యెలగుచుం
గుఱ్ఱఁడు లేదని తెలిసెను
వెఱ్ఱిని యది యున్నగవని • నిరిచి యిటు నారా. 24

క. ఆ ముద్దుముద్దుమాటల
కాముప్వరు మోదమంది • యాతని మోముల్
మోముల గదించి ముద్దిడి
రామప్రభుఁ గాంచి చూచె • రమ్యాననుఁ డి. 25

క. ఏమేమీ రాజోత్తమ
మీమీకల్లలును మఱియు • మీమీనిజముల్
మేమే మెఱుఁగుదుమయ్యా!
మీ మాయలు మర్మములును • మీకే తెలియున్. 26

సీ. అద్దేవి కారిది • ముద్దేవి గాకనిన్
చేఁ జిన్నిమనుమని • చెన్నుమీఱ

చున్న సల్లాపము • నుడుపఁజాలక యుండ
నామె పిన్నకుమారుఁ • డగు కుమార
మహిపతిరాయ క్ష • మానాయకుఁడు దన
తనయాగ్రగణ్యుఁడు • ద్వాహగోష్ఠి
వలన నించుక నాన • నెలకొన్న మనసుతో
వేఱె ముచ్చటలు గా • వించుటెఱిఁగి

యిప్పటికిఁ దప్పినంగంబు • నాఁపఁదలఁచి
తనకు వాహ్యాళి నిత్యవ్ర • తమనుమాట
యాత్మలను మున్నె తెలిసిన • యక్కతోడ
జననితోడను దెలిపి యా • జ్ఞఁగొని లేవ. 27

క. కొడుకులు బంధులుఁ దనలోఁ
గడువడిగా లేచి యువ్వ • కడఁ దాము నె
ల్వడ వేఁడు వేడ్క నిలువం
బడ నామె వచించెఁ జెద్ద • మనుమనితోడన్. 28

క. దొరలును బిత్రువ్యుఁడును సో
దరులును నీవు నిపు డేగి • తడయక నా బం
గరుతండ్రి నెండియును నాక
పరి నేఁడో రేపొ కానఁ • బడిరాదు కాదే. 29

క. అనియనుప నందఱుం దన
తన నెలవుల కేగి నముచి • తమ్ములైన ప్రసా
ధనములను దాల్చికొని వెం
టనె కూడిరి తోడఁ దగు జ • నంబులు గొలువన్. 30

సీ. కాసె నిగింపుతోఁ • గన్నట్టి సురాళ్యాలు
నీలమాండలఁ దాఁకి • చెలువుమీఱఁ
బూనినట్టుల మేన • బానిగాఁ జూపట్టు
తెలిపట్టుమిస్త్రాల • గోలపనుప్పు
నీవిఁ జోళ్ళముగఁ జు • ట్టిన కుసుంబారంగు
పాగ తోసెలలందు • బాగుసూప
నడిచుట్టుఁ జుట్టిన • దయిజిన్నుజిలుతాదు
ఖండువా నెఱిఁగుల • నిండు సొంపు

సోగ తిరుమణ్ణ రేఖలు • సొగసులుకెఁ
గరము కనములఁ గోగడాలు • సురవు నెఱప
ననుచరులొసంగు వీడెంబు • లందుకొనుచు
మువురు నీనుంగు మొగసాల • ముందునిలువ. 31

చ. కటితటి వెనఁబకన్ విలెసి • కట్టినపుట్టము నిల్వుటంగి మి
కుల్లట మగు సోగపాగ నరి • క్రొత్త జరీ సరిగంచు పటాంచియుగా
బటికపుఁగోళ్ళ చందనపుఁ • బావలు దంతపుఁ జేతికఱ్ఱయుం
దటముగఁ దాల్చియల్ల నదు • దెంచెఁగుమారమహీపతీంద్రుఁ డుట్టా.

చ. జనకుని కేలుపట్టి జగ • జంపుఁగుశాయియుఁ బట్టుఢట్టిఁ బ
చ్చని కుతినీరుమాలలఁతి • సన్నపుఁ జిన్నెల కాలిజోడునుం
దనరఁగఁ జిన్ని మన్నెదొర • తమ్ముఁడ! రమ్మని ముద్దరన్నలుం
జనువునఁ బిల్వఁగాఁ గదిసి • సస్మితుఁడై మురిపెంబునూపుచోటా

మ. సుతులం దేజుల నెక్కి వెల్వడుఁడటం • చుం బ్రేమచే నన్నృపా
పతిరాయప్రభుఁ డానతీయఁగ జగా • పల్లఁపుటాంగన్నయుం

జతనంబొప్పఁగఁ జిన్నితమ్ముని విభా ♦ స్వదీప్తి నెక్కించి యా
త్మతురంగంబుల నెక్కి-వారలయిత ♦ త్పార్శ్వంబులం డాయుచోన్.

సీ. గటితంబులగు తళుకు ♦ పటికంపుఁ బిడిగుబ్బ
లలరొందు పొల్పు త ♦ ల్పుల బెడంగు
వ్రాసిన మృగపక్షి ♦ ఫల పుష్ప తరు లతా
ప్రతిమలతోడి య ♦ ప్రతిమభంగి
ముత్తెంపు మొత్తంపు ♦ గుత్తుల గుత్తంపు
జాలరుల్వ్రేలు న ♦ స్రరుల డంబు
నుద్దిఁగానఁగరాని ♦ నిద్దంపు టద్దంపుఁ
గవగూళ్ళ ముంగిటి ♦ కడమెఱుంగుఁ

నొక్కిఁ దోసిన గవిసెన ♦ పసిఁడిమొసలి
వాల దండెలు బాలీసు ♦ పగుసుపుదిండ్లు
జాళువా సంకెలయుసగూ ♦ జాకటారిఁ
బరగు నొక కొత్తరంగు స ♦ వారిఁ దెచ్చి. ౩౫

గీ. నడుములు బిగించుకొని బెస్త ♦ లమగుజోడుఁ
గొనఁగ నొక్కఁడుఁ గొందఱు ♦ వెనుకదండ
రొత్తుకొని యాయితంబయి ♦ యెదురుచూడ
నల్లన మహీపతీంద్రుఁడం ♦ దధివసించె. 36

ఉ. చవ్వన మువ్వురుందమికి ♦ స్వస్వతురంగము లెక్కనంతలో
నెవ్వరికెవ్వి యివ్వియని ♦ యేర్పడియుండెనో యట్టి యానముల్
దవ్వుల వేచి యుండుతఱిఁ ♦ దప్పక వజ్జల సజ్జితంబుగా
నివ్వటిలంగ సేవకులు ♦ నిల్పఁగఁ బొల్పుగఁ డాసి యంతలోన్. 37

ఆ. తగినట్టి వేషములబం
దుగులగు నారులున్ధ్రసీలు ♦ నుండఁ బోట్లనె
నుఁగులౌ పయి గట్టీములట్టి
నాగినకోరి స్వస్వజనము ♦ లోరగ నిలువఁగ. 38

ఉ. సోవిదులంత నందను హా ♦ సోదు పరాకని చాచ్చరించుచు ను
చ్చావచ సూర్యరావములు ♦ ... వినవచ్చుచుండ నా
నావిధ గద్యపద్యముల ♦ నంబుల వంది జనుల్ నుతింపఁగా
నావిధమండలంబునగ ♦ రాపణవీథుల నుండి వెల్వడెన్. 39

ఉ. క్రేవల జల్కృపిలతుల ♦ సంపుల సంపులు గాంగ్రసౌధ శ్రా
లావళి విన్నపంబులను ♦ నంతట నింతులు పుష్పవృం
దావుల బన్నిహాసులచే ♦ దన్మునిమంచుచు మాగయానశ్రీ
లావిభవంబు డంబుగఁ జే ♦ లంగలరింగ సరోజ నృపాలమున్. 40

ఉ. అల్లన నేగి మాధవుని ♦ స్యందన పుష్కరిణీవనంబులం
దెల్లవినోదముల్గనుచు ♦ నిల్లదయింపకమున్నె దివ్వెటీల్
కొల్లగ నివ్వటిల్లగను ♦ గోటకు నేగిరి మోచ్చువారలు సం
దిల్లఁగ రాజమార్గమున ♦ దగ్గనఁబోవులు లేచి నిల్వఁగన్. 41

సీ. వంకర సిగలపై ♦ వాలుగా నొకచెంప
మలచి చుట్టిన తోపు ♦ తలరుమాళ్ళు
నెడమచెంపలు దాఁక ♦ నిడుదమైకనుపట్టు
బలుపచ్చ ఱంకొన ♦ బావిలీలు
ముంజేతిపైఁ జాటు ♦ మొనసిన పలకల
వన్నెతకు పావ పైఁడి ♦ వలయములును

దీర్ఘమైన తెలిమొగ్గ • తీఁగందులునిపిన
చుట్టు చెంగావిడాల్ • పుట్టములను

నేళ్ళనిరుమూఁడు గుత్తంపు • వెండిచుట్లు
పాదవు రూపులు నొప్పారు • పురుషులిట్లు
రెలమిముదుసలి బోనగ • త్రైలు పిఱింద
దెసగ నిర్వురు నిల్వ నా • ద్రికవసింప. 42

ఉ. వారలవేషము ల్గనఁగఁ • బశ్చిమదేశజు లట్ల తోఁప నె
వ్వారిజనంబొ యిచ్చటకు • వచ్చుటకుం గత మెద్దియొకొ యే
యూరు నివాసమో యొచటి • కో చనుచుంచును నిల్చి యవ్విభుల్
చేరువ సేవకుం గని వ • చించు నుడుల్ విని క్రొత్త మానుసుల్.

సీ. హస్తము ల్మోడ్చి యి • ట్లని విన్నవించిరి
దేవరలార! మా • దేశ మిచటి
కిర్వది యామడ • నెసఁగు పశ్చిమరాష్ట్ర
ములను గృష్ణాగోత • ములకు నడుమఁ
దగుపూను రాజధా • ని రహించు నెల్లంకి
వారి భృత్యులము మా • వచ్చినట్టి
కృత్యంబు నెల్ల ల • క్ష్మీవెంకయాంబమ
మ్మేలు దేవేరి యి • మ్మేలికమ్మ

ముందుగా నందుకొని యంత • నందఁడుకును
బొందుగా నందఁగల యర్థ • మును వచింప
వ్రాసినట్లు జగన్నాథ • రాయవిభుఁడు
మా యొడయఁ డానతి యొసంగి • మమ్ముఁ బనిచె. 44

క. అనినఁ గుమార మహీపతి
జననాథుఁడప్ప నవ్విభునానను ◆ సంతోషము మీ
దను దెంచుట నిందుఁ బంపిం
దని తనయులఁ దాను బోని ◆ కల్లన నరిగెన్. 45

ఉ. అంతట దేవి తజ్జనస ◆ మాగమనంబు నెఱింగి చేటికా
కాంతల నిద్వరం బిలిచి ◆ గ్రక్కున వచ్చిన బోనగత్తెలన్
సంతసమొప్ప నంత్రిపురి ◆ చక్కని కెంగానితీర భృత్యులం
ప్రాంతమునందుఁ బొందిన సు ◆ వారపుఁగంబళ్ల వసింపఁ బంచినన్.

క. ఆ నిశి నుత్సవముల
స్నానంబుల భోజనముల ◆ శయనంబుల న
మ్మానసు లాదృతు లై యి
న్యాన సుఖావాప్తిఁ గనుచు ◆ నుండఁగ నిటటన్. 47

క. దొరలెల్ల నెవ్వరెవ్వరి
యిరవుల జలకంబులాడి ◆ నృపదత్తాంబరములన్
ధరియించి భుజించి వరా
స్తరణములగు తల్పములను ◆ శయనించినవారున్. 48

ఉ. నిద్దుర రాక రామధరణీవిభుఁ డాప్తులఁ గలంచి నిట్లు నేఁ
డెద్దియొ గోష్ఠి రాఁగ హిత ◆ వృత్తి వివాహపుమాటఁ దెచ్చిరే
ముద్దులుముచ్చట లెన్నటిపి ◆ పొందుగఁ జిన్నటనాఁటనుండియుం
బుద్ధులు సుద్దులుం గఱపి ◆ పోషించిన పెద్దలు వద్దయుం డమిన్. 49

చ. అది యటులుండ స్వైరిజను ◆ నవ్వాడు వెంటియ నేఁడొ గేహా వ
చ్చెదుగదె యంచు నవ్వయువ ◆ చించుటబందుగులంపు సేవకుల్

ముదుసలి బోనగత్తియలు ♦ మున్నుగ వచ్చుట యుత్తపేరను
న్నదియిదె మేలికమ్మయని ♦ నమ్ముఁగఁ బల్కుట మేలుఁదెల్పెడిన్.

చ. ఎవ్వరికన్యయో గుణము ♦ లెట్టివొ రూపవిలాస మెట్టిదో
యెవ్వరిఁ గూర్చి వచ్చిరొ యి ♦ దెంతయు నన్ను గుఱించి యైన మా
యివ్వయి నత్తయున్ మఱియు ♦ నయ్యయు నేమని యానతిత్తురో
యువ్విళులూరు నాహృదయ ♦ మున్న తెఱంగు నెఱుంగ నంతకున్.

ఉ. అత్తకు బావకుంతులఁట ♦ యామెకు సమ్మతమైనచోట నీ
బిత్తరి ప్రాయపుంజెలులఁ ♦ బెండిలిసేయఁ గడంగి వీరలో
కోత్తరుఁ దర్కిలిం బ్రతిన ♦ నూనినవాఁడఁట వ్రాసినట్టి య
య్యుత్తరమందు నేమిగల ♦ దో యది యెల్లియొ తెల్లమౌఁగదా.

సీ. నను నీయభిప్రాయ ♦ మును దెల్పుమన్నచో
నేమంచు నుత్తరం ♦ బిచ్చువాఁడ
నీఱుకూరకయున్న ♦ నిది యేటి సిగ్గంచు
నవ్వనవ్వంగ నే ♦ మనెడువాఁడ
నా తలంపిది యంటి ♦ నాస్వతంత్రుఁడవైతి
వనిన నేమంచు మా ♦ ఱాడువాఁడ
మీచిత్తమంటి నా ♦ తోఁచినగతి నాచ
రించిన నేరీతిఁ ♦ దిప్పువాఁడ

ననుచుఁ బెక్కువిధంబుల ♦ నానుఁ గాన
టంచు బహుపూర్వపక్షసి ♦ ద్ధాంతకోటు
లెంచి తనలోనఁ దానె కా ♦ వించుకొంచుఁ
గన్నుమూయక రేయెల్లఁ ♦ గడపె నతఁడు. 53

సీ. అంతటఁ [illegible] సమా • [illegible] బుగఁ [illegible]
బంతిప్రసంగమున [illegible] • [illegible]
న్నంతట బం[illegible] • [illegible]
య్యింతులలోని [illegible] • [illegible] గాక.

క. [illegible]
న్నన [illegible] • [illegible]
[illegible]
గని తనయున [illegible] • గని మ[illegible]. 55

గీ. తిరుగఁ దగ్గి [illegible] మోమున
దొరల నటు నున్న • దొరలఁ గాంచి
యోనతిచ్చి [illegible] బామహా[illegible]
[illegible] • [illegible] జూపి. 56

మ. వినుమీ యో[illegible] • [illegible]
[illegible] • [illegible]
[illegible] • [illegible] యో
[illegible] • [illegible]. 57

క. అని మన [illegible]
మనమునఁ [illegible] • మన [illegible] వా
[illegible] ము[illegible]
తనవంక చూచెనుసట్టి • దానసకానన. 58

క. అయ్యవతులు వరుసను చెం
కయ్యంబయు మంగయుంబ • యనియును మఱి చె

ల్లయ్యంబయి నటు యిటు మన
వియ్యమునై నెయ్యమొదవ • వేడుకపడరో. 59

క. నాపుట్టినింట నొకరి-తె
యేపాటిదయైనఁ బిల్ల • యెవరికి నైనన్
నాపౌత్త్రిల కెనయగునది
నూపట్టఁ దలఁచు నెయ్యురుల • చుట్టజికింబున్. 60

క. మనసీతయ్యయు నేనున్
ఘనమగు నొక వంగడమునఁ • గా వేజన్మిం
చినవార మట్లుగావున
ననునాపిడ గౌరవంబు • నను దలఁచుమదిన్. 61

శా. సూనుప్రాయులు గాఁగఁ బెంచితిని భ్రా • జ్ఞల్గాఁగ నాయన్నసం
తానంబొంచుగ చిన్నవాండ్రె నెనమం • డ్రిన్ వారిలోఁ బెద్దయౌ
వానిన్ వెంకటరాయనాముని మహీ • పాలాగ్ర్య నానాకళా
నూనప్రజ్ఞుని బెద్దపిల్లకెనగా • నూహింతుఁ జిత్తంబునన్. 62

శా. నాపౌత్త్రాగ్రణి పూర్వరాజసమవి • జ్ఞానాది నానాగుణ
శ్రీపూర్ణుండవతారమూర్తి కలవ • ర్ధిష్ణుఁడు సత్కీర్తికిం
బ్రాప్తోరామయతండ్రి వానికెనగా • భావింతు నమ్ముంగయున్
వ్యాపింపంగ సమకీర్తిమించు నలదాం • పత్యంబు సాపత్యమై. 63

క. పిల్లదయగు చెల్లయ్యను
వల్లభునిఁగాఁ గూర్చవచ్చుఁ • బర్యాయము చే
నెల్లగుణంబుల చేవ
ర్ధిల్లెడు మన సూర్యరావు • శ్రితపింత భావున్. 64

మ. అని సందేహంబున నిశ్చయించుకొని భూ ♦ వరయుగ్మంబు తాఁ దెల్లవా
రిన వెంటం దన పుత్త్రికిం బౌత్త్రులను బు ♦ త్త్రిం గూర్చఁ బిల్పించి మం
గళమందుంచి యుపకంఠసీమ నా ♦ శ్లోకముల్ చెప్పి తల్లి య
ల్లనఁ దన్ లక్ష్మీకాంతునకుఁ గచ్చి పాల్ జన ♦ ల్లాపంబు గావించుచున్. 65

మ. మనసీతయ్యయు నాయమభర్తయును సం ♦ బంధప్రీయానన్యత
మన సేరన్విశ్రాయించినాముగదక ♦ మ్మర్దాని శాత్త్ర్యమీ
రును నిన్నుగ్నినట్టిదే మాటలపా ♦ సుప్రస్వాంగి నింతేల చే
మని వత్త్యుత్తములైయున్నదియే ♦ యావశ్యకంబు తెల్పు మనన్. 66

వ. అనినఁ దత్పుత్త్రికయగు లక్ష్మీదేవి కోయంబ యిట్లని చెప్పె.

సీ. ఆయుపతీమణుల్ ♦ మాయుత్తమాంగముల్
యుచితప్రేష్ఠులు గాన ♦ నస్మత్పితయు
నీపుత్త్రరత్నముల్ ♦ నాపుత్త్రికలకుఁ బా
రలు గాన నస్మదీ ♦ యులు గనుక్క
యుభయుల సంబంధ ♦ మునకు దేవుని సా
కధికమౌ సంతోష ♦ మావహిల్లు
ననిచేకొనియుక్క సే ♦ యుగనేల మీ కొక్కలుం
గని లోకధర్మము ♦ ల్గలవటుమ్ము
నీకుటుంబంబున కెఱాదు ♦ నిఖిలబంధు
వితతియును మెచ్చఁ దగిన వి ♦ వేకవతివి
గాన నీచిత్తవృత్తిపగ్గ ♦ కారముగను
జేయుమని తెల్పెఁ దిన యభి ♦ ప్రాయమిట్లు. 68

వ. అంతఁ గుమారుండగు కుమారమహీపతి రామవిభుఁ డిట్లనియె. 69

శా. తల్లీయిప్పటికీతనూభవులకుం ♦ దనికంప మేనరకపుం
పెల్లిల్లాడఁగ రారు కన్నియలలో ♦ నెల్లంకివారింట శ్రీ
మల్లీలాకృతు లిచ్చెదు త్వోలయు సం ♦ బంధంబు వేఁబొందునా
యుల్లంబుం జనియింపఁజాలదఁక మీ ♦ యుద్దేశ మెట్లున్నదో. 70

చ. అని తనపెద్ద లిర్వురు ని ♦ జాత్మల వృత్తులు వెల్లడించిన
న్విని చెలునప్పునన్ని తగ ♦ నే మనమొందఁగ మెన్నియెన్ని నం
బనుపడునే వధూవరుల ♦ భావ మెఱుంగక పెండ్లియత్నముల్
పనిగొని సేయఁగా వయసు ♦ వచ్చిన పిల్లల కెల్లభంగులన్.

సీ. రూపమెట్టిదియొకో ♦ చూపింపవలెనంచు
మానసంబులను సం ♦ భ్రమముకొంత
గుణములెట్టివియొకో ♦ గణుతింపవలెనంచు
డెందంబులందుఁ దో ♦ చిలుట కొంత
తెలువు లెట్టివియొకో ♦ తెలియఁగావలెనంచు
హృదయంబులను దత్త ♦ రిలుటకొంత
వంశ మెట్టిదియొకో ♦ పరికింపవలెనంచు
భావంబులను వేడకఁ ♦ బడుటకొంత
మఱియు సిరులెంతటివియొకో ♦ యెఱుఁగవలయు
ననుచు నెమ్మనములఁ గుతూ ♦ హలము కొంత
గలిగి యన్యోన్యమును సము ♦ త్కంఠ పెరయు
లాఁతి చుట్టరకమునను జ ♦ ల్వయు వరుండు. 72

క. అని తనదు పెద్దమనుమనిఁ
గని యో మాతండ్రి నేఁడు ♦ కల్యాణకళా

ఖనినై చక్రిని గొలువునఁ
గనుపట్టెదుసుమ్మి సంజ • కంజారివలెన్. 73

చ. అనవుడు గుట్టు బిగ్గ విన • యంబున మోమునఁ దోఁప నావడం
తిని గని యాతఁ డిట్లనియె • నేటి భవద్వచనంబు లెల్ల విం
టినిగద యన్న యుత్తరము • నేనిదునట్టిదటంటివమ్మ దానికిన్
పూనరఁగ నెట్టిదో తలఁప • కుందువఁటమ్మ దటమ్ము గామదిన్.

గీ. ఆమె మేనయత్త • యాయన చిన్నయ్య
యయ్యఁ గన్నయత్త • యువ్వ వీవు
మేలుఁ గూర్ప నాకు • నీకంటె నెవ్వార
లింతకంటె మేలు • నెద్ద యగునె. 75

క. పెంచితిరి పెండ్లి సేయఁద
లంచితి రది మేలుగాఁద • లంపక యేమో
యంచు నిరసించువారు ప్ర
పంచమ్మునఁ గలరఁటమ్మ • భావించంగాన్. 76

ఉ. చేసిన వృద్ధి నన్నడిగి • చేసితిరే యిఁక నన్నుఁ గోరఁగా
నీసరి శౌర్యవైనఁ గుల • వృద్ధులు గల్గఁగఁ జిన్నవారలే
వానిఁ దోలంగి తమ్ము మన • వంగడపుంగొమరుల్ స్వతంత్రులై
వానవతుల్య వైభవము • వచ్చిన నియ్యకొనంగఁ జొచ్చిరే. 77

క. అన నీవు రాజవయ్యా!
నను సామాన్యుఁడుగఁ గనుట • నీతియఁటయ్యా!

తనకు రుచింపని నుడులకుఁ
గొన ముక్కుఁ డ గాదఁటయ్య ♦ కొఱకొఱ వతికిన్. 78

క. అన నామె కాతఁడిట్లనె
నను సామాన్యుఁడుగఁ గనుట ♦ న్యాయమఁటమ్మా
మును పెద్దలమాటలఁ గై
కొనకే పని నేనె చేయఁ ♦ గోరితినమ్మా. 79

శా. గాంధర్వంబో స్వయంవరంబో యిదిలో ♦ కఖ్యాతిస్వాతంత్ర్యధా
రంధర్యంబు వహింపఁ బట్టమహిషీ ♦ వైశ్రీవేయపుందంతువుం
బంధింపన్నమకట్టు వేళ స్వజనోపశ్లాఘ్యమౌనట్టి సం
బంధంబొప్పుగఁగాని యోరికి యినన్ ♦ స్వైరక్రమం బొప్పునే. 80

క. మీచిత్తవృత్తి యిందుల
కేచొప్పున నొప్పునట్టు ♦ తేర్పఱుపుఁడు మీ
రోచించినయది కల్యా
ణాచరణోచిత నిరూఢి ♦ నలరెడుఁగాఁడే. 81

చ. అని తనయింటి పెద్దలకు ♦ మంతయు నుంచి సమంచితోక్తులన్
మనుమఁడు విన్నవించినఁ గు ♦ మారుఁ గుమార మహీపతీంద్రునిం
దనయను వెంకయాంబను ము ♦ దంబునఁ గన్గొనియింత యొప్పు నే
మనకులమౌళి పెంపనుచు ♦ మక్కువఁ జూపుచు నామెయిట్లనున్.

క. వెల్లంకివారి పిల్లలు
నల్లలితాకారరూప ♦ సౌభాగ్యకళా

. సల్లాప వ్యాసంగముల తో సం
పద్దీలా రమ్య సౌమ్య • మాటలని విలసిల్లె. 83

వ. కావున. 84

మ. మనమువ్వారలమును గొంత [illegible] న • ప్యాగ్రిణి [illegible]
జని యాకన్నెల భవద్బంధు [illegible] • [illegible] సౌశీల్యముల్
గని రాజాప్పగుఁ గాన భవద్గృహ [illegible] • [illegible]
ప్రమని సేవింప నెపంబున న్వడఁ బ • [illegible] బగుట.

సీ. ఆవాలందులలోన • నగ్రజయగు వెంక
యమ్మ నాకును మేన • యత్తడగుదు
విలసిల్లు చెలికాని • వెంకటరాయని
కలికిగా రెండవ • కన్నె యయిన
శ్రీ మంగయాంబికా • సీమంతినీమణి
నీవిభు పట్టంపు • దేవిగాఁగ
సంబంధముల నిశ్చ • యంబొనరించి క
ల్యాణోత్సవంబు నీ • వానమునఁ

చేయుటయుఁ జిన్నకన్నెయుఁ • బల్లయమ్మ
నవలఁ గొన్నాళ్ళు జనఁగ జ • నార్దనునకుఁ
బట్టమహిషిగ నొనరించు • భారమంచుఁ
జెప్పి రావచ్చుననుకొన్న • చిన్నలున్న. 86

రంగద్గతి మనమటు సే
యంగన్మంగళ మొసంగ • స్వార్థము తీర్థం

బుం గలసి వచ్చుఁ గావున
నంగనలంగనఁ జనంగ • నగు శీఘ్రముగన్. 87

క. ఇవ్వటికి వారిలెంకల
నొప్పుగఁ గతిఁ దనిపి యనిపి • యూహించిన యీ
చొప్పున నొప్పగఁ దప్పక
యప్పైనను నేగ నెఱప • నగుఁ దొలుదొలుతన్. 88

మ. అని యీతీరునఁ గైనమున్నెఱపఁగా • నంగీకృతింజేసి యం
తనెమౌహూర్తికనిశ్చితంబగుముహూ • ర్తంబందుబంధూత్కరం
బనుగశ్రేణియు గంధసింధుర జవా • ద్యుత్సైంధవారూఢులై
తనవెంటం జనుదేరఁగా నెడలెఁ ద • త్కన్యావలోకార్థమై. 89

క. సరియానంబునఁ దనకూఁ
తురు లక్ష్మీవెంకయాంబ • తోడన రాఁగా
నరిగె మఱికొంద ఱంతః
పురకాంతలు నుచితయాన • ముల నేతేరన్. 90

క. వెలువడి భద్రనిమిత్తం
బుల నెడనెడఁ గనుచుఁ దొలుతఁ • బురమార్గముచేఁ
గుల దైవతముల హితకా
రుల మాధవ కుక్కుటేశ్వ • రులఁ గొలిచితగన్. 91

గీ. ప్రథమ వసతిగఁ దమపూర్వ • రాజధాని
యైన చామర్లకోటలో • నధివసింపఁ

దలఁచి నిస్సాణకాహళుల్ ♦ దత్పథంబు
వట్టి చన వేగఁ జొచ్చిర ♦ ప్పట్టణంబు. 92

క. సిరి పరిఢవిల్లఁ దొలుతం
బురోహితుఁడు హితుఁడు వింజ ♦ మూరికులుఁడునై
పరఁగెడు వేంకటరామయ
ధరణీసురవరునియింటఁ ♦ దగ వసియించెన్. 93

శా. అచ్చో రెండుదినంబులుండిరి కుమా ♦ రారామభీమేశు శ్రీ
మచ్చారిత్రుని భక్తవత్సలు హరి ♦ న్మాండవ్యనారాయణుం
బొచ్చెంబింతయు లేని యర్ఘ్యముల చేఁ ♦ బూజించుచున్ మన్ననల్
హెచ్చన్విప్రులఁ దన్పుచుం బ్రజల సం ♦ తృప్తాత్ములం జేయుచున్.

ఉ. అక్కడనుండి వెల్వడి గ ♦ జాశ్వ భటచ్ఛట తోడఁ గూడ నాఁ
డొక్కెడఁ బల్లియన్వడిసి ♦ యొయ్యన రాజమహేంద్రపట్టణం
బక్కజమైనకల్మిఁ జెలు ♦ వారురువారమఖండ గౌతమీ
న్రుక్కలితోపకంఠరుచిఁ ♦ జూపెడుదానిని జొచ్చి యచ్చటన్. 95

సీ. కోటిలింగక్షేత్ర ♦ వాటి శ్రీకోటిలిం
గేశ్వరు నభిషేక ♦ తృప్తుఁ జేసి
తత్పార్శ్వవర్తి సీ ♦ తారామచంద్రమూ
ర్తికి సమర్చామ చ ♦ ర్చికలఁ గూర్చి
యపమృత్యుభయపరి ♦ హారి మార్కండేయ
లింగేశుఁ జంద్రమౌ ♦ ళిని భజించి
పుష్పగిరిక్షేత్ర ♦ మున గౌతమీదేవి
సకలోపచార పూ ♦ జలను దనిపి

పద్మగిరిసీమసామజ ♦ వరదుఁ వరదు
కూల భూషాద్యలంకృతాం ♦ గుఁడుగఁ జేసి
రావుకులదీపకళిక యాం ♦ భావయాంబ
నాఁటికవ్వీట మోదంబు ♦ ననువసించి. 96

క. ఆతమినందుండి మహా
గౌతమిరేవకడదాఁటి ♦ కనియద్దరియం
దేతమిదీరమివారిజ
నేతమిగులనెగయకుండ ♦ నిలిచిరి నెమ్మిన్. 97

సీ. అతిముగ్ధజానప ♦ దాంగ నాసాశ్చర్య
వీక్ష్యమాణోన్నత ♦ ద్విపకులంబు
ప్రాంతపల్లీశ్రోత్రి ♦ యిస్వస్తివాదము
ఖరితావసథగృహాం ♦ గణతలంబు
ఫలశాకతక్రాది ♦ వస్తువిక్రియ కృన్ము
హుర్ముహుర్ఘోషణా ♦ త్యుచ్చరవము
నేదిష్ఠపురవణి ♦ గ్నిచయసమానీత
వివిధార్థసంపూర్ణ ♦ విపణిభాగ
మగుచు గౌతమి కద్దరి ♦ నధివసించి
యున్నవారల సిబిరంబు ♦ చెన్నుమీఱఁ
బ్రభువులెచ్చోట నెద్దిగా ♦ వలయునంచు
నూహగావింతు రదియందు ♦ నౌదవుఁగాదె. 98

వ. అందుండి వెడలి. 99

క. శమితారణ్యకభయముగ
నమితార్భటిఁగతివయుఁప్ర ♦ యాణంబులన్

య్యమ వీయవు వారల రా
జ్యమును సమీపించి వార్త ♦ లంపించుటయున్. 100

సీ. చిక్కని బురకాల ♦ శిబికలనసియించి
యిరువుఁగ దేవేరు ♦ లెదుటనరుగ
సుతులు మువ్వురు మదో ♦ ద్ధత గజారూఢులై
యిరువంకలను వెన్క ♦ నరుగుదేర
హితబాంధవామాత్య ♦ తతిచుట్టునారక్ష
జతురంగములనెక్కి ♦ చక్కనడువ
బెడిదంపుటడిదంబు ♦ లుదికోని యడియాల
ములఁబూని బలములు ♦ బలసిరాఁగ

నడుమఁగడు మేలి ముత్యాల ♦ గొడుగునీడఁ
గుందనపు టందలమునందు ♦ నందమొప్ప
నగుచుఁగూర్చుండి శ్రీజగ ♦ న్నాథరాయ
నృపకులాగ్రణి యెదురుగా ♦ నేగుదెంచె. 101

శా. కన్యారత్నములప్పుడప్పగిదిను ♦ తక్రంతన్నిజాకార సౌ
జన్యశ్రీశుభలక్షణాదికపరి ♦ క్షాలాలసస్వాంతరై
యన్యూనంబగు వైభవంబలర భా ♦ వయ్యాంబ యేతెంచుటన్
ధన్యత్వంబును గంటిమంచు మువురా ♦ త్మన్ మోదముం జెందుచో.

క. భావుకతరరేఖాంకుఁడు
రావుకులోత్తముఁడు నన్ను ♦ రాణిగమదిసం
భావించుట నిక్కంబని
దావేమరు మంగయాంబ ♦ తలఁచున్ మదిలోన్. 103

శా. అసమ ప్రాభవ పీఠికానగరరా ♦ జ్యశ్రీపదాధీశుఁడు
ల్లసదౌదార్యుఁడు రామరాయ నరపా ♦ లస్వామి దేవేరిగా
వసుధం బాహువుఁ జేర్చు కంటె మునున ♦ న్వామాంకముం జేర్చియుం
పెనఁగం గైకొనకున్న శ్రీరమకృపా ♦ వృత్తిం గటాక్షించినన్. 104

ఉ. చక్కఁదనంబునన్ సుగుణ ♦ సంపద మువ్వుర మొక్కతీరుగా
నొక్కట నొక్కెడన్ వెలసి ♦ యున్ననుఁ జెల్లెలు చాలఁబిన్న మా
యక్క యొకింత పెద్దయగు ♦ నవ్విభుకంటెను దానఁ జేసి పె
న్మక్కువ నీసుజోడయిన ♦ నన్నె వరింపక యున్నె ప్రేమలోన్. 105

క. ఆవిభు నౌదార్యగుణం
బావిభు చక్కందనంబు ♦ నావిభునికళా
ప్రావీణ్యము భావింపఁగ
నావిభునకు సాటిలేద ♦ టంచును విందున్. 106

ఉ. ఎప్పుడు చూతునో రమణు ♦ హృద్యతరాకృతి రాజమార్గమం
దొప్పగు నందలంబున స ♦ మున్నత వైభవ లీలరాఁగని
య్యుప్పరిగెంగవాక్షమున ♦ నుండి జనుల్ సనుదెంచునంతలోఁ
దప్పక రెప్పలార్పక ము ♦ దంబునఁ గౌతుకవాసరంబునన్. 108

సీ. రాజ్యాధికారము ♦ దా్రిముద్రికాధార
ణాధార దీక్షిత ♦ రాంగుళికము
బలికర్ణ జీమూత ♦ వాహనాదిసమాన
దానధారాధౌత ♦ ధౌతతలము
జలజాత జలజాత ♦ కులిశాంకుశ రథాంగ
హలముఖ్య భద్రరే ♦ ఖాంచితంబు

నధిగతద్వాత్రింశ ♦ దాయుధవ్యాపార
కేళీకళాలబ్ధ ♦ కిణగణంబు
సరసిజాభంబు నగుమనో ♦ హరుని కేలు
లీలమైనాదు కెంగేలఁ ♦ గీలుకొల్పు
భాగ్యము కొలంది నాళ్ళలోఁ ♦ బడయఁ గల్గు
శ్రీమహాలక్ష్మి కృపఁ గటా ♦ క్షించెనేని. 108

శా. ఏలాతీరవనీవిలోకనముహు ♦ ర్లీలావిహారంబులం
దేలాపూగలవంగనాగలతికా ♦ వీక్షావినోదంబులం
దేలాలిత్యముగాంచి సంతసిల నెం ♦ తే శ్రీకృపం బూనె నే
నేలానన్నుఁ బరిగ్రహింపఁడు త్రిలిం ♦ గేలావిభుం డర్మిలిన్. 109

ఉ. చారుసుగంధగంధఫల ♦ సౌరభసారభర ప్రసూనమో
చారుచిసంస్తవోక్తులఁ బ్ర ♦ సన్నతనైరమఁ జూడుకుడ్త నా
చారుభజింపఁ గోవెలకు ♦ సమ్మతి రమ్మని నన్ను నన్ను తా
చారుఁడు శేఁడుతోడొఁగాని వె ♦ సంజను భార్గవ వాసరంబునన్.

మ. ఫలతాంబూలసితాభ్రకుంకుమనిశా ♦ భ్రాజత్ప్రసూనంబులన్
గలయంగూర్చిప్రదోషకాలములదీ ♦ క్షన్ రాజరాజేశ్వరిం
గులభూభృత్తనయంగుమారజననిం ♦ గోర్కులొల్కనల్సాగ ని
చ్చలుఁబూజింపఁగఁ బంపఁగా నాదవునో ♦ సైరంధ్రికాశ్రేణిచేన్.

సీ. పుడమిదీవులనునే ♦ రెడు దీవి మేటివ
ర్షంబుల భరతవ ♦ ర్షంబు మేలు
ఖండంబుల భరత ♦ ఖండంబు శ్లాఘ్యంబు
దేశంబులఁ ద్రిలింగ ♦ దేశము మణి

యేటితీరముల నే ♦ లేటి తీరము మిన్న
నాళ్ళలోపలను బ్రో ♦ ల్నాడు మేలు
మండలంబుల భీమ ♦ మండలం బధికంబు
పురములలోఁ బీఠ ♦ పురము మేలు

దాని కేలిక యగువాని ♦ ఱేఁడుగాఁగఁ
బడయఁగల నోము లేఁ దొలి ♦ బాము నందు
నోచియుంటిన రేని మ ♦ నోరథంబు
శ్రీకృపాదృష్టి సఫలతఁ ♦ జెందకున్నె. 112

సీ. హిమవాలుకా గంధ ♦ సుమమాలికాదు లే
ర్పడఁ గుంతిమాధవ ♦ స్వామికనుపఁ
బృథుధూప దీప నై ♦ వేద్యాది పూజార్పణ
వస్తువు ల్కుక్కుటే ♦ శ్వరున కనుప
ఫలపుష్ప తాంబూల ♦ ముల దక్షిణలతోడ
వృద్ధవిప్రులను రా ♦ వించియొసఁగఁ
గుంకుమంబు హరిద్ర ♦ కూర్పాసపట ఖండ
ములఁ గూర్చి పురపురం ♦ ధ్రులకు నిడఁగఁ

ప్రాణనాయకు నానతి ♦ వడసి వినయ
మానితాచార పరిచారి ♦ కాని కాయ
మునకు నియమించి మించిన ♦ ఘనత నెఱపి
తనియు నెప్పుడొ నిత్యవ్ర ♦ తంబుగాఁగ. 113

ఉ. ఇవ్విధి నవ్యభూమణి య ♦ నేకవిధంబుల నెమ్మనంబునం
దవ్వల జేని సాటియగు ♦ నవ్విభుపట్టపు దేవి నాదునం

చువ్విళ్ళులూరుచుండఁ జెలి ♦ యొకర్తె యకర్తెడికేగుదెంచి యో
జవ్వని యొంటినుంటకిటు ♦ సౌధమునంగత మేమియొయ్యెడన్. 114

క. మనవారు బంధుల నెదు
ర్కొని వారలనెల్లఁ దోడి ♦ కొనివచ్చుహొయల్
గనుపట్టు గజహయాదులు
చనునప్పటికంటె హెచ్చు ♦ సంఖ్యయగుటచేన్. 115

శా. వింటే నెచ్చెలికాహళీరవమదే ♦ వీతెంచు వాద్యంబుల
న్వింటన్ మించుచుఁగంచు గీచినగతి ♦ న్నిస్సాణనిర్ఘోషమా
వెంటన్వింటధణంధణార్భటులఁ గ ♦ ల్పించుం బ్రతిధ్వానమా
వెంటన్ వీనులకింపుఁజేయు శిబికా ♦ భృచ్ఛీర్ష హోహోధ్వనుల్.

చ. అరసితె జాలమార్గమున ♦ నల్లనెయల్లన వీచు వెల్లచా
మరములు కేతనంబులును ♦ మౌక్తికపుంగొడుగుల్ హొరంగు బం
గరపు మెఱుంగురంగు శిబి ♦ కాతతు లిట్లరుదెంచు దవ్వులం
బరిజనపౌరజానపద ♦ వర్గము చుట్టును మూఁగితోడరాన్. 117

మ. అనిచూపించెదునంతలోఁ గ్రమసమా ♦ యాతంబులై యానముల్
వనితాధిష్ఠితముల్ స్వమాతృయుగళీ ♦ లాచంద్రశాలాంతికం
బునశుద్ధాంతముచెంత నిల్వఁ బురుషుల్ ♦ పొల్పొందు నయ్యైస్వవా
హనముల్ డిగ్గిరి దేవిడీకెదురుగా ♦ నంతంతనర్హస్థితిన్. 118

క. అంతట నంతిపురంబున
నెంతయు సంతసనలవింత ♦ లెసఁగు గృహములం
దింతులఁ దగు విడుదుల సా
మంతుల నివసింపఁజేసి ♦ మహిపతి యంతన్. 119

ఉ. మజ్జన భోజనాదుల స ♦ మగ్రముగాఁ దనియించి యామ్రహీ
భృజ్జనమౌళి నాఁటికి మ ♦ హెవ్వియ గోష్ఠులొనర్చ కర్శిలిం
దజ్జనసంఘమెల్లను గ ♦ తశ్రమమున్నిరసించునట్లు ప
లుకజ్జములన్ రసాయనము ♦ లన్నమకూర్చెను బెక్కుభంగులన్.

ఉ. అంతట నామె యున్నయెడ ♦ కక్కయుఁ జెల్లెలునేగుదెంచి య
త్యంతముదంబునం గలసి ♦ యచ్చట నుండఁగఁ దల్లి వారిశు
ద్ధాంతముఁ జేరఁ దెమ్మనుచు ♦ దాసిక నొక్కతె నంప వారల
భ్యంతర మందిరంబునకు ♦ నందఱు నేగిరి దాని వెంబడిన్. 121

శా. ఆరేయిన్ సుఖనిద్రఁ జెంది మఱునాఁ ♦ డర్హక్రియల్ దీర్చి చె
ల్వారన్ విందుల నారగించి ముదిత ♦ స్వాంతంబుతో నందఱున్
రారాజద్గతి నున్న-వేళ స్మితవ ♦ క్త్రశ్రీ దలిర్పన్ మహా
దారత్వంబున భావయాంబ యల సీ ♦ తయ్యాంబతో నిట్లనున్.

శా. ఏరీ నీదు కుమారికామణులు రా ♦ రేమమ్మ యిచ్చోటికి
న్నారిం జక్కని చుక్కలంచు వినుచుం ♦ టం జూడఁగా వేడుకల్
దోరంబయ్యెఁగదమ్మ యమ్మగువలం ♦ దోడ్తెమ్మ వేగమ్మనన్
స్మేరంబైన ముఖమ్ములో నరిగెఁ బే ♦ ర్మిం దానె సంతుష్టిమై.

ఉ. బంగరుబొమ్మలో కుసుమ ♦ వల్లరులో తొలుకార్మెఱుంగులో
రంగున మార్దవంబున చెలు ♦ రంగున నీ జవరాండ్రటంచుఁ జూ
డంగలవార లెల్లఁ బొగ ♦ డందగు భంగి నలంకరించి ర
య్యంగనలం జతుర్విధము ♦ లైన ప్రసాధన సాధనంబులన్. 124

క. చెలువంబునఁ గైసేసిన
చెలువలఁ దోడ్తెచ్చె వాణి ♦ సిరి శర్వాణిం

దలఁపించువారి వారిజ
దళలోచన సీతయాంబ • తన కొమరితెలన్. 125

ఉ. వచ్చుచునున్నవారిఁ గని • బాపురె యాపురుహూతుఁ డేలు రా
లచ్చికి నెచ్చెలుల్గద వి • లాస కలోపమశోభ నందు లో
నచ్చెరువంది ముచ్చటగ • నారయుమండఁగఁ దల్లి వెంటరా
నచ్చపలేక్షణ ల్కొమరు • నచ్చటికిం జనుదెంచి రొద్దికన్. 126

గీ. వచ్చి తమతల్లియానతి • జ్ఞానయాంబ
చెంతనిలిచిన కన్నెలఁ • జేరఁదివిచి
యేఁ దలంచిన పగిది ని • య్యిందుముఖులు
ముగురువరులకు మువ్వురుఁ • దగుదురనుచు. 127

క. తనలోఁ దనియుచుఁ దనచెం
తన లోపమలోచనలను • దగ నిలిపెను బే
ర్మను జాతరూపపీఠుల
మనుజాధిపు జనకు మాత • మగువల ముగురన్. 128

వ. ఇట్లు నిలిపి. 129

గీ. చిన్నికన్నెలార! • చిన్నారి పొన్నారి
ముద్దుగుమ్మలార! • మువురిపేరు
లెవ్వియొక్కొ వార • లే తాము వేర్వేరఁ
దెలుప వినఁదలంతుఁ • దెలుపరమ్మ. 130

క. అన విని యాషల్లజ్జా
వనత స్మితవదనలైన • వారలఁ గని త

జ్జనని యిది యేమి సిగ్బితిఁ
గొనఁదగునే పేరుఁదెలుపఁ • గోరినమాత్రన్ 131

గీ. ఈమె యెవ్వరనుచు • నెంచితి రిపు న
న్నెట్టు లట్టు లాత్మ • నెన్నవలయుఁ
పెద్ద లెద్దియైన • ముచ్చటగా నడిగిన
నుత్తరంబొసంగ • కునికేతగునె. 132

చ. అనవుడు ముప్పురు న్వచున • నాత్మసమాఖ్యలఁ దెల్పునంత న
వ్వనితల సుస్వనంబులకు • భావ మభావ మతిప్రమోద భా
జనమయి యొప్ప నప్పరమ • సౌమ్యగుణాకృతులం గనుంగొనం
దనమది నిశ్చయించిన వి • ధంబున నుండి రటంచు నెంచుచున్.

వ. వారిలోన. 134

ఉ. మంగళలాంఛనంబుల స • మంచితశీల నెసంగుచుంటచే
మంగళదేవతాకృతి స • మగ్రముగాఁ గనుపట్టుచున్న యీ
మంగయు పీఠికానగర • మండలమేలు నృపాలమౌళి య
ర్ధాంగరమాత్వముం బడయు • నట్టి శుభాంగిగ నిశ్చయించుచున్

మ. తమపేళ్లెవ్వియటన్న మాత్రమున నీ • తన్వంగు లీరీతి వ్రీ
డమొగంబుల్గగ వంచి రీశెవరిచె • ట్టంబట్టఁ గాంక్షింతురో
కోమలారా! యనునంత నెంతమది సీ • గ్గుందాల్తురో యమ్మ! శీ
తమ! యీశీతమయూఖబింబముఖు లే • తన్మాత్రతే చూడఁగన్.

చ. వరుసలనేకము ల్గలవు • వాని నటుండఁగనిమ్ము మాకు నీ
హరిణవిలోకనల్ మనమ • రాండ్రగుదుర్గదవమ్మ! నిక్కువం

బరయఁగ నీసువాని నెన ♦ గ్గై తగు పెళ్ళికుమారు లియ్యెడం
బరగఁ బరిగ్రహింపఁదగు ♦ ప్రాయముఁదోఁచుఁగదమ్మ! వీరికిన్.

వ. అనిన. 137

క. మనుమల పితామహీ నె
మ్మనమున నీమనుమరాండ్ర ♦ మాతామహినై
తనరుచు నెఱుంగవా యి
వ్వనజేక్షణ లెవరిచెట్టఁ ♦ బట్టఁదగుదురో. 139

క. నాతోడికోడలును మీ
రేతీరునఁ దలఁపు నిశ్చ ♦ యించితి రటులే
నాతలఁపును మీయల్లుఁడు
భూతలపుని తలఁపుననుచు ♦ బుద్ధిఁ దలఁపుమీ. 140

వ. అనిన నామె యిట్లనియె. 141

ఉ. చల్లకునేగుదెంచికల ♦ శంబును దాఁపఁగ నేలనాదు మే
నల్లునకుం ద్వదగ్రసుత ♦ నవ్వలికన్నియలన్ ముదంబుతో
భిల్లఁగ మత్తసూభవుల ♦ పెద్దకుమారులకుం గ్రమంబునం
బెళ్ళియొనర్పఁగాఁ దలఁచి ♦ మేమిటవచ్చితిమమ్మ యిమ్మెయిన్.

క. అనియిటు పలికినమాటకుఁ
దనివిన్మిన్నందికొనుచుఁ ♦ దచ్ఛుభవార్తం
దనపతికి విన్నవింపఁగఁ
బనిచెం దనచెంతనున్న ♦ పరిచారికలన్. 143

క. అంతటనచ్చెంతసభా
భ్యంతరమునను న్నయన్న • రాధిపుఁడవ్వృ
త్తాంతము వినియెంతయున
కాంతిలకుంబారితోషి • కంబునొసంగెన్. 144

శా. నా మేనల్లుఁడు సర్వలోకహితనా • నాకార్యనిర్వాహకో
ద్దాముశ్రీచెలికానివంశజుఁడుప్రో • ద్యద్ధర్మశీలుండునా
శ్రీమద్వేంకటరావు పౌత్రులగునా • రింజెప్పఁగానేలశ్రీ
రామారావును సూర్యారావుననునా • రలాంధ్రజ చూడామణుల్.

క. మున్నుగ మేనల్లునకొక
కన్నియ మారాజునకొక • కన్నియఁగాఁ బెం
డ్లినిశ్చయించి యవ్వలఁ
గొన్నాళ్లకు నున్నకన్నె • సంగూర్పనగున్. 146

క. రెండవ దినంబులు నింకిట
నుండి జయత్వెడలియేమ • యోధ్యానిపతిన్
రెండవ వైకుంఠంబన
నుండిన భద్రాద్రిఁ గొలిచి • యురుతర భక్తిన్. 147

చ. క్రమముగ దివ్యదేశములఁ • గన్గొని పీఠపురంబు సొచ్చియం
దమరఁగఁ బిన్నపెద్దలగు • నందఱు నియ్యకొనంగఁ దెల్పిన
ణ్యమగు ముహూర్తనిశ్చయము • నర్చిపురోహిత విప్రముఖ్యయు
గ్మము వెసమీకుఁ దెల్పుటకుఁ • గానిటకంపెదనమ్మ సమ్మతిన్.

క. అనియప్పురిఁ జెప్పిన చో
ప్పున నొప్పఁగ నెదలముదముఁ ♦ బొదలఁగఁ దలఁపు
ల్బనరఁగ నానరఁగఁదమి పెం
చ్చను రెండు దినంబులుండి ♦ సపరి జనముగాన్. 149

సీ. కనక ఘంటారణ ♦ త్కార నాదములోడ
బృంహిత ధ్వానము ♦ ల్వియ్యమందఁ
గింకిణీ ఘణఘణ ♦ త్కృతిరావములతోడ
హేషానినాదమ్ము ♦ లెనసి మ్రోయ
యానభృత్కృత సొబహో ♦ ధ్వానార్భటులతోడ
వందిస్తుతిధ్వను ♦ ల్పొందొనర్పఁ
బాదాతకోలాహ ♦ లోదారరవముతోఁ
దూర్యస్వనమ్ములు ♦ తొంగలింపఁ
గరులు హరు లందలంబులు ♦ కాల్బలంబుఁ
గదలు పోద లెల్ల దకుర్కల ♦ నదిమికొనఁగ
నడవి తెఱవునఁ బుడమి గ్రి ♦ క్కదలనడచె
నెడనెడ కడిందిమెకములు ♦ జుడిగి యడఁగ. 150

గీ. కొంతదూరంబు వెల్లంకి ♦ కులజపౌళి
యగు జగన్నాథ రాయేంద్రుఁ ♦ డాత్మసూను
ముఖులఁ గొందఱ సాగనం ♦ పుటకుఁ బంపఁ
దఱలి వారలు వీడ్కొని ♦ మఱలినంత. 151

క. గురుమను చాణక్యయుగం
ధర తౌల్యధురంధరోరు ♦ నయరీతి సమా
చరణా కరుణాదిగుణ
స్ఫురణా శ్రీసూర్యరాయ ♦ భూపాభరణా. 152


చ. సురుచిరపద్మనాయక వి • శుద్ధతరోత్తమ వర్ణవర్ణితా
సురుజయపాత్ర రేచరల • గోత్రపవిత్ర నిజావతార సు
స్థిరవిభవాంక రావుకుల • సంఘసుధాకర దానశౌర్య భా
స్వరగుణ రామరాయ సుత • సత్తమ సూర్యనృపాలకోత్తమా.

మాలినీవృత్తము.

సుమశరసమరూపా • సుస్థిర శ్రీకలాపా
హిమవదుపమధైర్యా • హీరవిస్ఫారశౌర్యా
ప్రమథితరిపుతేజా • రావువంశాబ్ధిరాజా
సుమహితగుణసాంద్రా • సూర్యరాయక్షితీంద్రా.

గద్య. ఇది శ్రీరామచంద్ర కృపాసాంద్ర కటాక్ష నిరీక్షణ సంలబ్ధ
శతావధానాద సరసతరకవితా విచక్షణ శ్రీమత్కౌండిన్యగోత్ర
పవిత్ర దేవులపల్లి కులపయఃపయోనిధి కళానిధి సీతారామ
శాస్త్రి పౌత్త్ర వేంకటకృష్ణశాస్త్రి పుత్త్ర తమ్మనాభి
ధానాంతర వేంకటకృష్ణశాస్త్రి నామాగ్రజన్మ
త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బరాయ
నామధేయ ప్రణీతంబైన రామరాయ
విలాసంబను ప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.






శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

రామరాయవిలాసము.

తృతీయాశ్వాసము.



శ్రీమత్సుగుణసమాజా
భామా శ్రీమానినీజ • భాస్కరతేజా
ధీమత్కవిజన భోజా
రామేంద్ర తనూజ సూర్య • రాయనిదౌజా. 1

గీ. అవధరింపుము దేవ ది • వ్యానుభావ
యవ్వాలి కథావిధానంబు • నస్మదీయ
గురుముఖంబున వినినదై • ఖరి సమగ్ర
విధిగ నానేర్చుపద్ధతి • విన్నవింతు. 2

శా. ఆమార్గంబున నేగియేగి కనెన్సై • న్యవ్యూహమంటపంబులో
ద్రామద్వీపి కపి ద్విప ర్క్ష హరిణా • ద్యస్త్రబ్ధ రోమాద:

స్తోమాభీల మహాటవీగతి ముహు • స్సారప్రయాణోద్భవ
వ్యాయామ శ్రమఘూనన ప్రవణ శ్రీ • సంశ్రితమిన్ గౌతమిన్. 3

క. తద్దర్శనమాత్రంబున
నద్దయు నుద్దం గనరాని • తనివిం గని యా
ప్రొద్దెల్ల నద్భుతము లొంగి
నద్దేవి యనుజ్ఞ వడసి • యద్దరి విడిసెన్. 4

మ. అదిగో బంగరు రంగనాయకు విమా • నాగ్రంబునం జక్ర మ
ల్లదిగో శంకరు దేవళంబుపయి దృ • శ్యంబౌ త్రిశూలంబు న
ల్లదిగో ముంగిట రామదాస ఘటితం • బా చొక్కపుం గోపురం
బదిగో గౌతమి స్వామికోనెల యదే • వీక్షించి కేల్మోడ్చెడిన్. 5

క. అటు లనుకొను నరి ప్రభులకు
ఘటితోద్భట పటకుటీర • కటకస్థలకుం
భట పటలీ హయచ్ఛటకరి
ఘటయుం గోటవలెం జుట్టుం • గాపయ్యె నిశన్. 6

ఉ. ఆమఱునాఁటి రేపకడ • నావగఁ దీర్థములాడి కూడి స్వ
స్వామిని మున్నుఁగాఁ దరళి • బాంధవ మంత్రిముఖాఖిలప్రజ
ల్సామజ యానపాత్రముఖ • సాధనతీర్ణ సరిద్ఝరీకులై
క్షేమము మీఱ నవ్వలని • కిం జని యందఱు నందు ముందటన్.

ఉ. కాంచి రుదంచితోరు మణి • కాంచనధాతు గుహావిశాలమున్
బంచవటీ తటీనికట • భాగనభోగ శుభాగవల్లరీ
చంచల చంచరీక విల • సద్గరుదంచల కాంతిమండలీ
కంచుకితాభ్రసంచయ ని • కామవినీలము భద్రశైలమున్. 8

చ. కనుఁగొని స్వామిమందిర శి ♦ ఖాశిఖరాగ్రనిఖాతమౌ సుద
ర్శనమునకుం గరంబును ది ♦ రంబగు భక్తిఁ గరంబు లెత్తి మ్రొ
క్కినరుఁ డొక్కఁడైనఁ గనఁ ♦ గా వినఁగా నను గాలినైన లేఁ
డన వచియింపఁగావలయు ♦ నాకలనాథుల మాటమాటికిన్. ౯

సీ. రామన్న విహరింప ♦ రామదాసు ఘటించి
నాఁడఁట పెక్కు మం ♦ డపము లిచట
నవల తానేషా స ♦ మర్పించినాఁడఁట
నవరత్నమయభూష ♦ ణములు హరికి
వాని బిబ్బి లేదు ♦ వారాల తొడవులుఁ
దాల్పఁ బంపిరఁట సీ ♦ తమ్మ కెలమి
సంఘటింతురఁట య ♦ శ్వారావు వారలు
సకలకైంకర్యము ♦ ల్స్వామికెపుడు
నహహా! ప్రత్యక్షవైకుంఠ ♦ మనుచు వినిన
భద్రశైలంబు సేవించు ♦ భాగ్యమొదవె
నీమహాదేవి కరుణచే ♦ నిప్పుడనుచు
మనములను సంతసిల్లి ర ♦ జ్జనులు భక్తి. 10

వ. ఇట్లు సభక్త్యున్మేషంబుగా నశేషవిశేషంబుల నయ్యోషాగణభూషా
మణి తన యానంబుం జుట్టువారుకొని యప్పరివారంబు పురివాగిఁ
పరాని కుతుకంబునం జననప్పు డట నెడనెడ భక్త్యావేశ పారవ
శ్యంబున నాడలు మఱచి రామనామసంకీర్తనంబుఁ గావించుచు
మండలపరిచారంబుగఁ బరంజ్యోతిర్భావనా వాహితభగవద్రూ
ప లోహ శాళ స్తంభంబునకుఁ బ్రదక్షిణంబుగాఁ బరిభ్రమించు
భక్తసంచయంబు గొన్నిచోట్ల డంబుమీఱు తంబురంబూనిదా

రమయంబులగు చిఱుతలతోఁ దారస్వరంబులఁ దారకమంత్ర సారంబులగు గేయంబులం బాడుచుండ గొన్ని తావులఁ గొందఱు సకింకిణీ ఘణఘణాత్కార నాదంబుగఁ బాదంబుల నలయంబుగ వలయంబుగ నాడుచు రామదాసకృతంబులగు గానంబులం జేయుచుండఁ గొన్ని యెడలఁ గొందఱు రామదాస బందీవాస మహాయాస నిరాసనాది రామవిలాసంబులఁ గీర్తించుచుండఁ గొన్ని మండపంబుల రామాయణ పారాయణ పరాయణులై శిష్ట జనంబులు గాలక్షేపంబులు సేయుచుండ నాలకించుచు నేగియేగి ముంగిట. 11

సీ. నలువొ స్వరూపంబు ♦ నకుఁ బార్శ్వములయందు
శంఖ చక్రాంకము ♦ త్సారమీఱ
మెఱుఁగారు కఱినన్నె ♦ నెఱ తిన్నియలమీఁద
సున్నంపు చేకలు ♦ సున్న మిగులఁ
బలుతెఱంగుల రంగ ♦ వల్లికల్ దీర్చిన
గృహబహిర్వీధి వా ♦ కిళులు దనర
గుమ్మాల పొదిగిళ్లఁ గోరగా వైచిన
నిద్దంపుటూపు పం ♦ దళ్ళసంగ
దారి నేగుచుఁ జూచినం ♦ తనె ప్రపత్తిఁ
బ్రజకుఁ బొడమించు మహిమ నం ♦ పదల మించు
వైష్ణవాగార వీధికా ♦ వాటి నాక్ర
విపులధామంబునం దామె ♦ విడిసె నెలమి. 12

క. ఆనాఁటికెల్ల నచ్చో
స్థానాచార్యాది కార్య ♦ జనులేతేరం

గా నుచితప్రక్రియ స
న్మానాదులచేతఁ గడపి ♦ మఱునాఁ డెలమిన్. 13

సీ. పావనగోదావ ♦ రీవారియందుఁ దీ
ర్థములాడి ధౌత వ ♦ స్త్రములు దాల్చి
ఫలపుష్పమాల్యాద్యు ♦ పాయనయుక్తులై
పూరుషుల్గాఁ బాద ♦ చారులుగను
స్త్రైణంబు శిబికాస్థి ♦ తంబుగాఁ గోవెల
దరి కేగి యందు నం ♦ దఱును డిగ్గి
ముమ్మాఱు వలగొని ♦ ముదముతో గర్భాల
యమునకు సపరివా ♦ రముగ నరిగి
దేవి తిలకించె నందు దే ♦ దీప్యమాన
దివ్యమంగళవిగ్రహా ♦ ధికవిలాసుఁ
జారు కారుణ్యపూర వీ ♦ క్షణవికాసు
సౌమ్యగుణపూర్తి శ్రీరామ ♦ చంద్రమూర్తి. 14

చ. కనుఁగొని సాగిమ్రొక్కి పుల ♦ కల్మొలకల్మెయినిండఁజూపఁగాఁ
గనుఁగవ సమ్మదాశ్రువులు ♦ గ్రమ్మఁగ నెమ్మిగ భక్తిపారవ
శ్యనియతి దోఁపఁగా నెదుట ♦ నంజలి నెన్నుదుటన్ ఘటించియి
ట్లని వినుతింపఁగాఁదొడఁగె ♦ నయ్యుమయయ్యుమరప్రపూజితున్.

శా. రామా శ్యామలకోమలాంబుధర సు ♦ త్రామాశ్మభాస్వద్వపు
ర్ధామా సేవకచిత్తధామ తులసీ ♦ దామాభిరామా లస
న్నామా శ్రీమహనీయ దివ్యమహిమా ♦ స్తోమా జగద్రక్షణ
స్థేమా దైవతసార్వభౌమ కరుణా ♦ ధీయుక్తిమైఁ బ్రోవవే. 16

సీ. కరుణచేఁ గౌసల్య • గర్భంబున జనించి
ముద్దుఁజూపిన దివ్య • మూర్తిఁ జూచి
ఘనత నహల్యఁ జా • వనురాలిఁ గావించి
యొప్పుఁజెందిన పాద • యుగముఁ జూచి
రమణ జానకి కర • గ్రహణంబుఁ గావించి
ప్రమదంబుఁజూపిన • పాణిఁ జూచి
మునుమున్న హితముతో • ముచ్చటింతు నటంచుఁ
బూనికఁ జూపిన నవ్వు • మోముఁజూచి
యార్తివహించి ప్రణమిల్లి • యభయమడిగి
పలుకరింపఁగడంగి య • ప్పరమసాక్షి
స్వామి సాక్షాత్కరించిన • సగిదిఁ గొంత
తడవు తద్ధ్యాననిశ్చల • త్వముననుండి. 17

గీ. అందుఁ దీర్థప్రసాదంబు • లంది యంద
ఱుఁదరలి క్షేత్రపాలకు • నిందుమౌళి
నారసింహుని శ్రీరంగ • నాథు భక్తిఁ
బరఁగ సేవించుకొని యింటి • పట్టుకరిగి. 18

గీ. ద్విత్రిఘస్రంబులందు భ • క్తిని వసించి
చెంచులిర్వురు మార్గద • ర్శితవహింపఁ
బంచవటికేగి యచ్చటఁ • బర్ణశాలఁ
గాంచివచ్చుచు మధ్య మా • ర్గమున యందు. 19

క. జనకసుతాస్నాన సుపా
వనతా వినుతోష్ణకుండ • భవ్యాపడాలో

కనమునుబొనరిచికొని య
వ్వనితామణి మరలె నాత్మ ♦ పట్టణమునకున్. 20

ఉ. వచ్చుచునున్న వార్త విని ♦ పౌరులు బంధులు పుత్త్ర పౌత్త్రు ల
భ్యుచ్ఛ్రయ వైభవంబు పొలు ♦ పొందఁగఁ బొందుగఁ గొంతదవ్వురా
నిచ్చ ముదంబుమీఱఁ బురి ♦ కేగి క్రమంబునఁ గోటఁ జొచ్చి యం
దచ్చపుఁ బేర్మి నంతిపుర ♦ మందలి మేడ వసించి రందఱున్. 21

క. అప్పటికప్పటి కపుడా
లొప్పగు నుప్పరిగలోన ♦ నుచితపు జలువల్
చొప్పడఁ బయనపుబడలిక
చొప్పడగఁగ విశ్రమించె ♦ సుఖమలరారన్. 22

సీ. ఆమహాగోదావ ♦ రీమాననీయప్ర
వాహకూలంకషా ♦ భ్యాగమంబు
నాయరణ్యానీప ♦ థాంతర ప్రోన్నత
ప్రస్నిగ్ధతరూ ♦ ద్భటవిధంబు
నాబంధువిరచితా ♦ త్యంతగౌరవపూర్వ
కాదరణాతిశ ♦ యక్రమంబు
నాభద్రశైలను ♦ ఖ్యశ్రీరఘూద్వహా
వాస దివ్యక్షేత్ర ♦ వైభవంబుఁ
జెప్ప నేమగుఁ గదిసి వీ ♦ క్షించితీర
వలయునని యింటికడనున్న ♦ వారితోడ
నయ్యయివిశేషముల ముద ♦ మాత్మఁ బెరయ
ముచ్చట లొనర్చికొనుచు నా ♦ ప్రొద్దుఁ గడపి. 23

ఉ. అమ్మఱునాఁడు సమ్మతిగ ♦ నాత్మకుటుంబజనమ్ముతోడ న
య్యమ్మ ముదమ్మునన్ రసిర ♦ సాన్నము లింపుగ నారగించి వీ
డ్యమ్ములొనర్చి పెండిలి యు ♦ దంతము దానపు డానతీవినన్
నెమ్మనమందుఁ గోరు సుతు ♦ నిం గని తెల్పఁదొడంగెనిమ్మెయిన్.

ఉ. అమ్మెయి నాఁడు బైల్వెడలి ♦ యందఱుముందిరుపూటఁ జొచ్చి మా
ర్గమ్మునఁ గొంతద వ్వేదురు ♦ గాఁ చదధీశుఁడు దారపుత్త్రవ
ర్గమ్ములతోడ వచ్చి కడు ♦ గారవమొప్పఁగఁ గొంచు నేగి మ
మ్మిమ్మగు నిమ్ములందు విడి ♦ యింప వసించితి మెమ్మెమీఱఁగన్.

సీ. కమ్మతావులఁ గ్రొమ్మి ♦ కజ్జముల్ జాళువా
తెరెలందు నిడుకొని ♦ తెచ్చువారు
పంచదారయు నాన ♦ వాలును బంగరు
గిన్నెలతో నొప్ప ♦ గించువారు
నారముగ్గిన పండ్లు ♦ నారగింపఁగఁ బైఁడి
పళ్యెరంబులఁ గొని ♦ వచ్చువారు
పరిమళసహితముల్ ♦ పరిశుద్ధజలములు
పచ్చలగిండీల ♦ నిచ్చువారు
నగుచు నెడలేక దొరలయు ♦ నంతిపురపు
టింతులయు వాసగృహముల ♦ కిట్టు లట్లు
దిరుగుచునెయుండి రమ్మహే ♦ శ్వరుని యాజ్ఞ
యొట్టిదోకాని వారల ♦ భృత్యులెపుడు. 26

క. కరితురగభటాదులకుం
బరివారజనంబులకును ♦ బడవాళ్ళకునుం
బెరమానినులకునెల్లం
గరమురవుగ దవనములను ♦ ఘటియించిరొగిన్ 27

శా. ఆయాబంధుజనాను బంధవిధమా ♦ యాభృత్య సంప్రత్యయం
బాయాచాక్రపు బోనగత్రైలగుణం ♦ బాయాను హృత్స్నేహ్యదం
బాయాయంతిపురంపుటింతులును మే ♦ మన్యోన్యమున్ స్ఫోటనా
రేయిన్ ముచ్చటగాఁగఁ జేరోక్రనుచుఁ గూ♦ర్మింజేర్మిస్తైనున్నచోన్.

ఉ. నెయ్యము నూపుబంధురమ ♦ సీమణులందున మేలుబంతిగా
వియ్యపురాలు గాఁదగిన ♦ పెంపగు లాయ్యాలిమిన్నయైన సీ
తయ్యను గాంచి నీసుతలు ♦ దద్దయ ముద్దులగుమ్మలంచు నే
నెయ్యెడ కేగుదెంచితిఁ గ ♦ దే తిలకింపఁగ వారిచెల్వముల్. 29

ఉ. నావిని నవ్వికొంచు సద ♦ నమ్మున కల్లనఁ దానయేగి లీ
లావహ భూషణావళుల ♦ నంతకు మున్నె యలంకృతాంగులై
కేవల దేవకన్యకల ♦ గేరిణియొనర్పఁగఁ జాలువారలన్
దావెసఁ బోడితెచ్చెగుణ ♦ ధన్యలమాన్యల నాత్మకన్యలన్. 30

క. అనితన పాత్రికులాగ్రణిఁ
గనియనెఁ జైతెలుఁగు నీవె ♦ కదవినిమదిలోఁ
దనియందగు దనియందగు
తన బందుగు జేని ప్రియసు ♦ తలఁ జేరోక్రనుచున్. 31

క. వనితలలో శుభలక్షణ
వినుతలలో సంధ్రిదేశ ♦ విశ్రుత సకలా
వనితలలోకోత్తరనృప
జనితలలోఁగలరె యట్టి ♦ చక్రని మగువల్. 32

గీ. అద్వితీయ్యసుమ్మి ♦ యాకన్నెమిన్నల
లో ద్వితీయయైన ♦ లోలనయన

నీద్వితీయమైన ♦ నిక్రంబుగానది
యలరు వలపుఁగలసి ♦ యలరుటగదె. 33

క. జడకంపము నడకందము
కడుమందము చిందమున్న ♦ గందగుసొగసౌ
మెడసుందరము రదబృందము
నడుమన్ నసుమన్న సృష్టి ♦ నలువయొమఱచెన్. 34

క. పల్లవించిన మకరందం
బొలికించిన పసపసొప్పు ♦ సోకసోకటి యిటుక్
దిలకించిన నెంచనం
జెలి కింమకనౌను గోటంతఁ ♦ జెప్పందగునే. 35

గీ. కర్ణములఁజూడ శ్రీశోభ ♦ గానుపించుఁ
గరములరయంగఁ బద్మమై ♦ ఖరిసెనంగుఁ
గనులఁదిలకింపఁ గమలాభఁ ♦ వనరియుండు
లలన ముమ్మాటికి నిజమ్ము ♦ లక్ష్మిసుమ్ము. 36

క. వనజాక్షి నడుము నెఖరిఁ
గనమందురు లేనిదైన ♦ గట్టిమునఘపలో
జనులందఱుంతకన్నన
వనివరలక్షణముగనిన ♦ భంబనుట దగున్. 37

మ. చెలి చక్రందనపుంజొకాటమగువా ♦ సింజెప్పఁగానేలభూ
వలయాధీశ్వగ గిశా చూచెనపు న ♦ త్పవిత్యంగ శృంగారముం

బలుకఁ బ్రోత్కర్షఁ బంచదారపలుకు ♦ ల్వాల్చూపులయ్యిందిరా
నిలయంబుల్గలయంబుఁ జేక్షణలకు ♦ స్నేయట్టిభాగ్యాంకముల్. 38

క. ఆముద్దుగుమ్మ చక్రిని
మోమునఁ గనుఁగొన్నమాత్ర ♦ మునఁ జంద్రునకుం
దాముద్దుల చెలియలనని
వేమరు నడుగకయె తెల్పు ♦ వేయేమిటికిన్. 39

క. పదియాఱు వత్సరంబుల
యదిరాయగె రాజచంద్ర ♦ యదిరా నీవా
మదిరాక్షిఁ బెండ్లియాడను
మదిరాజిల రాజిలను స ♦ మంగొనఁగఁదగున్. 40

చ. అని తెలుపన్ విరాళిమది ♦ నంకురితంబగుడున్ మనోజుఁడే
మనియనవచ్చు నచ్చిగుఱు ♦ టాకుఁగటారిఁ దటాలునం గర
మ్మునఁగొని హుంకరించుచును ♦ ముంగిటనిల్చెను రాజశేఖరుం
డనువెఱమాని ధీరమతి ♦ యైసతిఁగూర్చు తలంపు పెంపునన్. 41

ఉ. క్ష్మాధవయయ్యు మాధవుఁడు ♦ మాధవుఁడుం దన సృష్టిగామిగం
గాధర రామసంజ్ఞ నరి ♦ గా సృజియించెను నిన్ను వారిబిం
బాధరలౌను మారమల ♦ యంశలఁ బుట్టఁగఁ జేసినచ్చెలిన్
వేధ నవీను లెందును బ్రి ♦ వీణులుగా భువి వింత సృష్టికిన్. 42

చ. సరసిజ సంభవుండు నిజ ♦ సర్గవిధాన నిదానతన్ జరా
చర భువనైక కర్తయయి ♦ సారససర్గము దానొనర్పమిన్

వరువడి వెట్టి యయ్యబల ♦ వక్త్రవిలోకనపాణి పాదముం
బరువడి వ్రాసి నేర్చికొనె ♦ మాతృకమాతృక గాఁగ నేర్పనన్. 43

క. ఇవ్విధి నవ్వనుతించిన
యవ్వసుధాధిపుఁడు భావ ♦ మనుమతిఁ గనుటన్
నవ్వుమొగంబున నించుక
నివ్వటిలంజేసి తెలుప ♦ నిండుముదమునన్. 44

చ. చతురతరార్థగుంభనవ ♦ చఃక్రమ విభ్రమశాలియా పురో
హితయుగళంబు దాసజను ♦ లిర్వురనట్లు ప్రగల్భదాసికా
ద్వితయము నాకర్ణినాఁడు శుభ ♦ వేళఁదగంబయనంబుఁ జేసి యం
చిత పరివారయుక్తిఁ బని ♦ చెంబహుమంగళ వస్తుసంగతిన్. 45

చ. తగినవచోనిగుంభనము చి ♦ తజ్ఞత దెల్పియు బల్విసీతియున్
నగళులలోన్నికైనను జ ♦ నందగుచందము గల్గువారలో
ప్పుగఁ బయినంబులై వెడలి ♦ మోసలఁ బార్శ్వముల న్వనీధుని
నగనగరంబులంగ్రమము ♦ నంగనుచుంజని చొచ్చిరప్పురిన్. 46

క. తమరాకయా నృపాలో
త్తమునకు నెఱిఁగింపఁబనుపఁ ♦ దడవేటికి వే
గమె యయ్యింతుల నంతిపు
రమునకు మగవారినిటకు ♦ రప్పింపుఁడనన్. 47

క. సముచిత వైఖరి వారలు
దమ తెచ్చిన భద్రవస్తు ♦ తతిసంయుతులై
కోమలంతిపురికి మగవా
రు మహీపతిసన్నిధికి న ♦ రుగుదుంబ్రీతిన్. 48

చ. నరపతియాద్విజేంద్రులఁ బ్రి ♦ తామనపురస్కృతిఁగాంచి స్వాగతం
బరసి సమంచితాసనము ♦ లందువసింపఁగఁజేసి భృత్యులం
జెలునగ పొప్పమీఱఁగని ♦ క్షేమమునారసి దూరవర్తులన్
సరసను సిల్వనానతిడెను ♦ సంగడెసంగెడు సంతసంబునన్. 49

ఉ. మామకబంధువర్గ్యులకుఁ గు ♦ మారమహీపతిరాయ పౌత్రికిన్
క్షేమమె తత్తనూజులకు ♦ క్షేమమె వారికి నూడఁదుల్యవధూ
ప్రేమదలిర్ప మోద మొన ♦ వింపఁగఁజాలెడు వృద్ధదేవికిన్
క్షేమమె బాంధవాళికిని ♦ క్షేమమె క్షేమమె మంత్రిపాళికిన్. 50

క. ప్రతిమాసము మిగులఁ బ్రవృ
త్తి నెనఁగ నొసంగుచుండు ♦ నే మీధరణీ
పతిపోష్యుల కదిఫలత్రయ
తతికుదక స్ఫురితగతిగా హి ♦ తంబుగానన్. 51

క. సచివులు శుచితాన్వితులై
స్వచరిత్ర పవిత్రముగఁ బ్ర ♦ జాపాలనధ
ర్మచయంబు నిలఁబోయిక
పచరింతురుగాదె పక్ష ♦ పాతరహితులై. 52

క. శాంతిక పౌష్టిక విధుల
శాంతముఁ దలఁచియుక్తుండై ♦ జలుపుదురే శా
స్త్రాంతికులుఁ బురోధసులు
చింతిత ఫలసిద్ధిపొందెఁ ♦ జిత్తములలరన్. 53

సీ. విప్రాద్యుపాహ్యాళి ♦ క్షేత్రంబు సేయఁగ
విజ చెల్పికొను విన్న ♦ పములవినునె

విని చెప్పఁగా విమ ♦ ర్శనమొనరించు నే
యొనరించి పాడిఁద ♦ ప్పనివిధంబు
గాఁ గర్జములఁ దీర్పఁ ♦ గావించునే స్వారి
కపుగని నాఁడు కో ♦ శ్యైనఁ దీర్చి
మనవులాలించునే ♦ జనములాలించునే
సారముద్యోగుల ♦ సైని జేర్చి
యూరకుండక యాలస్య ♦ ముజ్జగించి
చారపుష్టులఁ బ్రచ్ఛన్న ♦ సరణిఁ దెలిసి
కొనుచుఁ దప్పున్నఁ దొలఁగించి ♦ గుణుల నాచు
నిలుపుచుండునె మీధాత్రి ♦ శ్వరుండు. 54

ఉ. ఎప్పుడునుం జలాశయము ♦ లెల్లెడలం దుదకాన్వితంబులై
యొప్పునె ధాన్యసంచయస ♦ మున్నతిఁ గొట్టడముల్ దనర్చునే
యప్పు శతాంశవృద్ధిగద ♦ యుంబ్రజకేఁ బడునే యథార్థమై
కప్పము గైకొనంబడునె ♦ కర్షక హార్షకరప్రకర్షమై. 55

క. ఆర్యులకుఁ గలదె మన్నన
కార్యాకార్యములవారు ♦ గలుపుగతిం దా
త్పర్యమున మెలఁగు వారయి
వార్యంబుగ లబ్ధయిత్న ♦ ఫలుఁడగుఁగానన్. 56

క. దేవబ్రాహ్మణవృత్తుల
నేవిధమగు బాధయైన ♦ నించుకయేనిం
భావింపఁ బోరయకుండఁగఁ
గావించునె మీవిభుండు ♦ కడు భక్తిమెయిన్. 57

గీ. జ్ఞాతిబాంధవవర్యుల • సంతతంబుఁ
గలసి మెలసి స్వతుల్యమౌ • గౌరవమునఁ
దనుపునేకద మీ రేఁడు • దానవార
లవసరంబైననిడువారు • ప్రాణమైన. 58

క. విద్వత్కవిగోష్ఠుల భూ
భృద్వరుఁ డనుదినము నెఱపు • నే పొదఁ బ్రో
తద్వార్తన మిహపర సౌ
ఖ్యద్వయ మిడఁజాలునట్టి • దని తెలిసి మదిన్. 59

క. పరిజనముం బుత్రులవలెఁ
బరికించుచుఁ దత్కుటుంబ • భారం బెల్లన్
బరమకృపాపరుఁ డితఁడై
భరియించునె వాండ్రు నమ్మి • వదలక యుండన్. 60

క. మూకాంధపంగుబధిరా
నీకంబుల నన్నసిచయ • నిచయింపఁడె నీ
క్ష్మాకాంతుఁ డరసి కృపచే
సాఁకునె యది సర్వధర్మ • శస్యంబగుటన్. 61

ఉ. ఉక్కివుఁ దూరికొక్కకరుఁ • డుండి యలక్ష్మిత సానుబాధయే
తక్కక దీక్షఁబూనిన వి • ధంబునఁ జేయఁగ వ్యావహారికు
ల్కొక్కనుభీతినో తెలివి • లేమినో చెప్పినో వాని చెట్టుముల్
పొక్కఁగనీరు వాని వెన • భూపతి బాయఁగఁజేయునేకదా. 62

క. పత్తి హయ కరటి రథ సం
పత్తినెలంగంగ సమిద్ధ • పత్తి వొలంగం
దత్తత్సన్నాహమహా
దాత్త్రిక్రియ భంగి తనరంగ • దా మిడీటన్. 63

ఉ. చెప్పరుగా రహస్యమని • చెంతకుఁజేరి ఖలుల్ నృపాలుతో
దప్పుడుమాటలన్ విని య • తండు విమర్శ మొనర్పకుండ లో
నొప్పుకొనందుగా నురసి • యొక్కటఁ గల్లగఁ దెల్లమైనచోఁ
దప్పక బుద్ధిఁజెప్పి తగు • దండనముల్ విధియించునేకదా. 64

క. రాజుల కపకీర్తులు క
ర్ణేజపుమాటలను వినుట • నేకద యొదవున్
దాఁజెప్పువాని కేమి య
హా! జడుఁ డితఁడంచు లోకు • లాడుదురు విభున్. 65

చ. చనవరిమాట కల్లయొ ని • జంబొ యెఱుంగఁగ శక్యమౌనె యే
జనవరమౌళికైన నవి • చారవచశ్శ్రుతి యానె చారుఁడై
నను బరరాష్ట్రవృత్త కథ • నంబునకుం దగియుండు నెద్దియై
నను సరె సైవిమర్శన మొ • నర్పవలెన్ విభుఁ డెల్లభంగులన్.

చ. చనువుగలాఁడటంచు మహి • జాని రహస్యముఁదెల్ప నొక్కకం
డనయతఁ దన్ను జేనికివ • యస్యుఁడుగాఁ బ్రజయొంచు గౌరవం
బున నని దాని కొంత వెలి • పుచ్చుచునుండును ధానఁగర్జముల్
బనుపడకుండునట్టి నరు • లంవరిఁ జేర్పకయుండునేకదా. 67

క. కడనున్న కృతజ్ఞునిఁ దన
కడనుండిన వానిసమము • గాఁ జూచును మీ
రొడయఁడు దాక్షిణ్యంబే
ర్పడఁ బ్రోచునుగద తదీయ • భావము లలరన్. 68

క. అన నాభూసురవరు లి
ట్లని రస్మద్విభునకుం ద • దాత్మజులకుఁ ద
జ్జనయిత్రికిఁ దద్బాంధవ
జనులకుఁ దన్మంత్రులకును • సౌఖ్యం బధిపా. 69

క. ఓ యధిప ! మీరలడిగిన
యాయుత్తమరాజధర్మ • మలవడు టరుదే
వేయుమడుంగులు దోఁచున్
మా యేలిక యందు మీఁదు • మకుటావ పేర్మిన్. 70

చ. అన ముదితాత్ముఁడై దశర • థావనినాయకసూనుఁ డవడిం
దనయచతుష్టయంబు నెపుడు • దద్దయు నాస్తిక నాస్థఁ బెద్దయుం
జనవును భక్తియున్భయము • సమ్మతిగ్రిమ్మఁగ నింపునింప మీ
జనపతికిన్ శుభాభ్యుదయ • సంపద పెంపువహించునాపుడున్.

క. జనకుని కైవడిఁ బ్రజలన్
మనుచుచునున్నట్టి మీఁదు • మన్ననగల మా
జనపతికి శుభములొదవుట
యనుమానమె మీఁదుపలుకు • వ్యర్థంబగునే. 72

క. మీయింటఁ గన్నె మిన్నలు
మాయేలికయింటి పుత్త్రి ♦ మణులకు నెనయౌ
ప్రాయమున నెసఁగుచుండుట
రే యధిప! శుభోదయంబు ♦ నెఱిఁగించుఁజుమీ. 73

క. మీసుద్గుకన్నియలు ల
క్ష్మీమూర్తులు మానృపాల ♦ శేఖరు తనయుల్
శ్రీమన్ముకుందరూపులు
భూమీశ్వర! యిది శుభంబు ♦ పొందెఱిఁగించున్. 74

చ. అని తమ పేని సేవకుల ♦ నారయఁగా రయమార వారు దె
చ్చిన శుభలేఖ నవ్విభుని ♦ చేతికొసంగి వినీతి నిల్వఁ బై
కొని పయి కుంకుమాంకనుతె ♦ కోరికదీరుటఁ దెల్ప సమ్మదం
బునఁ జెలునవ్వదోఁపఁ దన ♦ ముంగిటిమంత్రినిగాంచియిట్లనున్.

క. నెయ్యంబుమీఱఁగా మన
వియ్యపువారనిపినారు ♦ వేడుకతో నేఁ
డియ్యెడ కిదె శుభలేఖను
జయ్యన వినుపింపుమయ్య ♦ సభ్యులకెల్లన్. 76

చ. అని వినుపింపఁగాఁ గొలువు ♦ నందలివారలు సంతసింపఁ జ
య్యన నవబోధసౌధమున ♦ కప్పుడె తచ్ఛుభలేఖ వారు దె
చ్చిన మణికాంచనాభరణ ♦ చేల ఫలాదిక భద్రవస్తువుల్
పనిచెను బోనగత్తెలెవి ♦ భావ్యముగా వివరింతురంచొగిన్

ఉ. అంతట ముద్దియ య్యవిభుని ♦ యొయ్యన నంతిపురంబుఁ జొచ్చి రా
ట్క్రాంతభూనన్ను నాదరము ♦ గాంచి వసించిన చేటికావ్రజం
బెంతయు సంభ్రమంబున ని ♦ జేశ్వరి యిష్టగృహంబు నాముసా
మంతగుణంబు నామగరి ♦ మంబును జేర్కొని యంగవించియున్.

చ. తనయ విశేషయుక్తమని ♦ ధ్యానముఁ బుణ్యపవిత్రభావముల్
మనుమల రాజసంబులును ♦ మానవతీవిభుఁ డెల్లసంపద నుం
జనువును బంధుగౌరవముఁ ♦ జక్కఁదనంబు జనానురాగముం
గనుఁగొని యామె చెందుసుఖ ♦ కంబు లయింతని చెప్పశక్యమే. 79

క. అనివిన్నవించుచున్న ద
దనయంపిన భద్రవస్త్ర ♦ తతితో నృపుడున్
జనిరెండవ యంతఃపుర
మునకప్పురజనంబుఁ గూడి ♦ మోసలనడచెన్. 80

గీ. వచ్చుచున్న జేనిఁ ♦ బరిచారికాదారి
కానికాయ మెదుట ♦ గవని మ్రోలఁ
గాంచివేగలోని ♦ కైరయగి దేవుల
సన్నిధానమందు ♦ విన్నవింప. 81

చ. నరగునలేచి చూపుఁ దెర ♦ చాటునకుంజని భద్రపీఠముల్
వరుస నమర్పఁజేసి యిరు ♦ వ్రక్కలయందునఁ బొంచియుండ న
న్నరపతి యేగుదెంచి రత ♦ నంబులపీఠికపై వసింపఁగా
సరసల సారసేక్షణలు ♦ చామరముల్గొని వీచుచుండఁగన్. 82

శా. దేవేరుల్ దమకంబు మైనొక జర ♦ చ్చేటీవతంసంబు చే
వే వేపంపినయట్టి యాకు మడపుల్ ♦ ప్రీతాంతరంగంబుతో
నీవింగైకొనుచుందరస్మితముఖా ♦ టిల్లన్ నృపాలుండు మీ
దేవుల్ వియ్యపువారి దాసికలకా ♦ ప్రీతిం దర్శనం బిచ్చిరే. 83

మ. శుభలేఖం దిలకించిరే భవ్యకవ ♦ స్తు శ్రేణి వీక్షించిరే
యుభరాడ్గామినులైన కన్నెలకు నం ♦ దెవ్వారి కెవ్వావియో
యుభయిల్ చేడెలు విన్నవించిరె తదీ ♦ శోదార సంతాన స
ద్విభవాదిస్థితులెల్లనుల్లమలరన్ ♦ విజ్ఞప్తిఁ గావించిరే. 84

ఉ. వారిపురోహితుల్ మనకు ♦ వంద్యు లనింద్య చరిత్రులుత్తమా
చారులు సూరులంతిపురి ♦ చక్రటికిం జను దేరనస్తాలీ
చేరువనున్న వారిటకుఁ ♦ జేరఁగ రమ్మనవచ్చునే మొదే
వేరులసన్నిధిం దెలిపి ♦ వేచను దెమ్మనిపంప వ్రేల్మిడిన్. 85

క. అది విను జేరకమున్నె
యుదితప్రతి మానమాని ♦ తాపత్యలు సే
మ్మదితలయి యానృపాలుని
ముదితలు పతినుడులు వినిన ♦ ముదితప్రీతిన్. 86

సీ. పరమపావనులైన ♦ బ్రాహ్మణోత్తములఁట
వాగ్ధకోన్ముఖదశఁ ♦ బరఁగుదురఁట
వియ్యాలవారలం ♦ పించినవారఁట
ప్రాణనాయకుఁడిచ్చి ♦ నానతియఁట
యాత్మేశసన్నిధి ♦ యందుదర్శనమఁట
తెరమఱుంగున నకై యే ♦ తెంచెదరఁట

యంతఃపురప్రచా • రాప్తవర్తనులఁట
మంగళోదర్కసం • మాగములఁట
యట్టిపూజ్యుల నిటకిర • మ్మనఁగవచ్చు
ననఁగ మా యాజ్ఞ గావలె • నఁటసమస్త
ధర్మము లెఱింగినట్టిస్వ • తంత్రులైన
యధిపులకు మమ్ము నిటు గోరు • టర్హమగునె. 87

గీ. చిత్తవృత్తి పరిష్కారంబుఁ • జేయుఁగోరు
వారమనుచును బుత్తెంచు • వారిఁ బిలుచు
నుండుటను జేసె యధిపుఁడ • య్యువిదరాక
మున్నె తాఁ బిల్వనంపెన • బ్బామినులను. 88

శా. ఆవిప్రేల్ సనుదెంచునంతట విభుం • డర్ఘ్యోపచారంబులం
గ్రొవ్వంబీఠములందు నిల్పి వినయి • శ్రీగౌరవప్రోల్లస
ద్భావుండై భవదాగమంబు శుభసం • పద్వైభవాభ్యున్నతు
ల్భావించుం గదయించు సంస్తవనస • ల్లాపంబులం దేల్చుచోన్. 89

శా. వారల్సంతసమంది మీవినయసం • పద్గౌరవం బేరికో
ప్పారం బారము లేనిమీగుణగణో • దార్యాదికం బేకదా
స్ఫారశ్రీశుభవైభవాభ్యుదయతే • జస్ఫూర్తికిం గారణం
బౌరాజేంద్రవిభవాద్యశుల్లల రెయా • యుర్విం బ్రశంసింపఁగన్. 90

క. అనియిట్లన్యోన్యంబున్
వినుతుల నొక్కింతతడవు • పెరనుడువులఁ జే
రొక్కనుచు నొకించుకసేపుం
గొనకొను తమి ముచ్చటించు • కొనుచో విప్రుల్. 91

క. భూవల్లభ మీతో నీ
దేవేరులు వినుచునుండఁ దెలుపుఁడటంచున్
మా విభులు మమ్ముఁ బనిచిన
భావుక వార్తలు వినంగ వలయుం బ్రీతిన్. 92

చ. ఇదగన మార్గశీర్షమునఁ గృష్ణగతత్సమయంబు పౌషమం
దుఁ దగదు మిమ్మునచ్చటికిఁ దోడ్కొనిపోఁగఁగ మాఘమాసమం
దుఁదనరు శుక్లపక్షపుఁజతుర్థి వివాహపుసన్ముహూర్తము
ల్గుదిరెను గాన నిన్నెలకు లోపున నేచను దేరఁగావలెన్. 93

సీ. కన్యాలలామ వెం కయ్యాంబ మా దేవి
మేనయల్లునకు జో డౌనటంచు
శ్రీలక్ష్మి సరిఁబోల్చు బాలమంగయ్యాంబ
యుత్త్ర పౌత్రునకుని డౌనటంచుఁ
జనిష్ఠకన్నెలమిన్న చెల్లయాంబిక తప్పి
తృవ్యాగ్రసూనున కౌనయటంచు
నిపుడగ్రజనయల కిరువురకును గౌతు
కశ్రీఘటింపఁ గార్యమగునంచుఁ
జిన్నవయసుగుకుఁ జిన్నప్పుటఁ గొన్ని నాళ్ళు
జరుగన్ వైవాహికశుభంబు సలుపవచ్చు
ననుచు విశదీకరించి మి మ్మనుమతింపఁ
జేసిరాఁదగు నంచుఁ బంచిరిటు మమ్ము. 94

గీ. మఱియు పూరాణాధిపతులు సా మ్రాజ్యభార
మూనుటను జేసి వైవాహికోత్సవములు

పీఠపురమందు నెఱపుట ♦ వేడ్కఁ దెల్లి
దీరుఁగావున నచటికే ♦ తేరవలయు. 95

చ. మొదలిటిరాజధానియయి ♦ పూర్వపురాజుల బన్మి కన్మికిం
గుదురయినట్టి చామరల ♦ కోటవసించు పురోభలందు ద
గ్విదితుఁడు వింజమూరికుల ♦ వేంకటరామయ నామసూరి ద
త్సదనమునందు నిన్నెల ము ♦ దంబుదగన్నివసింపఁగాఁదగున్.

మ. అని యాతీరున విన్నవించి భవదీ ♦ యాత్మానుకూల్యంబు చూ
పృన నిర్ణీతమొనర్చి వచ్చుటకు మ ♦ మ్మొం బంపి రిచ్చోటికిం
జననాథోత్తమ చిత్తవృత్తిగతి నా ♦ జ్ఞాపించి యంపింపుమీ
చనివృత్తాంతమెఱుంగఁ జెప్పదనుము ♦ స్మద్వంశరాజన్మౌళికిన్.

చ. అన విని యమ్మహీశ్వరకు ♦ లాగ్రణి యిట్లను వారిచిత్తమే
యనువున నొప్పు నప్పగిది ♦ నస్మదభీష్టము నంను నియ్యకో
ల్వినికి రొనర్పఁగా జనుఁడు ♦ సిద్ధలు వారికి మాకు నామె యో
ట్లను మతిఁ జేయునట్టులె క ♦ దా చరియింతుము వారలేమనున్.

క. అని చందనతాంబూలము
లును సుమరస హిమజలంబు ♦ లును మణిభూషా
కనకాంబరముల నిడి య
మ్మనుజేశ్వరుఁ డనుప ననుప ♦ మంబగు ప్రీతిన్. 99

చ. వెడలి ప్లుటాపటింబురి కు ♦ వేళమొనర్చి ద్విజాదులచ్చటన్
నడచినవార్త లాత్మనర ♦ నాథునికిన్ విశదీకరింప నె

శక్రుఁడు ముదమంది చామరల • కోట పురోహితు నింట నుంచటకుం
గెడపని పూనికూసన్నహాన • కృజ్జనులన్నియుమించియున్నచోన్.

మ. పయనంబై హిత మంత్రి బాంధవ పరీ • వారంబుతోడం ద్రియా
ద్వయితోఁ బుత్త్రిలతోడఁ బుత్త్రికలతో • దారిం బ్రజానీకముల్
నయనప్రీతిగఁ జూచుచుండఁగ జగ • న్నాథక్ష్మానాథుఁడు
చ్ఛ్రియ మొప్పారఁగ నెగుదెంచి విడిసెం • జామర్లకోటన్ వెసన్.

క. మంచిముహూర్తమునపుడుం
పించి విభూత్తముఁడు ముడుపుఁ • పెళ్ళారికిఁ గ
ట్టించి వెసఁ బెంట్లపను లొన
రించుట కానతి యొసంగె • భృత్యుల కెలమిన్. 102

క. హిరలు వచ్చిన వార్తఁ గు
మారమహీపతి నృపాల • మణి విని కుతుకం
బారఁగ నెదురేఁగనంజనె
భూరితరంబైన విభవ • మున నివ్వగిదన్. 103

సీ. మదపుటేనుఁగులపైఁ • గుదురుకొల్పిన భేరి
కాదుందుభిధ్వను • ల్గ్రిందుకొనఁగఁ
బవనాభిభావుకా • జవనాశ్వముల నెక్కి
బంధుసందోహంబు • బలసి రాఁగ
హృద్యావదానాన • వద్యపద్యములచే
వంది మాగధజనుల్ • పరిస్తుతింప

బహువిధాయుధసము ♦ ద్గ్రహస్తులై కెలంకుల
తెంకల బలగ మ ♦ లంకరింప
నడుమఁ గడు మంచి చిత్రవ ♦ ర్ణములయాన
మెక్కి భూలోకదేవేంద్రుఁ ♦ డీతఁడనఁగ
వెడలెను గుమారమహిపతి ♦ విభవదుండు
గోర్కె వియ్యాలవారి నె ♦ దుర్కొనంగ. 104

క. లలిఁ దోడ్రివనూళ్ళఁగలప్రజ
గొలువఁగఁ జామర్లకోట ♦ కుం జని వారిం
గలసి యుచితోపచారము
లలవడఁగ సుఖోపవిష్టు ♦ లై యున్నయెడన్. 105

ఉ. సేమముగాఁగ వచ్చితిరె ♦ సింధురసైంధవ యానబంధురం
బై మితిమించు మీబలగ ♦ మంతయు నెమ్మిగఁ జేరవచ్చెనే
యీ మన బంధువర్గమున ♦ కెల్లను స్వాగతమే పథిశ్రమం
బేమియు సోఁకలేదుకద ♦ యిచ్చోటు సౌఖ్యముగాఁగ నున్నదే.

క. అన విని కుమారమహిపతి
జననాయకమౌళిఁ గాంచి ♦ సమ్మోదములో
ననియె నిటు జగన్నాథా
వని వరమణి మృదుల మధుర ♦ వాచారచనన్. 107

క. మీయాదరంబు పెంపున
నీయందఱితోడఁ గూడి ♦ యేము సుఖులమై
యీ యింట విడిసియుంటిమి
మాయింటంబోలె ముదిత ♦ మానసవృత్తిన్. 108

క. గురునింట సముల నధికుల
నిరవుగ విడియింపఁ జేసి ♦ వృద్ధాచారం
బరయ మనకెల్లనృపులకుఁ
బురోహితులు వృద్ధి కామ ♦ ముఖ్యులు గానన్. 109

మ. ఇటు లన్యోన్యముఁ గొంత సేపు తమిచే ♦ నిష్టప్రసంగైక లం
పటులై యుండ మహీపతీంద్రుఁడు నిజా ♦ మాత్యాదులం గాంచియి
చ్చట విరుండిన యన్ని నాళ్ళను లుభా ♦ సంపూర్తిగాఁ గూర్చి య
చ్చటికీ రెప్పటికప్పై తెల్పుఁడని యా ♦ జ్ఞాపించియుంచద్గతిన్.

గీ. తఱిలి యంతట నిజ రాజ ♦ ధానిఁ జొచ్చి
వాసిమీఱంగఁ బంచష ♦ వాసరముల
కెలమి నొక్కొక్కసారిగా ♦ నేగుదెంచి
కాంచుచుండెను బాంధవ ♦ గ్రామణులను. 111

ఉ. అంతట శైశిరంబు హరి ♦ దంత లస త్కరిదంత కాంతికిం
దంతురతం ఘటించు మని ♦ తాంతముఁ గొంద లతాంతసంతతుల్
గంతుని శాతకుంతముల ♦ కైవడి నెల్లెడ నుల్లసిల్ల న
త్యంతముఁ గాంతమై తగ న ♦ నంతననంత శుభాగమస్థితిన్.

గీ. కొన్ని హేమంతచిహ్నముల్ ♦ గొనలు ప్రాఁకఁ
గొన్ని వాసంతచిహ్నము ♦ ల్లుదురు చెంద
శైశిరంబొప్పు నసూయాయి ♦ సమభియాయి
బంధుసమ సేవ్యమానార్య ♦ వర్యుపగిది. 113

సీ. వాసంతపంచక ♦ వాసరంబుల కెల్ల
నగ్రగణ్యతఁ గాంచి ♦ యలరు నెద్ది

పరిణయోపనయన • ప్రముఖశుభక్రియో
త్సవరత్నములకు ని • ధానమెద్ది
రవిదీప్తి యొకింత • రాజిని ప్రబలఁగా
నాత్యుష్ణకృశానుఁ • డైనదెద్ది
శైవలింగాంకురం • బావిర్భవము నొంద
పెరుఁగంగఁ దొలఁకరి • వేళ యెద్ది
యుభయ సంధ్యాసమాన ము • హూర్తమెద్ది
యద్ది గనుపట్టు ఋతువుల • కనుగుణమ్ముఁ
డగుచు నాత్యుష్ణదివసమ్ము • నాతిశీత
రజనియై ధాత్రిసై శైశి • రంబు మిగుల. 114

చ. తపనుఁడొకింతసాగ్రకత • దాల్చను గొంతహిమాంశుశైత్యముల్
వ్యపగతమయ్యె నించుక ప • వల్పను దైన్యము గల్గె గోలపెం
పుపశమనంబు నొందెనపు • డొకవిధంబున లోకమున్నెసె
కపుమతిహానివృద్ధులిలఁ • గానసమంజసంబుగా నుండఁగన్. 115

సీ. కైరవేందీవర • కల్హారసౌరభ
సార భాసురజలా • శయచయంబు
బహుపుష్పఫలశాఖి • పానీయయవసేంధ
నాదపదార్థ న • మంచితంబు
తక్రాజ్య నవనీత దధిమండ దుగ్ధగ
వ్యద్రవ్యసౌలభ్య • వర్ణితంబు
క్రతుకర్మగ్రహణను • వ్రతదేవతాస్థాప
నముఖశుభోత్సవ • సముదయంబు

నగుచు సకలస్త్రీమానవే ♦ శ్యాతిశాయి
నిఖిల సామంతజనదీన ♦ నివ్యశేష
లభ్యసౌఖ్యానుమోదలీ ♦ లావినోద
కారణంబయి యొప్పుమా ♦ ఘంబు జగతి. 116

ఉ. ఎందునుగ్రొత్తచప్పరము ♦ లెందును బచ్చని తోరణోత్కరం
బెందును దూర్యనిస్వనము ♦ లెందును బంధుసుహృత్సమాగమం
బెందును దైవతోత్సవము ♦ లెందును విందులొనర్చు విందులుం
డెందమునందు మోదము ఘ ♦ టించును మాఘమునం బ్రజాళికిన్.

సీ. పానీయజలముల ♦ నైనాదరము మించె
నెండసోఁకల్లనఁ ♦ జండమయ్యెఁ
జందనపంక చ ♦ ర్చలు హితంబుగఁదోఁచె
నంతర్గృహాస్థలి ♦ యంతరించె
నవగాహనస్నాన ♦ మభిలషితంబయ్యె
దుప్పట్లపైఁ గూర్మి ♦ యొప్పుతఱిఁగె
రేలనీవలకు రాఁ ♦ బ్రీతియంకూరించెఁ
గుంపట్లసంపర్క ♦ మింపువాసె
సకలజనులకు మాఘమా ♦ సప్రవేశ
సమయమందెల్లరకు నవ ♦ సరముకొలఁది
నుజ్జగించినవారల ♦ బుజ్జగించి
పరిచితుల నుజ్జగించుట ♦ ప్రకృతిగాదె. 118

సీ. పూర్వసంధ్యకుఁబూర్వ ♦ మునమకరంబాడి
యరుణకరణంభూఫ ♦ లాప్తిఁగుంకి

వరభీష్మపంచక ♦ వ్రతనైష్ఠికత మించి
శివరాత్రిజాగర ♦ శ్రీవహించి
కంకేళికాకోర ♦ కప్రాశనమొనర్చి
హోళికోత్సవమహః ♦ కేళిఁ జేర్చి
యచ్యుతుడోలావి ♦ హారలీలలఁ గాంచి
తఱిబుక్కాటలవసం ♦ తంబులాడి
హాళిహిందోళరాగంబు ♦ నాలపించి
యిహపరసుఖానుభూతికై ♦ యెల్లజనము
సమధికోద్యమభరితమై ♦ సంచరించుఁ
గాన శిశిరర్తువన కెనఁ ♦ గాననగునె. 119

ఉ. పచ్చిక పైరులుం బెరుఁగఁ ♦ బండినధాన్యపునూర్పుకళ్ళముల్
పొచ్చములేనియిక్షువులఁ ♦ బూనికఁ బ్రాణకమాడుగానుఁగల్
హెచ్చుగనొప్పుచప్పరము ♦ లెల్లెడఁ జల్లనినీటికాలువల్
ముచ్చటదీరఁ గన్గొనఁదను ♦ పున్ శిశిరర్తువునందుఁ జేలలోన్.

క. చేమంతుల పూబంతుల
చేమంతులొనర్చిగుట్టు ♦ చెడియట్టి తఱిన్
సీమంతినులకుఁ దీర్చును
సామంతజనంబుకుంద ♦ శరములఁ గినుకన్. 121

సీ. బలితంపుటాకుఁ దోఁ ♦ టలకు నీరెత్తసే
తముఁదోడు జనులగా ♦ నములసొబగుఁ
బొలిపెచ్చి కొలకురాఁ ♦ గొలుచుకళ్ళమునూర్పు
కాపువిడ్డలగీతి ♦ కన్వనంబుఁ

బండిన్పైరెత్తఁ • బసరుపైఁ శేదఁగా
వలియున్న చెఱులగి • తులరవంబుఁ
జెలఁగ గానుఁగుసేత్లఁ • జుఱుకుగా నడిపించు
సైతనికులొనర్చు • పాటనులిపుఁ
గూడి చిఱుచలి నిద్దుర • వీడ లేని
పాంథజనముల మేలొల్కాల్పు • సైనములకు
పెచ్చరికఁ జేయు గ్రామ బ • హిర్వితర్ది
కాతతులనుండి మాగధ • గీతులగుచు. 122

శా. తాదృఙ్మాత్రఘసమాగమంబుననమా • త్యశ్రేణిసన్నాహముల్
మోదంబొప్పఘటింపరావుకులరా • ణ్మూర్ధన్యుఁడన్యోన్యమ
ర్యాదల్మీఱఁగఁ బెండ్లివారి నెలమిన్ • రావించిలోకోత్తర
శ్రీదుర్గంబునగారవించివిడియిం • చెంబంధుగేహంబునన్. 123

సీ. ఆహూతసర్వదే • శాగతచ్ఛాత్రసే
వితసూరి సంబాధ • విప్రగృహము
సపరివారాయాత • సామంత బంధురా
జన్యజనాక్రాంత • సౌధతలము
మణిహిరణ్మయవిభూ • షణరాంక వస్త్రౌమ
విక్రేత్రృసమ్మర్ద • విపణివీధి
బహువినోదక్రియా • పారగమనుజసం
కులసత్రదేవతా • నిలయమఠము
పరిణయోత్సవ వీక్షణ • ప్రవణహృదయ
జానపదమానవాకీర్ణ • సకలసదన

బాహ్యవేదికమగుచుఁ జూ ♦ పట్టైనప్పు
డప్పురోత్తంస మెప్పట్టు ♦ నందునరయ. 124

ఉ. వచ్చిన మిత్త్ర బాంధవ న్ప ♦ పాలక జాలక మన్ప కానికల్
దెచ్చిన మత్తదంతు లెడ ♦ లించెను సేఁటుల కామునీటిచే
పెంచ్చగు తమ్మిత్రేనియల ♦ యొద్దఁ బిఁ దోఁగిన పస్పి గవమే
యిచ్చుఁగదా యుపాధి గఱి ♦ నేమి యొనర్చు నవృష్టవంతులన్.

మ. హితరాజన్యు లుపాయనంబిడిన యు ♦ శ్వేభేంద్రము శ్రేయు హే
షితముల్ బృంహితముల్ గ్రమానుగతి ఘో ♦ షించుచు న్వరుంజ్జైన రా
సుతునింగూఱిచి యివ్వరుండుపధనియం ♦ బుందానిఁబుంచు న్నవృ
ద్ధతరోచ్చస్వరరీతి భాస్వరముగాఁ ♦ దజ్ఞుల్ ప్రహర్షింపఁగన్.

సీ. ఏమందరముఁ జూడ ♦ శ్రీ మించు నూత్న సు
ధాలేప సిత బహి ♦ ర్ద్వారసీమ
మేబహిర్ద్వారంబు ♦ నీక్షింపఁ గల్పనా
కల్పోన్నతానల్ప ♦ కాయమాన
మేకాయమానంబు ♦ నీక్షింపఁ గోమలా
స్తోకపల్లవగుచ్ఛ ♦ తోరణంబు
లేతోరణముఁ గాంచ ♦ నెడనెడ వ్రేలు ద
ర్పణవినిర్మలదీప ♦ భాజనంబు
లెసఁగ నప్పట్టణంబునం ♦ దెల్ల యిండ్లఁ
బెండ్లియిండ్లవితానశో ♦ భిల్లెనపుడు
నవనవాలంక్రియాధార ♦ ణస్వబంధు
జనసమాదరణోత్సాహ ♦ సంభ్రమముల. 127

సీ. దారుల బారులఁ ♦ దీరుగాఁ గలయంపి
చల్లినపన్నీటి ♦ వెల్లివలయు
నంగళ్ళ ముంగిళ్ళ ♦ నలికి ముగ్గిడిన క
స్తూరికాపంక క ♦ ర్పూరములయుఁ
బందిళ్ళయందండ్ల ♦ ద్వారంబులం దెల్లఁ
గూర్చిన నవపుష్ప ♦ గుచ్ఛములయు
మేడల వాడల ♦ మించు తోరణగండ్ల
వ్యాపించు సామ్రాణి ♦ ధూపములయు
వింతతావులు లేని తా ♦ వింతయైనఁ
గలయఁ బరికింపలే దందుఁ ♦ గల యశేష
నిలయములయందు నయ్యెడ ♦ మలయు మెలమి
వెలయ నివసించె సౌరభ్య ♦ మొలయుననఁగ. 128

ఉ. ఘూరిఘణంఘణాలుచ్ఛటు ♦ భూమి నభంబులు నిండ మెండుగా
భేరులు మ్రోయుచుండఁగను ♦ వీధిగతాగత యాన వాహకో
హూరవముల్ దలిర్పఁగ ని ♦ భోత్కరబృంహిత వాజిరాజి హే
షారవముల్ చెలంగఁ బుర ♦ మయ్యెడ నాదమయంబు నాఁదగన్.

మ. మురళీమార్గజ కాహళంబు పట ♦ హంబు న్భేరి నిస్సాణమున్
దరళీభూతనుగాఁగ నిస్వనముల ♦ త్యంతశ్రుతిశ్రావ్యమా
సరణిం గ్రమ్మఁగఁ జేయఁగా సవిధదే ♦ శగ్రామసీమంబుల
న్వరలీలన్ వినరయ్యె నయ్యెడ జనా ♦ నందంబు సంధించుచున్.

సీ. కొందఱు దేవతా ♦ మందిరంబులయందు
సాభోగభోగమ్ము ♦ లలవరింపఁ

కొందఱు బ్రాహ్మణ ♦ సందోహభోజన
సంతర్పణంబుల ♦ సంతరింపఁ
గొందఱు బాంధవ ♦ క్షోణీశబృందంబు
నకు సువారముల సం ♦ దర్భపఱుప
కొందఱు వికలాంగ ♦ సుల కన్నపానాది
సంరక్షణంబుల ♦ సంఘటింప
నాత్మవిభుచేత నియమితు ♦ లగుచు నప్పుడు
భక్తితాత్పర్య వినయ స్ఫు ♦ పాని తేప
సంగతనిజాంతరంగులై ♦ సంభ్రమమున నఁ
దనరు నుద్యోగిజనుల సం ♦ దడి చనర్చె. 131

ఉ. వచ్చు సభాజనంబుల స ♦ భాజనులై తగఁ గూరుచుండఁ బో
ల్తెచ్చెడువారు చందనముఁ ♦ గప్పురములు [illegible] సుమ్మలం
బిచ్చెడువారు నూనరస ♦ మిచ్చెడువారు హిమాంబుపూరముల్
చొచ్చుగఁ జల్లువారునయి ♦ చెల్లరు నయ్యెడ రాజసభ్యులౌ. 132

మ. సుముహూర్తం బిదె నేఁటిరాత్రియని త ♦ జ్జ్యోతిర్విదుల్ విన్నవింప న్మహీ
రమణుం డర్థిన రేపు పెండిలి యొన ♦ ర్పంజేసె యాపెద్దలున్
గ్రమ మొప్ప న్నతు వేదఘోషంబుల్ కొమరుం ♦ గావించి గావించి మూ
ర్ధముఁ బెంపించి వివాహవేదికను సం ♦ స్థాపింపఁజేసె న్దగన్.

క. అంతటఁ బాదనఖంబుల
కృంతన మొనరింపఁజేసి ♦ శ్రీహరి రాజిల్
సంతసమున నిలిపి మహీ
కాంతుఁడు బాసికము నుదుటఁ ♦ గట్టించి రహిన్. 134

గీ. విడిది నీరేయి మున్నమీ ♦ పెద్దబిడ్డ
దైన శ్రీవెంకయాంబ మా ♦ మేనమఱంది
యైన వేంకటరాయని ♦ కనువు మీఱఁ
బరిణయమ్మును గావింప ♦ వలయు మఱియు. 135

క. పిమ్మట రెండవసుత నచి
రమ్ముగ లగ్నమున మాచి ♦ రంజీవికి నె
య్యమ్మున నొసంగి కల్యా
ణమ్ము శుభోదర్కముగ నొ ♦ నర్పఁగ వలయున్. 136

క. అని నియ్యంకుని చెంతకు
ఘనతరంబగు లగ్నపత్రి ♦ కం బనిచి తనూ
జుని యూరేగింపుకై
యనువుగ నాయితముసేయ ♦ నానతి నిడెనొగిన్. 137

సీ. పసయూఁచుబనెన్న క్రొం ♦ బసిడి యంచుదారిలఁ
గొన్నింటిపైఁ జాదు ♦ కొల్పువారు
జపనంపు సొంపుల ♦ రతనంపు సౌదాలఁ
గొన్నింటిపైఁ జక్కఁ ♦ బన్నువారు
స్వాగెనపనుల య ♦ స్తరుఁ బల్లకట్టులఁ
గొన్నింటి వెన్నంటఁ ♦ గూర్చువారు
హొుదమంజి సరుల జా ♦ లరుల జూల్పట్టముల్
గొన్నింటిపై నెల ♦ కొల్పువారు
నగుదు గోరోచనాపరి ♦ ష్ఠగిత చిత్రి
పత్రరచనాంకితంబులౌ ♦ భద్రకరుల

ననువు మీఱంగ మావంతు • లనునయించి
పొంచి నెఱిమించఁగ నలంక • రించిరపుడు. 138

ఉ. బింకపు టంకవన్నెలఁ ద • విల్చిన పల్లములం బిగించి బ
ల్పొంకపుఁ గళ్లెముల్ దరటు • లున్ మొగముట్లులు గూర్చియుంచి తా
లంకరణంబు లొప్పఁ బది • లంబుగ సాహిణులప్పుడందు ని
ర్వంకలఁ బట్టి నిల్పిరి దొ • రల్నరి మెచ్చఁగ వాగువంబులన్. 139

గీ. అమితసంఖ్యంబు లగ్నియం • త్రముల బండ్లు
చమురుడబ్బాలు నించిన • శకటములును
బహుళముగ దండదీపికా • వర్తులు నించి
రపుడు వడవాళ్ళ బండ్లపై • నాయితముగ. 140

క. అందపుడు కుందనపుఁబని
యందపు టందలము లొఱపు • లైననవారీ
లుం దగ వెస్తలు గూర్చిరి
పొందుగ నాయితముసేసి • భూపతులకునై. 141

మ. తళుకుం గెంపుల పైడియక్షలును ని • గ్గాపచ్చ డాల్గండాలుం
గిలుకుం దంతపుఁగోళ్ళ వింతపని చ • క్రొత్తెంజరీ పింజరీ
బలురాయంచ గరుల్చెలంగు వరుపుం • జాలీసునుం గూర్చి శా
స్త్రలు కళ్యాణపుఁ బల్లకీ నిలిపి రం • తఃకక్ష్యయం దయ్యెడన్. 142

ఉ. అంతట నొక్క రాజముఖి • యంతిపురంబున రాజనందను
న్వింత చొకాటపుం బనుల • పీఠికపై నివసించఁజేసి తా
నంతన మాత్మనుప్పతిల • నంపఁగ నూనియ నంపెఁ జెన్నెఱు
లక్రంతు గుణంబు లిట్టటు మె • లంగక యుండఁగ ముందుఁ బ్రాపునన్.

ఉ. కోమలియోర్తు రాసుతున • కున్మృదు సుందరమైన మేనఁగం
ధామలకంబు వెట్టె నొక • యంగనయుం జతురోక్తి రూషిగం
ధామలకంబు చేతనె నృ • పాత్మజు నేనభిషిక్తుఁ జేయుదున్
లేమరొ యంచుఁ బల్కి యటు • లే పచరించె సముచితంబుగన్.

ఉ. కుంతలముల్ నృపాత్మజున • కుం దడియార్పఁగడంగి యొత్తె సీ
మంతినియోర్తు నేర్పుమెయి • నద్దిన కొంగున నద్దకుండ న
త్యంతము నన్నవున్వలిపె • మల్లనఁ జొన్పినకేల యామినీ
కాంత ఘనాంతరంబునకుఁ • గౌముదిఁ బర్వఁగఁ జేసినట్లుగన్.

సీ. ఒయ్యార మొలయంగ • నోరగా సిగవైచి
పువ్వుటెత్తులు చుట్టెఁ • బొలఁతి యొకతె
నుదుటఁ జెన్నుదలిర్పఁ • గుదురుగాఁ గళ్యాణ
తిలకంబలవరించెఁ • గలికి యొకతె
మెలపుతో వలపుతోఁ • గలపంబు నెమ్మేనఁ
బొలపంబుగ నలందె • వెలఁది యొకతె
రతనంబుల సొరంగు • జతనంపు టపరంజి
రవణము ల్గయిసేసె • నువిద యొకతె
తలను బాగయు మహతాబు • నిలుపుటంగిఁ
బచ్చపూవన్నెల షరాయి • పావదోయి
చేరుమాలును దొడుఁగుకై • జారుఁ బతికి
సకియలు ధరింపఁగ నొసంగి • రొకతె యొకతె. 146

శా. బింబోష్ఠీమణి యోర్తు రాసుతునకున్ • వేవేగఁ బాగాలు వీ
డెంబుం జేతికొసంగ నందికొనుచున్ • రీవిం జగాసోగమీ

నంబుం గోటను[illegible] ♦ [illegible]
యుంబో డంబున [illegible] ♦ [illegible] 147

గీ. తరుణి యొక్క[illegible] ♦ [illegible]
నందుఁ బ్రతిబింబనును [illegible] ♦ [illegible]
స్వగుణ [illegible] ♦ [illegible]
సుతముఖాలోక[illegible] ♦ [illegible] 148

ఉ. అంతిపురంబు [illegible] ♦ [illegible]
మంతులునుం [illegible] ♦ [illegible]
చెంతనుఁ [illegible] ♦ [illegible]
ప్రాంతమునందు [illegible] ♦ [illegible]

గీ. తూర్యవాదక [illegible] ♦ [illegible]
నడువ నుత్సవ విభవ న ♦ [illegible]
మాత్రమల్లన నించుక ♦ మార్గ[illegible]
యొక్క[illegible] ♦ [illegible] 150

గీ. నడచు నుత్సవ జనకోటి ♦ [illegible]
మొదలఁ గదలిన నగుబత్తు ♦ [illegible]
బిరుద వాద్యములతోడఁ ♦ [illegible]
గవనికడ[illegible] ♦ [illegible] 151

ఉ. అల్లనఁ బల్లకిం డిగి స ♦ [illegible]
ఖిల్లఁగఁ జావలందొడగ ♦ [illegible]
వెళ్ళి కుమారుఁడప్డు యొక ♦ [illegible]
జెల్లఁబురోహితాప్తబుధ ♦ [illegible] 152

మ. నవలీలన్ వృషరాశివాసమునఁ గ • న్యాలోక మూర్ధన్య స
న్నవలావణ్య వయోవిలాసగుణ ధ • న్యన్ మాన్యసౌజన్య మా
నవరాజన్యుని కన్నెమిన్న యను. నిం • దన్మంగళస్ఫూర్తిఁ గాఁ
గ దానం జేసి చతుర్విధంబుల నెతిం • గా సేసరందంబుగన్. 153

చ. అపుడు ప్రధానకృత్యము స • మర్థముచేయఁ భూసురాంబరా
ద్యపరిమితార్థ సంచయము న • ర్పణముఖ్యముగాఁ బురోహితుల్
నిపుణతఁ జేర్పుదారికలు • నీటుగఁ బెంపొనరంగ మ్రోఁ దెచ్చి యు
చ్చపు సిరి సెవపఁగన్ నిలుపఁ • జప్పిరి గాఁగ సమర్చ్యమున్నగన్.

స్రగ్ధర. అంతన్ మౌహూర్తికశ్రేణులు • గడఁగి శుభ • ప్రశ్నలం
దాగిలగ్నా
రంభంబౌ వేళ యయ్యెన్ • నవధిమిగులఁదే • దంచుఁ జెల్వొంగ
దాసీ
శాంతాళిన్యాదుపవంగ • గరుగఁజేసియా • కన్యకారత్నమున్ శు
ద్ధాంతంబందుండి దాసిఁ గొంచు • లయఁ దడయక మో • దంబు
నం దోడితేరన్.

శుభలగ్నంబుల్ ఘణంఘణయను • గొబ్బున ఘోరని మిన్నుముట్టదుఁ
దుభిముఖ వాద్యనాదముల • తో నలరారఁగ గానశబ్దముల్.
శుభగతి సేకసాధనము • జొక్కెడ నప్పుడు సంభ్రమంబుతో
సుభయులు పెంపొనారు సుము • హూర్తము దాసినటంచు నందఱున్.

మ. ఫలతాంబూల వటీర కర్షము హిమాం • భస్నాన కూలాన్యమా
ల్యాల శాస్త్రిర నిశానితాభరి గుణితా • ప్రస్తుప్ర శైలాంబరా

వళి భూషాగరు ధూపవర్తిముఖ భ • వ్య ద్రవ్యముల్ జాళువా
తెలెలందుంచి యమర్చిరందు శుభచే • దిక్షోణికిన్వారలన్. 157

సీ. మధురాసకృత్పఠ్య • మానలగ్నాష్టక
హితమహోభయ పురో • హితసులంబుఁ
బశ్చాత్పదశుభాంక • పదగీతికాలోల
వృద్ధభూసుర పురం • ధ్రీచయంబు
సిద్ధఫలామితా • శీర్వాద దానకాం
క్షాసన్నివిస్తీర్ణ • సభ్యగణము
జయవిజయస్వేతి • శబ్దాసకృద్ఘుషో
ఘస్తోత్ర వందిమా • గధ జనంబు
నయిన కళ్యాణ మండపా • భ్యంతరమునఁ
జుట్టుఁ జుట్టంబులును జెలు • లిట్టితనము
లమరఁ గేలూని కాలూని • యుట్టితెత్తి
చెలువమును జూడ వేడుక • నిలుచునంత. 158

మ. బురకాలోని విపంచిపోలిక మణీ • పుంజావృతంబైన పం
జరమందున్న శుకీవశంసనుగతిన్ • సాంద్రాంబుభృన్మండలాం
తరమందొప్ప మెఱుంగుఁబోలె దళశ్రీ • నంబైన పూసత్తిపాఁ
దెరతో నచ్చటికిచ్చఁ దెచ్చెను బురం • ధ్రీశ్రేణి యక్కన్యకన్.

గీ. అపుడు మామవంక • యనుచరుం డొకఁడుఁ
గడఁగి పెండ్లికొమరు • నడుగుదోయిఁ
గడిగి తడియుడంగ • మడుఁగుచే నడనొత్తి
తొడరి పావజోడు • దొడుగఁ దొడఁగ. 160

క. వేదిఁ బ్రదక్షిణత్రయ
మాటం దాంబూలఫలస • మంచితకర్పూ
రాయాదంపతు లానతించిరి
భూదేవ స్వస్తివాద • పూర్వక సరణిన్. 161

ఉ. సానికిఁ గట్టనిచ్చెఁ జెలు • వంబగు మేలిజరీ మడుంగులన్
బానికిఁ జుట్టుకోఁ బొసఁగఁ • బాగగు బాగగు పట్టుఁబుట్టముల్
వానికరంబులం దొడగఁ • బంచెను బైఁడి కడెంబులన్ మహీ
జాని యుదారులన్న నుప • చారము నూతన మాయకొందురే.

ఉ. కౌతుకవేదియందు మఱి • కాంచననిర్మిత భద్రపీఠి ను
ద్ద్యోతిత వైభవాఢ్యుల వ • ధూవరుల న్నివసింపఁజేసి వి
ఖ్యాతవిధిం బొనర్చిరి గ • జాస్యుని పూజనముం బురోహితుల్
జాతసమాహితాత్ములగు • సభ్యులు గానవినోద మందఁగన్. 163

క. క్షితిపతి సూనుఁ డపుడు దాన
పరిణయమున కడముదలు పరితిన • సహాయించిన ప
ద్ధతిము న్నెసపెనరమ్మున
బ్రతిసరము దాల్చె దక్ష • పక్షవతింబున్. 164

క. పతిసాంపయుగళ సేవా
పరిణయమున కడముదలు పిక్షఁ • బట్టఁగసలయున్
సతియాని యుయుగాసెఁ దత్పడు
గతినప్పుడక్కన్న బద్ధ • కంకణ యయ్యెన్. 165

శా. గావక్షాగ దలియంగఁబొచ్చి సుముఖా • ర్ధంబిచ్చ దయంను మే
ధావైశద్య మెలర్పఁ దల్పఁగ బురో • భద్రత్వ లగ్నాష్టక

వ్యాప్తిం గుడజీరకంబులు శిరో ♦ భాగంబునన్యస్తముల్
గావించెన్ వెసనవ్యసూనములచే ♦ గళ్యాణ సంసిద్ధికిన్. 166

కం. మంగళసూత్రము శుభకరి
మంగళ సూత్రితముఁ జేసె ♦ మహాసతికిఁ బ్రీ
మం గమనీయత్వరతిన్
మంగమకుఁడ రామవిభుఁడు ♦ స్వర్గనిభుఁడు మెండుగాన్. 167

సీ. జౌదలనెనుంచి ♦ నప్పుడు జీమూత
జాతజాతఖ్యాతి ♦ సంగ్రహించి
వేణీభరమునుంచ ♦ వెలువడుచున్న స్వ
ర్గహిసంభవత్వంబు ♦ విహరించి
కనుఱెప్పలందుంచి ♦ యనుపొప్ప జాలరి
మత్స్యసంభూత సం ♦ పదవహించి
గళసమీపమునుంచి ♦ గణితలంబులగుత్తి
శంఖోద్భవఖ్యాతి ♦ సంతరించి
వరుఁడు దోయిళ్ళఁ గీలించి ♦ వడిగ నించు
సేసముత్తెంబులత్తన్వి ♦ శిరమునందుఁ
గ్రమమెలర్పఁగ జన్మదే ♦ శములనుండి
యప్పుడప్పుడు వెలువడు ♦ చొప్పదోఁచె. 168

ఉ. భావములోని మోహగుణ ♦ బంధను బంధురమయ్యె నిట్లునా
భావజుఁ డాత్మలీలఁ గను ♦ వట్టఁగ గట్టిగఁ గట్టిపెట్టెనా
భావినమస్త ధర్మములఁ ♦ బాయక వీరికి సంతతావినా
భావముగల్గు నాసతికి ♦ భర్తకు బ్రహ్మముడుల్గదుండగాన్. 169

శా. ఆశీర్వాద ఫలప్రదాన ఘనసాం ♦ ద్రాంత్రికశ్శ్రేణికా
శ్రీశో భార్పణ ముఖ్యకృత్యములఁ జే ♦ ర్పిం దీర్చి ఋత్విశ్వరా
దేశ ప్రక్రియ సభ్యాభ్యాలు ప్రగం ♦ గీరత్నముల్ మంగళ
ప్రాశస్త్యంబుగ సన్నుతుల్ వినయము ♦ ల్పాటి ల్లగంబాటిలన్.

గీ. చదిగ్రాఁగా సప్తపాదమున్ ♦ ప్రాకుగ్రవిధియు
నీవిభో సగ్నికల్ప్యమె ♦ ట్టించు విధియు
సగ్రసహోమానుసారంబు ♦ జరిపిరంత
నిరుపమంబగు మురిపెంబు ♦ నివ్వటిల్ల. 171

సీ. అన్నుపాప్పినఁగఁ గ ♦ ళ్యాణ వేదిక నుంచ
యావధూవరుల చే ♦ తీవఁ జేసి
పాలికలు నెంగటి ♦ కనుగంగఁ దోడ్కొని
యుత్తరపరిణాయ ♦ [illegible]
ప్రముఖ్రించి యుంచి న ♦ సంస్కారి పిల్లింపఁ
జేసి సదానంద ♦ [illegible]
దగువృద్ధజనులు శ్రీ ♦ [illegible] తీ
వనలతో గవణము ♦ పదయుఁ జేసి
బహ్మ్రముదములను సడలించి ♦ పరస్పరోద్ధ
లంతిప్రరిగింతి నుపయంత ♦ మాంగళ్యమునస
బనుచునంత నిశాంత సూ ♦ చనము గాఁగ
రమ్యనిస్సాణ కాహళ ♦ రవమెసంగ. 172

ఉ. అందఱునుం బ్రిభాతసమ ♦ యంబగుడుం గరటీయముల్ప్రహో
సందమున్ గీడఁ గీన్పుకొని ♦ నవ్యమహాంబర భూషణాదులం

బొందుగఁదాల్చి షడుర్మిములఁ ♦ బొల్పగు నింపుల నాగరింపు గొ
ల్పొందగ సద్వినోదకర ♦ లోకవిలోకన వృత్తి నెమ్మఁగన్. 173

సీ. కర్బురు పచ్చలతీవ ♦ లలరు [illegible]పుష్పము
[illegible]లయు బంగినవల్లు ♦ [illegible]పనుల
జిలుగుఁదోగపు వజ్ర ♦ ములనిగారపుగోడ
తొసఁగు ముత్తెపుఁ జొల్లఁ ♦ బొసఁగు వసలఁ
బొలుచు నీలపుఁగంబ ♦ ముల చౌకపుష్పము
గలజగా వగ[illegible]పు ♦ గడవ[illegible]పు
మెఱుఁగు నిష్టపుఁ బొల్పు ♦ [illegible]గు నష్టపుఁ [illegible]
లమరు సోరణగట్టు ♦ [illegible]ముగలు
లలిత విజయాంక లక్ష్మి ♦ [illegible] విభవ
శాలి కల్యాణ వేదయా ♦ నాలుగట్టు
వాకిటఁ దవాన్ను [illegible] ♦ [illegible]ఁడు
యుందపు ఘసందుగల మస ♦ లందమునను. 174

సీ. చిన్నారి పొన్నారి ♦ మిన్నాగవల[illegible]
మణికటము [illegible] ♦ గ[illegible]
రంగారు బంగారు ♦ పొంగారు భుజబంధు
ధరజాళువాపీఠి ♦ [illegible]
జగజంపు వగసొంపు ♦ జిగిసొంపు టుంగరం
బధికారముద్రిక ♦ [illegible]
మగరాల జిగిరాలు ♦ దగుమేటి మట్టెలు
గురుదాన కంకణ ♦ స్ఫురణఁదాల్పఁ
బొల్పుగు ననల్ప కల్పనా ♦ కల్పకలన
వలనఁదులనాతిగంభీన ♦ చెలువు గలిమి

లలిమిటారించు బలసైరి ♦ వలె రహించు
గారవముఁ జేర్చి పేకోల ♦ గంబు నిర్చి. 175

క. ఇరుసరసలఁ బరిసరముల
నిరువురు పురుషులు వినీతి ♦ ధృష్టులు మఱి శ్వా
న్వర కాస్త్రస్వర దండ
స్ఫురదురు సితనామకములు ♦ సొలుపుగ వీవఁగ. 176

క. నిండగు గీవిని విభవా
ఖండలుఁడగు నన్నృపాల ♦ క గిరోమణి యా
తండప్పుడందు జెబ్బది
రెండు నియోగములనాగ ♦ శ్రేవల నిలువఁగ. 177

సీ. చామరాంచల మగు ♦ హేమలాంచనగ చల
న్మణిస్యూతసిత శిఖండ ♦ మండలుండు
మందహాసచ్ఛవి ♦ కందళచ్చంద్రికా
మహనీయముఖచంద్ర ♦ మండలుండు
సుకపోలఫలకస్థ ♦ చకచకద్ద్యుతిస్ఫూర్జ
న్మకరకుండల యుగ్మ ♦ మండలుండు
వీక్షణావృతరస ♦ శ్రేష్ఠతాస్పదమన
స్స్వర్గతాస్త శుభ నేత్రి ♦ పుండరీకుఁ
డనుచరార్పిత ముకురుస్స ♦ మగ్రమాణ
సరస ఘనసారముఖ గంధ ♦ సారవస్తు
మిళిత వీటీ పుటీ వరి ♦ మిళిత లలిత
కనిత దిస్కుండలుండునై ♦ వెలఁగుచుండి. 178

మ. అలఘుప్రౌఢిమకోటిఁ గైకొని యుమా ♦ హ్లాదంబుఁ గావించి యా
జ్వలమూర్ఛన పెంపుచే నమానితం ♦ పంచాంగత్వ మప్పట్టంబు ని
శ్చల సిద్ధాంతము సేయఁగా ... ♦ ...
శ్యలు విద్వాంసులు ... ♦ ...

సీ. షడ్జర్షభాదిక ♦ స్వరజనిస్థానముల్
తత్తత్స్వరముల ... ♦ ...
నగమేళకర్తలం ♦ దమరు రాగములు ...
పూర్వ మహాదశ ... ♦ ...
ములను వర్తనాన ♦ ముఖ్య రాగములు
లయ తాళ ... ♦ లక్షణముల
గ్రామద్వయోద్గతి ♦ ...
దశవిధగమక ... ♦ ...
రక్తిమీఱంగ హాయిగా ♦ ...
వీణవాయించు ... ♦ ...
నాట్యకలాపూర్వ ... ♦ ...
సత్ప్రబంధ కలాలాప ♦ ... 180

సీ. అలరటన బోనంపుఁ ♦ బోల ...
ధిమిధిమ్మను లయ ... ♦ ...
ఖంగుఖంగున మ్రోయు ♦ ...
కలమంజుల ... ♦ ...
కాకలీ కలనంబు ♦ తేకఁ గలుగ ...
గలయు ... ♦ ...
కంకణ ఘణఘణల్ ♦ కాంచినీ ఘణఘణల్
గజ్జెల ఘల్ఘల్లు ♦ గడలు ...

నాగవాసంబు మొనల • నాగవాస
నాకవాసవిలాసిను • ల్లాసగవాసి
సరస లాస్యంబు రసములా • స్యములఁ దోఁప
నెఱప నరపాలవర్యుండు • నిరుపమముగ. 181

క. కనుఁగొనుచుఁ గానక్రీడం
గనుఁగొనుచుండె జయంత • కంతువసంతుల్
దనమించు మెఱుఁగుచక్రిం
దనమించుక వడయఁ గోరఁ • దగు చెలువమునన్. 182

ఉ. అంతటఁ గొంత్ష్ప్రెద్దలగు • నందఱుఁ బొందుగఁ గ్రాంగసుకోన్నబల్
సంగతసమ్ముప్పనొప్పుగుసర • శాస్త్రకలోత్క్రమభూషణాస్తులవస్తువుల్
దొంతులుగాఁగఁ జూర్చుకొని • సూర్యగవంబులుగోష్ఠిఁ జూపి రా
విలత నొసంగఁ గ్రొత్త నడ • పెంపిని నెంతలఁ జలితోగఁగన్. 183

ఉ. ఊరసీమవేడ్క్రఁ బాదనఖ • ప్రాంతనము ఖ్యాతి నాహసమృ
చారము మూఁడునాట్యవగు • సంపదలన్నిఁ బేరినదని
ద్వారతి నచ్చెలుల్గడఁగ • సంభ్రమముప్పఁగఁ గేలఁ గిళ్లా
గారములంకరించిరి చూ • డాటుపుపింత తెంపు గసంగఁగన్. 184

క. ఆగేయునవోషనుబిం
గారము చెలువారఁ జెలులు • గ్రాసెసిప్రియా
గారముచేరిచి నుంఱిరి
నెరపు మెఱుఁగారఁగ వేగ • నెపములవరుసన్. 185

గీ. జనపతికిఁ బట్టముహిషియు
మనువగు నర్ఘాంగలక్ష్మి • యనుమాట జగం

బున సార్థక్యము నొందఁగ
నొనరించిరి పెద్దలెల్ల ♦ నుల్లాసమునన్. 186

ఉ. అంతటఁగొన్నినాళ్ళకుఁ బ్రి ♦ యంబునయంబును గూర్మిఁ బేర్మియే
కాంతమునందుఁ జూపుచుని ♦ జాధిపుఁడర్మిలి గారవింపఁగా
నింతి సమస్త భోగముల ♦ నెంతయునంతసముప్పతిల్ల న
త్యంతము ఖ్యాతిఁగాంచె జను ♦ లందఱు నిందిరఁబోలునీమెనాన్.

సీ. ఏవంకఁ గనుఁగొన్న ♦ నెడలేక కడలేక
కోటవీటను సౌధ ♦ వాటకూట
మెచ్చోటఁ బరికింప ♦ నుచ్చావచము లైన
రమ్యఫలద్రుమా ♦ రామసీమ
లేదండఁ దిలకింప ♦ స్వాదుపయఃపూర
సత్తీరమైనకా ♦ సారవార
మే చాయవీక్షింప ♦ భూచక్రమెల్లెడ
సురుచిరప్రత్యగ్ర ♦ పురవరంబు
లలర నిజరాష్ట్ర మభివృద్ధి ♦ నతిశయిల్లె
శీవి నద్దేవి చెట్టఁ బ ♦ ట్టినది మొదలు
వొదలు కొదలేని సకలసం ♦ పదలతోడ
రాజ్యలక్ష్మీపదంబు సా ♦ ర్థకముగాఁగ. 188

సీ. పదుగురఁ బోషింపఁ ♦ బతి మది నూహింప
వేవురఁ బెంచఁగా ♦ విన్నవించుఁ
జలిపందిరులు వెట్టఁ ♦ జెలువుండుదలఁబూన
సత్రంబు లుంపించఁ ♦ జాలఁగోరు

ఏసాంశ కన్నంబు • పెట్టింపవచ్చె నన్న
వస్త్రంబులు నొసంగ • వాంఛఁ దెలుపఁ
బిల్ల పాలోఁయింప • విభుఁడు సంకల్పింపఁ
బాఁడియావుల నిడంగ • బలిమిఁ జేఁదుఁ
సంప్రీతి గన్నను బ్రబలుచుఁ • దల్లి కన్నఁ
శ్రీమమున్కు వయును వ్యాక్య • రీతిగాఁగ
నఖిలధర్మస్వరూపిణి • యగుచు నొప్పి
మహిత సుగుణ కదంబయౌ • మంగయాంబ. 189

గీ. అనుచు దాను వెంట విభుని బా • హాగ్రసీధి
నధిపసుతసుట ధరణి రెం • జవదలయయ్యు
నేలయు విలస్కెఁద నయుడ • నిను మడంప
దేవి సౌశీల్యమును దేర • తెల్ప నేల. 190

సీ. సుందర మందార • సందార విందాద
మంజుసూనానూన • మాల్యములను
బహుతర నవరత్న • మహనీయ తపనీయ
కమనీయులసవలల • హారములను
జామీక రాంచల • క్షౌమాద్యముల కోమ
లానేక భవ్యన • వ్యాంబరముల
ఘనసార ఘనసార • కస్తూరి కానమిశ్ర
ళిత గంధ గంధాను • లేపనముల
బంధువిహారింగ నానతి • ప్రకరమునను
వాంఛతీ దేర విని యోగ • పఱుసుకొనును
వలసినవ్వియు నుపయోగ • పఱుసుకొనుచుఁ
గాంతు కూరిమిఁ ద్యాగభో • గములఁ దనిసె. 191

శా. సంసారంబను క్షీరవారినిధికిం • జంద్రోదయంబట్లు వి
ద్వాంసుల్మెచ్చులసద్వినిర్మలకళా • భ్రాజత్కుమారాప్తిఁ గ
కంసధ్వంసికిఁ బెక్కుమిక్కుటపుఁ బ్రేమం • కర్యంబుల్జాహితో
త్తంసారాధన పూర్వకంబులుగనే • తద్దంపతుల్సేయుఁగా. 192

మ. హరిసేవించి హరున్భజించి విధిమై • నాసేతు శీతాచలాం
తరవిఖ్యాతము లైన క్షేత్రములయా • త్రాగ్నేసిభూమీసురు
ద్వరపూజల్పచరించి యారససుతో • త్పత్త్యగ్రమగ్గించుచోఁ
జిర్ఘకాలంబున కవ్యహూవరకృత • శ్రీపుణ్య సంపత్తిచేఁ. 193

సీ. పద్మనాయకజాత • పాథోధిసంజాత
శోభాపవిత్రకౌ • స్తుభమనంగ
రేచర్లగోత్రవా • ర్నిధిసముద్భూత స
త్ఫలభరానల్పక • ల్పకమనంగ
భావుకతోద్దార • రావువంశక్షీర
సాగర పరిపూర్ణ • చందురుఁడనఁగఁ
బ్రాజ్యసామ్రాజ్యవై • భవఘన స్వకుటుంబ
జలనిధానామృత • కలశమనఁగ
హరిని సేవింప నర్థుల • నాదరింపఁ
గళల వెలయింప విబుధసం • ఘములఁ బెంప
సంపదల నింపునింపఁద • ద్దంపతులకు
సొంపు దీపింప నారస • సుతుఁడువొడమె.

చ. సుమహితరీతివృద్ధిగను • సూనునకాతని కవ్విభుండు ప్రే
మము దనరంగ వేంకటకు • మారమహీపతి సూర్యరాయ నా

సుముఖాగ్రియుఁ గాఁదన్నృపసు • మారుఁడు వర్ధిలుచూచి రాయుఁడై
యమిత సురసూవివేష సము • దారయశోవిభవాభిరాముఁడై. 195

క. అనిమిషనదీజనుఁ డెవ
స్తనసి జనకులవినాశ • ధారిత్రమునీ
జననము గనుఁ గొనఁగలిగిన
యనుపమ వినిపించినాఁడె • నధిపవరేణ్యా. 196

చ. సతతము సత్క్రతుల్ గఱపుచుం • సంగరవ్యసనుల్ సత్క్రతుసము
బరిగొని యశంబు మీఱఁగను • రామునిఁ దేవజ రాజ్యమేలుచుం
హితులను బ్రోచుచుం రిపుల • నొచ్చడఁగించుచుఁ బుత్త్రిశాన్వి
స్తతుఁడుగఁ జేయుచుం బరఁగు • దీనులఁ బ్రోచుచు వృద్ధిఁ జెందుమీ.

సీ. అలవసిష్ఠాదులు • యోచింపఁగ నొసంగి
రమగళ యిమనియొ్య • దారచరితుఁ
డలధర్మరాజాదు • లగికేగ గల్పించి
కదలక గర్భిణి • ఘనబలాఢ్యుఁ
డలగృష్ణరాయేంద్రుఁ • డష్టశత్రులఁ బ్రోచి
సార్వభౌమించుని • నుతమానితుఁ
డలహరిశ్చంద్రోంద్రుఁ • డాపత్సమయనిచ్చఁ
జెలఁచి తలఁగఁడే • ధర్మశాలి
యనఁగ ననఘ ప్రదాతయై • యరివిభేద
నారసజ్ఞాతయై సూన్ప • తోరవాక్పరి
గీతనామాత్మశీలఖ్యాతి • నెగడుమయ్య
సూర్యరాజేంద్ర నృపచంద్ర • సుగుణసాంద్ర. 198

సీ. సరససారస్వతా ♦ స్పదకవీశ్వరకోటి
గౌరవపరిపాటిఁ ♦ గాంచఁగాత
శౌర్యాభిమానవి ♦ స్ఫురంభ బంధురబంధు
బృందంబు మన్ననల్ ♦ చెందఁగాత
నియతోపదాశుద్ధి ♦ నెగడు మంత్రులనికా
యంబనుగ్రహపాత్ర ♦ మగునుగాత
భక్తితాత్పర్య సే ♦ వాధివరిష్ఠమౌ
సేవకావళికోల్వు ♦ చెలఁగుఁగాత
పాడిరహిమింపఁ బ్రజయెల్లఁ ♦ బాఁడి పంట
లుల్లసిల్లంగ ననురాగ ♦ మొందుఁగాత
రామరాజ్యంబు గాఁగ సా ♦ మ్రాజ్యమూని
పుడమినేలు శతవర్ష ♦ ములు నధీశ. 199

క. విద్వత్కవి సురభూజా
యుద్వేల యశస్సమాజ ♦ యురుతరతేజా
విద్విడ్జన సంజ్ఞాజా
సద్వినుతానేకసుగుణ ♦ సరిదధిరాజా. 200

మ. సమదారాతిజయేందిరా రమణ ది ♦ క్సంచార జంఘాలకీ
ర్తిమహాప్రాభవభోగ వైభవకళా ♦ దేవేంద్రభూమీంద్ర స
త్తమ విప్రోత్తమ భక్తి తత్పరప్రసి ♦ ద్ధస్థూలలక్షప్రగా
రమణీయాంగవిలాస భాసురవచః ♦ ప్రాగ్భారవాచస్పతీ. 201

కవిరాజవిరాజితము.

సలలితభాషణ ♦ శాంతివిభూషణ ♦ శత్రువిభీషణ ♦ శౌర్యవిశే
షనిలయశుభేక్షణ ♦ నీతివిచక్షణ ♦ నిర్మదలక్షణ ♦ నిత్యదయా

సంగీతసాహిత్యవంతర ◆ కావ్యనిరంతర ◆ కౌతుకసంయుత ◆ కవ్యధిరాట్
సులభసుదర్శన ◆ సూక్ష్మవిమర్శన ◆ సూచకకర్శన ◆ సూర్యనృపా.

ఉ. భావుకనందనాబ్దమున ◆ వ్రాయుటకుఁగా సమకట్టి నేర్పునన్
శ్రీవిజయాబ్దమందు నెఱి ◆ చేఁ బరిపూర్తిగ సంఘటించి వి
శ్వావసు వత్సరంబుననా ◆ సంగితి శ్రీనికి భవ్యకీర్తికిం
దానగు రామరాడ్విలస ◆ నంబను నీకృతిఁ బ్రాభృతంబుగన్.

గద్య. ఇది శ్రీరామచంద్ర కృపాసాంద్ర కటాక్ష నిరీక్షణ సంలబ్ధ
శతావధానాది సరసతరకవితావిచక్షణ శ్రీమత్కౌండిన్యగోత్ర
పవిత్ర దేవులపల్లి కులపయఃపయోనిధి కళానిధి సీతారామ
శాస్త్రి పౌత్ర వేంకటకృష్ణశాస్త్రి పుత్ర తమ్మనాభి
ధానాంతర వేంకటకృష్ణశాస్త్రి నామాగ్రజన్మ
త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బరాయ
నామధేయ ప్రణీతంబైన రామరాయ
విలాసంబను ప్రబంధంబునందు
సర్వంబును తృతీయాశ్వాసము
సంపూర్ణము.
శ్రీ

